
Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

| శనివారం, మార్చి 29, 2025 | సంపుటి - 20 | సంచిక 177 | వెల - 4రూ | పేజీలు - 12 |
|---|---|---|---|---|

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

### పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి
## జాతీయ హెూదా ఇవ్వలేం
### తేల్చిచెప్పిన కేంద్ర ప్రభుత్వం



హైదరాబాద్ : పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్రజల్‌శక్తి శాఖ తేల్చిచెప్పింది. మిగతా 2లో



### కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు
## గుడ్ న్యూస్..
### కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు 2శాతం డిఏ పెంపు
### కేబినేట్ ఆమోదిస్తూ తీర్మానం

న్యూఢిల్లీ :

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. తాజా నిర్ణయం తో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వం లోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీతభత్యాలు నిర్ణయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూలైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. 2లో




## మయన్మార్‌ను వణికించిన
# భూకంపాలు
### థాయిలాండ్, చైనాలోనూ ప్రకంపనలు
### తీవ్రత కారణంగా పలు భవనాలు నేలమట్టం

### భూకంపం తాకిడికి 167 మంది దుర్మరణం
### 300కు పైగా గాయపడ్డారని సమాచారం
### కొనసాగుతున్న సహాయక చర్యలు

**మయన్మార్‌ను వరుస భూకంపాలు వణికించాయి. శుక్రవారం ఉదయం రిక్టరు స్కేలుపై 7.7, 6.4 తీవ్రతతో బలమైన ప్రకంపనలు నమోదయ్యాయి. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. ఈ భూకంపం ధాటికి పలు భవనాలు ఊగిపోయాయి. పలుచోట్లు- ఎత్తయిన అంతస్తులు నేలకూలినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలతో మయన్మార్‌లోని మండలేలో గల ఐకానిక్ అవా వంతెన కుప్పకూలి పోయింది.ఇరావడీ నదిలోకి వంతెన కూలిపోయిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ భూకంపం కారణంగా థాయ్‌లాండ్‌లో కూడా భూమి కంపించింది.**

బ్యాంకాక్ : థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ లో 7.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. అంతేకాకుండా చైనాలోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. చైనాలోని నైరుతి యునాన్ ప్రావిన్స్‌లో భూమి కంపించినట్లు బీజింగ్ భూకంపం సంస్థ తెలిపింది. ఈ ప్రకంపనలు రిక్టరు స్కేలుపై 7.9 తీవ్రతతో నమోదైనట్లు వెల్లడించింది. భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపం తీవ్రత భారీ స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉంది. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. మయన్మార్‌లో 12 నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భారీ భూంకంపాలు సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.7గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా పొరుగున ఉన్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో రెండుసార్లు తీవ్ర 2లో

### మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన
#### వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్



న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారులాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో 2

### శనగ రైతులకు కేంద్రం ఊరట
#### దిగుమతులపై 10శాతం సుంకం విధింపు



న్యూఢిల్లీ : దేశంలో ఈ ఏడాది దేశీ శనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు చేరుకోవడంతో కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోంది. దేశంలోని రైతులకు మేలు జరిగేలా ఏప్రిల్ 1 నుంచి వచ్చే కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి శనగ



### అర్హులందరికీ కార్డులు..
## సన్నబియ్యం
### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి

నల్లగొండ : అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్నబియ్యం ఇస్తామన్న వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆ దిశగా అడుగులు వేశామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఈ క్రమంలో ఉగాది రోజున పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రానుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో సన్నబియ్యం పథకాన్ని మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 85 శాతం జనాభాకు సన్నబియ్యం అందనుంది. రేషన్ బియ్యాన్ని చాలామంది ఉపయోగించుకోవడం లేదు. దొడ్డు బియ్యం తినకుండా కొందరు బ్లాక్‌లో అమ్ముతున్నారు. అందుకే సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. బియ్యంతో పాటు త్వరలోనే పప్పు, ఉప్పు లాంటి ఇతర సరకులు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఏర్పాటు చేశాం అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఎంతమందికి కావాలన్నా అర్హతను బట్టి ఇస్తున్నాం. కార్డు లేకున్నా లబ్ధిదారుల జాబితాలో పేరు ఉంటే బియ్యం ఇస్తాం. 2లో

## భావస్వేచ్ఛను
# గౌరవించాలి
### అది ప్రాథమిక హక్కు కిందకే వస్తుంది
### సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్రవారం కొట్టివేసింది. వాక్‌స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో ఉండాలని పేర్కొంది. ఉదారవాద, రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావంతో బలహీనం చేయకూడదని జస్టిస్ మిగతా 2లో

### బెట్టింగ్ యాప్స్‌కు నిర్మూలనకు..
## సజ్జనార్‌కు కీలక బాధ్యతలు



2

హైదరాబాద్ : బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కొందరు సెలబ్రిటీలను పోలీసులు విచారించారు. అయితే ఇలా చేయడం ద్వారా బెట్టింగ్ యాప్‌లను పూర్తిగా నిర్మూలించ లేమని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం(సిట్)ను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారు.

## ఐఐటీల స్థాపన గొప్ప ముందడుగు
### ఆర్థిక సంస్కరణలు భారత్‌ను నిలబెట్టాయి
### మరో 40 ఏళ్ల వరకు మనకు జనాభా సమస్య లేదు
### మద్రాస్ ఐఐటి కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

చెన్నై : ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేశాయన్నారు. 1991లో తీసుకొచ్చిన సంస్కరణలు ఎంపిక కాదు.. తప్పనిసరి అని చంద్రబాబు తెలిపారు. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయిందని అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిందని,ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆ దేశం ఎదిగింది అని చెప్పారు. భారత్ కూడా సంస్కరణల తర్వాత మిగతా 2లో



### అభివృద్ధి తెలంగాణ కాస్త..
## ఆత్మహత్యల తెలంగాణగా
#### 15 నెలల్లోనే రాష్ట్రం దివాలా : కేటీఆర్

వరంగల్ : నాటి బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితే... 15 నెలలకాలంలోనే రాష్ట్రం దివాలా తీసిందని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనంగరంగా ఉన్న హైదరాబాద్ కాంగ్రెస్ ఏలుబడిలో అభాగ్యనగరంగా మారిందన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలో ఇండ్ల కొనుగోళు తగ్గాయని విమర్శించారు. అమ్మకాలు జరగకపోవడంతో రియల్టర్లు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు.



# పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా ఇవ్వలేం

ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు విషయంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్..

ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జూలై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటు-ంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. గతేడాది అక్టోబర్‌లో దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

# మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన

పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4-6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు- భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ముందుగా ఏప్రిల్ 3 - 4 తేదీల్లో ప్రధాని థాయ్‌లాండ్‌లో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టు-బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఆ తర్వాత థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. మోదీ తన పర్యటనలో రెండు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై చర్చించనున్నారు.

# కాలం చెల్లిన స్వీట్స్ రీ సైక్లింగ్

**మళ్లీ కొత్తగా స్వీట్స్ తయారీ**

**మల్లాపూర్ ఆమన్ స్వీట్స్ షాప్‌పై దాడి**

**లైసెన్స్ రద్దు చసి, షాపు సీజ్ చేసిన అధికారులు**

హైదరాబాద్ : ప్రముఖ స్వీట్ షాపులో కూడా కల్తీ జరుగుతుందని విషయం ఇప్పుడు బయటపడింది.. ప్రముఖ స్వీట్ షాపులకు సరఫరా చేస్తున్నా తయారీ కేంద్రం పైన ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు సోదాలు నిర్వహించారు.. ఈ సోదాల్లో భయంకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి.. మల్లాపూర్ లోని అమన్ స్వీట్స్ తయారీ కేంద్రం పైన ఫుడ్ సేఫ్టీ అధికారులు సోదాలు నిర్వహించారు.. భయంకరమైన నిజాలతో వెంటనే దానిని సీజ్ చేయడం జరిగింది.. స్వీట్ షాపుల్లో మిగిలిపోయిన లేదా కాలం చెల్లిన స్వీట్స్ ని అన్నిటిని ఇక్కడికి చేర్చి వాటితో మళ్లీ కొత్త స్వీట్స్ తయారు చేసి అదే స్వీట్ షాప్ లోకి పంపిస్తున్నారు. కాలం చెల్లిన స్వీట్స్ ని రీసైకిల్ చేసి కొత్త స్వీట్స్ పై కొత్త లేబులింగ్ చేసి తిరిగి షాపుల్లోకి స్లపై చేస్తున్నారు.. దీంతో పాటు నాసిరకం వస్తువులను వాడుతున్నారు.. అపరిశుభ్రత మధ్యలో స్వీట్స్ ను తయారుచేసి స్లపై చేస్తున్నట్లు- ఫుడ్ సేఫ్టీ అధికారుల విచారణలో బయటపడింది ..దీంతో స్వీట్ షాపు స్వీట్ కర్మగారాన్ని వెంటనే అధికారులు సీజ్ చేశారు.. దాని లైసెన్సులు కూడా రద్దు చేస్తున్నట్లు- ప్రకటించారు. మల్లాపూర్ లో అమన్ స్వీట్స్ తయారీ కేంద్రం లో విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేశారు. ఈ దాడిలో, సరైన పరిశుభ్రత మరియు పారిశుధ్య నిర్వహణ లోపం, ఆహార పదార్థాల లేబులింగ్, రికార్డుల గడువు ముగిసిన ఆహార పదార్థాలను చూసి అవాక్కు అయ్యారు. గడువు ముగిసిన స్వీట్లను మళ్లీ కొత్త స్వీట్లు- తయారీలో వాడటన్ని, పరిశుభ్రత లేని ప్రదేశంలో తయారు చేయడం అధికారులు గుర్తించారు. వేరే జిల్లా లో తీసుకున్న లైసెన్సుతో మల్లాపూర్ లో పరిశ్రమను ఏర్పాటు చేయడం పై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లైసెన్సు క్యాన్సల్ చేస్తున్నామని తెలిపారు. శాంపిల్ ను సేకరించి ల్యాబ్ కు పంపిస్తున్నమని తెలిపారు.

# మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

**వచ్చే నెల 19 నుంచి అంటూ కథనాలు**

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు- ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్శిటీని సందర్శిస్తారు. బోస్టన్‌లో ప్రవాస భారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. గతేడాది సెప్టెంబరులో మూడ్రోజులు రాహుల్ యూఎస్‌లో పర్యటించారు. ఆ సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు, భారత్‌లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉంటుందని, దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందన్నారు. ఇక, సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తున్నారని మండిపడింది. సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా.. భాజపా మద్దతున్న ఒక గ్రూప్ దిల్లీలోని సోనియాగాంధీ నివాసం వెలుపల నిరసనలు సైతం తెలియచేసింది.

# మయన్మార్‌ను వణికించిన భూకంపాలు





ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రకంపనల కారణంగా పలు భవనాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. బ్యాంకాక్‌లో ప్రకంపనల తీవ్రత 6.4, 7.3గా నమోదైంది. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు- యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. పలు భవనాల్లో అలారమ్ మోగడంతో ప్రజలు బయటకు పరుగులు తీశారు. ప్రకంపనల ధాటికి అనేక భవనాలు ఊగిపోయాయి. అనేక భవంతులు నేలమట్టమయ్యాయి. ఓ భారీ భవంతి పైఅంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లోని నీరు కిందకు పడిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం పేకమేడలా కూలిన దృశ్యాలు బయటికొచ్చాయి. ప్రమాదం సమయంలో ఆ భవనంలో ఎవరైనా కార్మికులు ఉన్నారా? శిథిలాల కింద చిక్కుకుపోయారా? అన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. అయితే, 43 మంది కార్మికులు చిక్కుకున్నట్లు పలు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో థాయ్‌లాండ్‌లో ప్రధాని షినవత్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మరోవైపు, మయన్మార్‌లోనూ అనేక భవనాలు ధ్వంసమైనట్లు- తెలిసింది. పలు రహదారులపై చీలికలు ఏర్పడ్డాయి. అయితే.. భూకంపం కారణంగా ఆస్తి, ప్రాణనష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ భూకంప ప్రభావం ఆగ్నేయాసియా దేశాలపైనా కన్పించింది. భారత్‌లోని కోల్‌కతా, ఇంఫాల్, మేఘాలయలో స్వల్పంగా ప్రకంపనలు సంభవించాయి. దీంతో ప్రజలు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. మేఘాలయ ఈస్ట్‌గారో హిల్స్‌లో 4 తీవ్రతతో ప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. బంగ్లాదేశ్‌లోనూ 7.3 తీవ్రతతో భూమి కంపించినట్లు తెలుస్తోంది.

# ఐఐటిల స్థాపన గొప్ప ముందడుగు

అభివృద్ధి బాట పట్టిందన్నారు. అందుకే దేశానికి మరో 40 ఏళ్ల వరకూ జనాభా సమస్య లేదు అని సిఎం చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెన్నైలో పర్యటిస్తున్నారు. శుక్రవారం మద్రాసు ఐఐటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్-2025'లో పాల్గన్న ముఖ్యమంత్రి ... ఐఐటీ విద్యార్థులతో మాట్లాడారు. కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉంటోందన్నారు. 2014లో మనది పదో ఆర్థిక వ్యవస్థ అని, ఇప్పుడు ఐదో స్థానానికి చేరిందని చెప్పారు. భారత్‌కు ఉన్న గొప్పవరం జనాభా అని, డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని అన్నారు. మనమంతా కఅషి చేస్తే త్వరలోనే ప్రపంచంలో భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని అన్నారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్యను ఎదుర్కొంటున్నాయని, మన దేశానికి మరో 40 ఏళ్ల వరకూ ఆ సమస్య లేదు అని చంద్రబాబు ప్రసంగించారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాల్లో నంబర్ వన్‌గా ఉందన్నారు. ఆన్‌లైన్ కోర్సులు కూడా అందిస్తోందని తెలిపారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాలు అందుకుందని ప్రశంసించారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతమవుతున్నాయన్నారు. ఈ ఐఐటీలో సుమారు 35-40 శాతం తెలుగు విద్యార్థులే ఉన్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు. బ్రిటిష్‌వారు మన దేశం నుంచి అంతా తీసుకెళ్లారనీ, ఒక్క ఇంగ్లీష్‌ను మనకు వదిలేశారని విమర్శించారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ గుత్తాధిపత్యం ఉండేదని తెలిపారు. ఆర్థిక సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్ అని అభివర్ణించారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌ను మొదట కలుస్తానని అడిగినప్పుడు రాజకీయ నేతలతో సంబంధం లేదని చెప్పారు. ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నానన్నారు. 45 నిమిషాలు తనతో మాట్లాడారని తెలిపారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థ నెలకొల్పాలని కోరానన్నారు. ఇప్పుడు అదే సంస్థకు సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారని సిఎం తెలిపారు. ఇప్పుడు ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని చంద్రబాబు అన్నారు. భవిష్యత్ అంతా భారతీయులదేనని చెప్పారు. మరోవైపు సీఎం చంద్రబాబుకు మద్రాస్ ఐఐటీ- విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో ఆయన ప్రస్తావన వచ్చినప్పుడల్లా కేరింతలు, చప్పట్లతో ప్రాంగణం మార్మోగింది.

# భావస్వేచ్ఛను గౌరవించాలి

ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహేతుకంగానే ఉండాలని జస్టిస్ భయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచివేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్, భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీసుల, ప్రభుత్వాల భాద్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవించాలని జస్టిస్ ఓకా పునరుద్ఘాటించారు. ఆరోగ్యకరమైన ,నాగరిక సమాజంలో వాక్ స్వాతంత్ర్యం అంతర్భాగమని, మెజారిటీ- వ్యక్తులు అభిమానిస్తున్నారనే కారణంతో ఒక వ్యక్తి అభిప్రాయాలను అణచివేయలేమని కోర్టు వ్యాఖ్యానించింది. పోలీసులు కూడా భిన్నాభిప్రాయాలను కాపాడాలని, అవి కూడా ప్రజాస్వామ్య విధుల్లో ఒక భాగమని కోర్టు పేర్కొంది. ఆలోచనా స్వేచ్ఛ లేకుండా భావప్రకటన లేకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 హామీ ఇచ్చిన గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం అసాధ్యం అని జస్టిస్ ఓకా పేర్కొన్నారు. పోలీసులు మరియు ప్రభుత్వం వాక్ స్వాతంత్యాన్ని కాపాడటంలో విఫలమైతే కోర్టులు తప్పకుండా జోక్యం చేసుకోవాలని, పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాయకుండా చూసుకోవడం కోర్టుల విధి అని పేర్కొన్నారు.కులం మతం ఆధారంగా వివిధ వర్గాల ప్రజల మధ్య శతృత్వాన్ని పెంచుతున్నారని ఆరోపిస్తూ గుజరాత్ పోలీసులు ప్రతాప్‌గర్హిపై కేసు నమోదు చేశారు. మార్చి 3 విచారణ సమయంలో ఈ కవిత అహింసను సూచిస్తుందని మహాత్మాగాంధీ స్వయంగా అనుసరించిన మార్గమని మార్చి 3న జరిగిన విచారణలో జస్టిస్ ఓకా పేర్కొన్న సంగతి తెలిసిందే.

# సంగారెడ్డి జిల్లాలో విషాద ఘటనలు

**అనుమానాస్పద స్థితిలో ముగ్గురు చిన్నారుల మృతి**

**మరో ఘటనలో బావిలో పడి ఇద్దరు కార్మికుల దుర్మరణం**

సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో విషాదం చోటుచేసుకుంది. ఒకే ఇంట్లో ముగ్గురు చిన్నారులు అనుమానాస్పద రీతిలో మృతిచెందారు. అలాగే ఇద్దరు వలసకార్మికులు అనుమానాస్పద స్థితిలో బావిలో పడి చనిపోయారు. ఈ సంఘటన కోహీర్ మండలం పైడిగుమ్మల్ లో విషాదం చోటు చేసుకుంది. ఇకపోతే పిల్లల మృతి ఘటనలో వారి తల్లి రజిత తీవ్రమైన కడుపునొప్పితో స్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. అనుమానాస్పదంగా ముగ్గురు చిన్నారులు మృతి చెందడంతో స్థానికులు కంటతడిపెట్టారు. స్థానిక పోలీసుల కథనం ప్రకారం.. అమీన్‌పూర్‌లోని రాఘవేంద్ర కాలనీలో చెన్నయ్య, ఆయన భార్య రజిత తమ ముగ్గురు పిల్లలు సాయికృష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్ (8)తో కలిసి నివాసముంటున్నారు. చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి 9 గంటల సమయంలో భార్యాభర్తలతో పాటు ముగ్గురు పిల్లలు ఇంట్లోనే భోజనం చేశారు. చెన్నయ్య అన్నం, పప్పు తిన్నాడు. భార్య, ముగ్గురు పిల్లలు పెరుగన్నం తిన్నారు. భోజనం తర్వాత చెన్నయ్య ట్యాంకర్ నడిపేందుకు చందానగర్ వెళ్లాడు. రాత్రి 11 గంటల ప్రాంతంలో తిరిగి ఇంటికి వచ్చాడు. రజిత తలుపులు తెరవగా.. పిల్లలు నిద్రపోతున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో రజితకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో స్థానికుల సహాయంతో చెన్నయ్య ఆమెను ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించాడు. ఆ తర్వాత పిల్లలను పరిశీలించగా.. అప్పటికే ముగ్గురూ మృతిచెందినట్లు గుర్తించారు. దీంతో ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చెన్నయ్యది రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెడకపల్లి. ఉపాధి కోసం గత కొంతకాలంగా ఆయన అమీన్‌పూర్‌లో ఉంటున్నాడు. చిన్నారుల మృతిపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పొట్టకూటి కోసం వచ్చిన ఇద్దరు వలస కార్మికులు బావిలో పడిపోయి చనిపోయారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు మృతి చెందిన ఇద్దరు యూపీ, ఒడిశాకు చెందిన బైద్యనాథ్ భట్ (25), హరిసింగ్ మజ్ హీ(30)గా గుర్తించారు. పైడిగుమ్మల్ లో వెంచర్ పనులకు వచ్చి ఇద్దరు కార్మికులు మార్చి 10న అదృశ్యమైనట్లు చెప్పారు. మార్చి 13న కోహీర్ పోలీస్ స్టేషన్‌లో అదృశ్యంపై ఫిర్యాదు వచ్చినట్టు చెప్పారు. పైడిగుమ్మల్ గ్రామానికి వచ్చి తిరిగి పని ప్రదేశానికి వెళ్తూ దారితప్పి బావిలో పడిపోయినట్లు పోలీసుల అనుమానిస్తున్నారు. మార్చి 27న రాత్రి వ్యవసాయ బావిలో మృతదేహాలను గుర్తించారు పోలీసులు. మృతదేహాలను బావిలో నుంచి వెలికితీసి పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు కోహీర్ పోలీసులు.

# సమస్యలకు చావే పరిష్కారం కాదు

**కుటుంబ పెద్దలు ఆత్మహత్యలతో కుటుంబాలు చిన్నాభిన్నం :**

**మాజీ ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్**

హైదరాబాద్ : చిన్నచిన్న విషయాలకు ఆవేశంతో ఆత్మహత్యలకు పాల్పడవద్దని, దానివల్ల వారి కుటుంబాలు అనాథాలుగా మిగులుతున్నారని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ షాదుల్లా అనే వ్యక్తి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న పారుఖ్ హుస్సేన్ బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం ఉదయం పరామర్శించారు. రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. చిన్న వయసులోనే షాదుల్లా మృతి చెందడం బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉండి వారి పిల్లలను మైనార్టీ హాస్టల్లో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పిస్తామని పేర్కొన్నారు. ఆవేశంతో యువకులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని. వారు ఆత్మహత్యలు చేసుకుంటే కుటుంబాలు అనాథలుగా మిగులుతాయని విచారం వ్యక్తం చేశారు. షాదుల్లా వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నప్పటికీ వ్యాపారంలో నష్టం రావడం, అప్పులు బాధతో ఆత్మహత్య పరిష్కారంకాదన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆపద ఎక్కడ ఉంటే తాను అక్కడ ఉంటానన్నారు. పదవులు ఎప్పుడూ ఎవరికీ శాశ్వతం కాదని చెప్పారు. తనకు పదవి ఉన్నా లేకున్నా దుబ్బాక ప్రజలతో 30 ఏండ్ల అనుబంధం ఉందని తెలిపారు. తన ప్రాణం ఉన్నంతవరకు దుబ్బాక నియోజకవర్గ ప్రజలను ఎప్పుడు మరిచిపోనని ఆయన గుర్తు చేశారు. గ్రామాల్లో యువకులు మందు కల్లు తాగుడు, బెట్టింగులకు అలవాటు పడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని గుర్తు చేశారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తే విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉంటే అందరూ సంతోషం వ్యక్తం చేస్తారన్నారు. ఆయన వెంట ఉమ్మడి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు చింతకింది మంజూరు, సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ చారి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్, ఇసాక్, మహమ్మద్ రఫీ, గ్రామ నాయకులు బాసం నరసింహారెడ్డి, గౌరీ గారి పరుశరాములు, బంగారెడ్డి లింగారెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# శనగ రైతులకు కేంద్రం ఊరట

దిగుమతులపై 10శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తూ నిర్ణయం తీసుకుంది. గత సంవత్సరం పాటించిన సుంకం లేని విధానాన్ని రద్దు చేస్తూ కేంద్రం చర్యలు చేపట్టింది. బదులుగా ఏప్రిల్ 1 నుండి దేశీ శనగపై 10దిగుమతి సుంకాన్ని తిరిగి ప్రవేశపెట్టింది. దేశంలో ఈ ఏడాది చనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు పెరుగుతుందని అంచనా వేస్తున్నందున ఈ చర్యలకు ఉపక్రమించాల్సి వచ్చిందని కేంద్రం చెబుతోంది. ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చేలా దేశీ శనగ పై ప్రభుత్వం 10శాతం దిగుమతి సుంకాన్ని విధించింది. గత సంవత్సరం మే నెలలో, దేశీయ లభ్యతను పెంచడానికి, ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం సుంకం లేని శనగ దిగుమతిని అనుమతించింది. దిగుమతి సుంకం మినహాయింపు మార్చి 31, 2025 వరకు వర్తిస్తుంది. ఈ మార్పుకు సంబంధించి ఈ నెల 27న ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ డేటా ప్రకారం, చనగ ఉత్పత్తి 2024-25లో 11.5 మిలియన్ టన్నులుగా అంచనా వేశారు. అయితే, ఇది గతేడాది ఇది 11 మిలియన్ టన్నులు.

# అర్హులందరికీ కార్డులు.. సన్నబియ్యం

రేషన్ బియ్యంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏటా రూ.10,665 కోట్లు- ఖర్చు చేస్తున్నాయని ఉత్తమ్ తెలిపారు. ఇప్పటికే కార్డుకు అర్హుల జాబితా సిద్ధం అయ్యిందన్నారు. సిఎం రేవంత్ చేతుల మీదుగా పథకం ప్రారంభం అవుతుందని అన్నారు.

# అభివృద్ధి తెలంగాణ కాస్త.. ఆత్మహత్యల తెలంగాణగా

అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోవాలని, అబద్ధాలు చెప్పడం కాదు అభివృద్ధి చేయడం నేర్చుకోవాలని కాంగ్రెస్ పాలకులకు చురకలంటించారు. పేదల ఇండ్ల పైకి బుల్డోజర్లు, పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు. రియల్ ధమాల్.. ఇన్ఫ్రా సజీవ సమాధి, మూసీ, హైడ్రా పేరుతో మూటలు కడుతున్న కాంగ్రెస్ గద్దలన్నారు. హైదరాబాద్‌లో గత త్రైమాసికంలో 49 శాతం విక్రయాలు తగ్గాయని తెలిపారు. ఇంకా కాంగ్రెస్ పాలనలో ఎన్ని దారుణాలు చూడాలోనని ఆందోళన వ్యక్తంచేశారు.

# బెట్టింగ్ యాప్స్‌కు నిర్మూలనకు.. సజ్జనార్‌కు కీలక బాధ్యతలు

ఈ క్రమంలో ఆర్టిసి ఎండి సజ్జనార్‌కు కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే టాక్ వినిపిస్తోంది. సిట్ గురించి అసెంబ్లీలో ప్రకటన చేసే ముందు సిఎం ఓ సమావేశం నిర్వహించారు. శాసనసభలోని ఆయన కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిజిపి జితేందర్, డిజి శివధర్ రెడ్డి, హైదరాబాద్ కమీషనర్ సివి ఆనంద్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్‌తో పాటు సజ్జనార్ కూడా పాల్గొన్నారు. దీంతో ఈ సిట్ ఏర్పాటులో సజ్జనార్‌కి కూడా కీలక బాధ్యతలు అప్పగిస్తారనే వార్తలు చెక్కర్లు కొడుతున్నాయి.

# ఎస్ఎల్‌బిసి వద్ద కొనసాగుతున్న సహాయకచర్యలు

నాగర్‌కర్నూల్ : నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట ఎస్-ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. సొరంగం లోపల జరుగుతున్న సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ లోపల చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు నిరంతరాయంగా పనిచేస్తున్న సహాయక బృందాల సహాయక చర్యలపై అభినందిస్తూ, రెట్టింపు వేగంతో సహాయక చర్యలను కొనసాగించాలని అధికారులకు సూచించారు. జీఎస్ఐ అధికారుల సూచనలకు అనుగుణంగా ప్రమాద ప్రదేశం నుంచి 30 మీటర్ల వరకు బారీ కేడింగ్ చేసినట్లు-, జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పర్యవేక్షణ జరుపుతున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల సహాయక చర్యలలో భాగంగా సొరంగంలో మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నట్లు-, తవ్వకాలకు అడ్డంకిగా ఉన్న స్టీల్‌ను తొలగిస్తూ, ఎప్పటికప్పుడు ఊట నీటిని పంపుల ద్వారా బయటకు తరలిస్తున్నట్లు- వివరించారు. ప్రమాద ప్రదేశం సమీపంలో మట్టి కింద ఉన్న లోకో -ట్రైన్ క్యాబిన్లను తొలగించి లోకో ఇంజిన్‌ను బయటకు తీసేందుకు, సహాయక బృందాలు పూర్తిస్థాయిలో చర్యలు వేగవంతం చేస్తున్నాయన్నారు. ప్రమాద ప్రదేశం సమీపంలో ఉన్న పెద్దపెద్ద బండరాళ్లను ఎస్కవేటర్ ద్వారా తొలగిస్తూ, టీ-బీఎం భాగాలను అల్ట్రా థర్మల్ కట్టర్‌తో కట్ చేస్తూ వాటి భాగాలను లోకో -ట్రైన్ ద్వారా బయటకు తీసుకువస్తున్నట్లు- తెలిపారు. తవ్వకాల ద్వారా తీస్తున్న మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా బయటకు తరలిస్తున్నట్లు-, ప్రమాద ప్రదేశ సమీపం వరకు కన్వేయర్ బెల్ట్‌ను పొడిగించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల్లో అశాంతి

### అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్

### పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలని : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ : కాంగ్రెస్ పాలనలో ప్రజలు అశాంతిగా ఉన్నారని, ఈ పాలన ఎప్పుడు ఆగిపోతుందోనని ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. శాసనమండలిలో ఇవాళ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు. అప్పులపై కాంగ్రెస్ నేతల తప్పులు బయటపడ్డాయని అన్నారు. రాష్ట్రం అప్పులు మొత్తం రూ.4.42 లక్షలుగా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూ.8 లక్షల కోట్లు అప్పులున్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని కవిత విమర్శించారు. అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా నిజాలు చెప్పాలని అన్నారు. అబద్దాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని సూచించారు. ప్రజలు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల సమస్యలపై గళమెత్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతి రోజూ వినూత్న రీతిలో నిరసనలు తెలిపామని గుర్తుచేశారు. కేసీఆర్‌పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా సభలో నిరసన తెలిపామని అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్‌పై తాము చేసిన పోరాటానికి ప్రభుత్వం దిగొచ్చిందని, ఎప్పటికప్పుడు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తామని మండలి సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారని చెప్పారు. ప్రకటించిన విధంగా సీఎం ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేసేవరకు తాము ప్రశ్నిస్తూనే ఉంటామని కవిత అన్నారు. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో వాస్తవం లేదని, స్వయంగా ఇరిగేషన్ మంత్రి మండలిలో ఈ విషయం చెప్పారని అన్నారు. 'నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా..?' అని కవిత ప్రశ్నించారు. ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని చెప్పారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ జరుగుతుందని ఆమె తెలిపారు. మహాకుంభమేళా తరహాలో సభను నిర్వహిస్తామని అన్నారు. ఇరవై ఐదు వసంతాల బీఆర్ఎస్ పార్టీ ఉత్సవాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కవిత పిలుపునిచ్చారు. శాసనమండలిలో బీఆర్ఎస్ ప్రజల గొంతుకగా వ్యవహరించిందని అన్నారు. సమన్వయంతో అన్ని అవకాశాలను వాడుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించామని, అన్ని చర్చల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టామని కవిత చెప్పారు. ఈ మండలి సమావేశాలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయని, ఈ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందాయని తెలిపారు. ఆ బిల్లుల ఆమోదానికి బీఆర్ఎస్ పార్టీ కృషి ఫలితం ఎంతో ఉందన్నారు. అసెంబ్లీ సాక్షిగా మహిళలను ఉద్దేశించి పరుష పదజాలంతో ముఖ్యమంత్రి అసభ్యంగా మాట్లాడారని, ఆ వ్యాఖ్యలు ఆయన చరిత్రలో మరకగా ఉండిపోతాయని అన్నారు.

## చరిత్రలో నిలిచిపోయేలి బిఆర్ఎస్ రజతోత్సవ సభ

### బిఆర్ఎస్ నేతలు వినోద్ తదితరుల వెల్లడి

హన్మకొండ : హనుమకొండలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందని మాజీ ఎంపి వినోద్ కుమా÷- అన్నారు. సభ ఏర్పాట్లపై బీఆర్ఎస్ నేతలు మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఎల్కతుర్తిలో జరగబోయే రజతోత్సవ సభ కొత్త తరానికి కొత్త ఆలోచనలు కలిగించే వేదికగా మారుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపిన ఘనత బీఆర్ఎస్‌దే అని పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్‌పై విమర్శలు చేశాయని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అన్నింటికన్నా ప్రత్యేకమని అన్నారు. మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, 25 వసంతాల పండుగకు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని, ఈ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపుగా మారనుందని చెప్పారు. కేసీఆర్ స్పెషల్ ఆదేశాల మేరకు సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ 25 వసంతాల పండుగను వరంగల్‌లో జరపడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని రకాల వసతులు అందించాలని కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. ఈ సభ కోసం విశాల స్థలాన్ని కేటాయించామని, సభ నిర్వహణ కోసం రైతులు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సభతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు చోటు-చేసుకుంటాయని నేతలు అభిప్రాయపడ్డారు.

## కమెడియన్ క్రమాకు ఊరట

### ముందస్తు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు

చెన్నై : స్టాండప్ కమెడియన్ కునాల్ క్రమాకు శుక్రవారం మద్రాస్ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అంతర్‌రాష్ట్ర ముందస్తు బెయిల్ కోరుతూ క్రమా మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ సుందర్ మోహన్ ధర్మాసనం ఎదుట అత్యవసర విచారణ కోరుతూ క్రమా తరపున న్యాయవాది వి. సురేష్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. గురువారం రాత్రి ఈ-ఫైలింగ్ ద్వారా ఈ పిటిషన్ దాఖలు చేయబడింది. నేడు విచారణ చేపట్టిన కోర్టు ఏప్రిల్ 7 వరకు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసు రాజకీయ ప్రేరేపితమని, భావ ప్రకటనా స్వేచ్ఛను అడ్డుకునే యత్నమని పేర్కొన్నారు. తాను నిర్దోషినని, ఒక కళాకారుడిని వేధించడం, అడ్డుకోవడం లక్ష్యంగా పనికిరాని ఫిర్యాదుతో కేసులో ఇరికించారని క్రమా పిటిషన్‌లో పేర్కొన్నారు. తన భద్రత, రానున్న ప్రభుత్వ సెలవుల ఆందోళనల దృష్ట్యా అంతర్‌రాష్ట్ర ముందస్తు బెయిల్ కోరుతున్నట్లు తెలిపారు. ముంబయిలో పుట్టిపెరిగినప్పటికీ భద్రత కోసం 2021లో తన నివాసాన్ని తమిళనాడు విల్లుపురానికి మార్చుకున్నట్లు- తెలిపారు. 'నయాభారత్ ' అనే తన తాజా షోలో ఎవరినీ ముఖ్యంగా మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండే పేరును పేర్కొనలేదని కోర్టుకు తెలిపారు. ఇప్పటికీ తనకు బెదిరింపులు వస్తున్నాయని అన్నారు. అంధేరీ తూర్పు ఎమ్మెల్యే ముర్జీ కాజీ పటేల్ దాఖలు చేసిన ఫిర్యాదు మేరకు ముంబయిలోని ఖార్ పోలీస్ స్టేషన్‌లో తనపై కేసు నమోదైందని పేర్కొన్నారు. ఈ కేసులో బాంబే హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పొందే వరకు తనకు అంతర్ రాష్ట్ర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు.

## బివైడీ కార్ల సంస్థ రావడం ఆనందదాయకం

హైదరాబాద్ : రాష్ట్రాని బీవైడీ కార్ల సంస్థ పెట్టుబడి రావడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతోషం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాల వల్లే రాష్ట్రానికి బీవైడీ సంస్థ వచ్చిందన్నారు. 2023లోనే 10 బిలియన్ డాలర్ల పెట్టు-బడికి బీవైడీ, ఒలెక్ట్రా అంగీకారం కుదుర్చు కున్నాయని చెప్పారు. బీవైడీ కంపెనీ రాష్ట్రానికి రావడం ఫార్ములా-ఈ రేసు ప్రత్యక్షఫలితమని వెల్లడించారు. బీవైడీ రాకకు ఏండ్ల తరబడి కష్టపడిన అందరికి ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. 'బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితోనే తెలంగాణకు బీవైడీ సంస్థ వచ్చింది. నాడు బీఆర్ఎస్ చేసిన కృషి.. నేడు ఫలితించింది. దిగ్గజ కంపెనీ భారీ పెట్టు-బడితో యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయి. ఫార్ములా-ఈ రేసు నిర్వహణతో ప్రపంచం దృష్టిని తెలంగాణ ఆకర్షించింది. ప్రభుత్వాలు మంచి విధానాలు ప్రవేశపెడితే నీఛమైన రాజకీయాలను అధిగమించి మంచి ఫలితాలు వస్తాయి. తాము ప్రవేశపెట్టిన తెలంగాణ మొబిలిటీ- వ్యాలీ, ఈవీ విధానం వల్లే ఈ రోజు బీవైడీ తెలంగాణకు వచ్చింది. తెలంగాణ మొబిలిటీ-వ్యాలీ, ఈవీ పాలసీ భాగంగానే ఫార్ములా-ఈ రేస్‌ను నిర్వహించాం. తమ విధానాల వల్లే తెలంగాణకు ఇంత భారీ పెట్టు-బడి వచ్చింది. ఈ పెట్టు-బడి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు.' అంటూ కేటీ-ఆర్ టీ-÷-వట్ చేశారు.

## కిమ్స్ ఎదుట అంజలిబంధువుల ఆందోళన

### న్యాయం చేయాలంటూ పలువురు మద్దతు

రాజమండ్రి : రాజమండ్రి కిమ్స్ హాస్పిటల్‌లో విధి నిర్వహణలో ఉండగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వైద్య విద్యార్థిని అంజలి ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుంది. దీంతో ఆస్పత్రి వద్ద బంధువులు, మద్దతుదారులు ఆందోళనకు దిగారు. ఆస్పత్రిలో చావు బతుకుల మధ్య కొట్టు-మిట్టాడుతున్న మెడికల్ విద్యార్థినికి మద్దతుగా బంధువులు, మహిళా సంఘాలు ఆందోళన చేపట్టాయి. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మెడికల్ విద్యార్థిని అంజలికి మెరుగైన వైద్య సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సీఎం, డిప్యూటీ- సీఎం, హోం మంత్రి స్పందించాలని కోరుతున్నారు . అంజలి ఆత్మహత్యాయత్నానికి కారకుడైన కిమ్స్ హాస్పిటల్ సూపర్వైజర్ దీపక్ ను కఠినంగా శిక్షించాలి, దీపక్ పై అత్యాచారం కేసులు నమోదు చేయాలంటూ నినాదాలు చేశారు.. ఇక, అంజలి ఆత్మహత్యాయత్నం ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్, పోలవరం మాజీ ఎమ్మెల్యే బాలరాజు డిమాండ్ చేస్తున్నారు. అంజలికి న్యాయం చేయాలని కోరారు. అంజలి ఆత్మహత్యకు కారకుడైన కిమ్స్ హాస్పిటల్ సూపర్వైజర్ దీపక్ ఓ టీడీపీ నేత అల్లుడని, దీపక్ ను కాపాడటానికి టీడీపీ నేతలు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. అందుకే ఈ కేసు విషయంలో పోలీసులు తప్పుడు రిపోర్టులు పెడుతున్నారని విమర్శించారు. అంజలి కేసులో కూటమి ప్రభుత్వం స్పందించాలని, అంజలికి సరైన న్యాయం జరగకపోతే బాధిత కుటుంబాల పక్షాన పోరాడుతామని హెచ్చరిచారు.. రాజమండ్రి కిమ్స్ హాస్పిటల్ సూపర్వైజర్ దీపక్ లైంగిక వేధింపులు కారణంగా మనస్థాపనతో అంజలి.. పాయిజన్ తీసుకోవడం వలన మజిల్స్ దెబ్బతిని వెంటిలేటర్ మీద ఉంది.. బ్రెయిన్ కి డ్యామేజ్ అవ్వడంతో వెంటిలేటర్ సపోర్ట్ తో డైలీ మానిటరింగ్ చేస్తున్నారు.. ఎంఆర్ఐ స్కానింగ్ కూడా చేశారు. మిగతా అవయవాలు రికవరీ అవుతున్నప్పటికీ బ్రెయిన్ రికవరీ లేటుగా ఉంది.. బీపీ అన్నీ బాగానే ఉన్నాయని, రికవరీ అనుమానాస్పదంగా ఉందని, అది ఎలా మారుతుందో చెప్పలేమని, నేచురల్ గా రికవరీ అవ్వాలి తప్ప, ఎస్యూరెన్స్ ఇవ్వలేమని వైద్యులు స్పష్టం చేశారు. బ్రెయిన్ డామేజ్ ఎక్కువగా ఉందని, ఇంకా బ్రెయిన్ డెడ్ అవ్వలేదని తెలిపారు. మరోవైపు, ఆత్మహత్యాయత్నంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న దువ్వాడ మాధవరావు దీపక్ ను ప్రకాష్ నగర్ పోలీసులు అరెస్టు చేశారు. రాజమండ్రి నగరంలోని కిమ్స్ బొల్లినేని ఆసుపత్రిలో ఏజీఎం దీపక్.. ఇదే ఆస్పత్రిలో ఫార్మాలజిస్ట్ గా పని చేస్తున్న అంజలిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డట్లు- ఆరోపణలున్నాయి.. ఈ క్రమంలో అంజలి ఆత్యహత్యాయత్నం చేసుకున్నట్లు-.. ఆమె ముందుగా రాసిన సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసులు భావిస్తున్నారు. మరోపక్క బాధిత విద్యార్థిని తండ్రి, బంధువులు.. అంజలికి ఈ స్థితి రావడానికి దీపకే కారణమని బలంగా చెబుతున్నారు. ఈ క్రమంలో అంజలి తండ్రి ఫిర్యాదుతో పాటు-, బయటపడ్డ.. సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. 2 రోజులుగా పరారీలో ఉన్న దీపక్ ని పోలీసులకు చిక్కడంతో.. మీడియా ముందు ప్రవేశపెట్టారు. దీపక్ పై ఫిర్యాదుల ఆధారంగా పలు సెక్షన్లలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దీపక్ ను రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించి, మరలా అవసరమైన మేరకు కస్టడీకి కోరి.. మరలా తదుపరి విచారణ సాగిస్తామన్నారు. ఈ కేసులో నిందితుడు అరెస్ట్ తో ముగిసిపోయిందని భావించవద్దని డీఎస్పీ భవ్య కిషోర్ స్పష్టం చేశారు. కాగా, 9 నెలలుగా కిమ్స్ బొల్లినేని హాస్పిటల్ లో ఫార్మలాజిస్ట్ గా నల్లపునాగ అంజలి పనిచేస్తున్నారన్నారు. అయితే.. అప్పటినుండి దీపక్ ఆమెకు దగ్గరగా ఉంటు-న్నట్లు- తెలియ వచ్చింది.. ఏజీఎంగా పనిచేస్తున్న దీపక్ ప్రేమ పేరుతో ఆమె వెనకే తిరుగుతూ.. లైంగికంగా వేధించేవాడని.. ప్రేమించానని నమ్మించి, శారీరకంగా ఇబ్బందులు పెట్టడం కూడా జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే.. అంజలిని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడన్న బాధతో.. ఈనెల 23న అంజలి సూసైడ్ నోట్ రాసి ఇంజక్షన్ తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఆమె కళ్లు తిరిగి పడిపోయిందని సమాచారం ఇవ్వడంతో.. వారి కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే అంజలి రూమ్ వద్ద డైరీలో సూసైడ్ నోట్ దొరకడం వల్ల.. దీపక్ వేధింపులు బయట పడ్డాయన్నారు. ఆ సూసైడ్ నోట్ తో పాటు, ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా చేసుకుని దువ్వాడ మాధవరావు దీపక్ పై వివిధ కఠిన సెక్షన్లతో కేసు నమోదు చేశామన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాలతో.. రెండు రోజులుగా పరారీలో ఉన్న అతని కోసం గాలించి ఈరోజు పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అతనిని రిమాండ్ కు తరలించనున్నట్లు- డీఎస్పీ భవ్య కిషోర్ వెల్లడించారు. అయితే. ప్రస్తుతం ఇప్పటికీ అంజలికి కిమ్స్ ఆస్పత్రిలోనే వైద్య చికిత్సలు అందిస్తున్నారన్నారు. ఆమె ఇప్పటికీ అపస్మారక స్థితిలోనే ఉన్నట్లు తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులు అక్కడే ఉన్నట్లు తెలిపారు. వారి సొంత వైద్యుడు కూడా ఉన్నారన్నారు. అయితే.. ఇప్పటికీ ఆమె మాట్లాడే స్థితిలో లేదని డీఎస్పీ వెల్లడించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలని, సంబంధిత ఆసుపత్రి వర్గాలకు తెలియజేస్తామని డీఎస్పీ వెల్లడించారు.

## నాలుగు చక్రాల బుల్డోజర్ న్యాయం



దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇప్పుడు బుల్డోజర్ న్యాయం నాలుగు చక్రాలపై విచ్చలవిడిగా నడుస్తోంది. దీనికి బ్రేకులు లేవు. న్యాయస్థానాలు ఇచ్చిన ఆదేశాలు అందేలోగా ఈ బుల్డోజర్ అంతా నేలమట్టం చేసి ఎంచక్కా వెళ్లిపోతుంది. దీని చక్రాల కింద శిథిలమైన నివాసాల పునాదులు ఎందరినో నిరాశ్రయులను చేస్తున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే ఇలాంటి దారుణ సంఘటనలు జరగడం విశేషం. మహారాష్ట్రలో గత వారం రోజుల్లో కొన్ని వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణలు నిందితుల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేయడానికి దారితీశాయి. కోర్టునుంచి స్టే వచ్చేలోగా కొన్ని గంటల్లోనే ఇళ్లు నేలమట్టం కావడం చర్చనీయాంశం అవుతోంది. కమలనాథుల ఏలుబడిలో కోర్టు ఉత్తర్వులకు కూడా విలువ లేకుండా పోయిందా? అన్న ప్రశ్న తలెత్తక మానదు. మహారాష్ట్రలోని శంభాజీనగర్‌లో 18వ శతాబ్దానికి చెందిన మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని ఒక వర్గనుంచి డిమాండ్లు ఎక్కువ కావడం, దానిని మరోవర్గం వ్యతిరేకించడం, ఈలోగా మతపరమైన వస్తువులు దహనం చేసినట్టు కొంతమంది సామాజిక మాధ్యమాల ద్వారా వదంతులు వ్యాప్తి చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మైనారిటీ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు ఫరీమ్ ఖాన్, మరో నిందితుడు యూసఫ్ షేక్ ఈ వదంతులు వ్యాప్తి చేశారని పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అంతేకాదు వారి నిర్మాణాలను కూల్చివేయడానికి సిద్ధమయ్యారు. దీంతో వీరు ముంబై హైకోర్టును ఆశ్రయించగా కోర్టునుంచి స్టే ఉత్తర్వులు వచ్చేలోపుగానే ఫరీమ్ ఖాన్ ఇళ్ల నిర్మాణాలన్నీ బుల్డోజర్‌తో కూల్చివేశారు. మరో నిందితుడు యూసఫ్ షేక్ ఇళ్లనిర్మాణం మాత్రం కోర్టు ఆదేశాలతో కూల్చకుండా అధికారులు ఆపేశారు. దీనిపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇళ్ల యజమానులను విచారించకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడాన్ని తప్పుపట్టింది. కూల్చివేతలు చట్టవిరుద్ధంగా జరిగినట్టు నిరూపణ అయితే జరిగిన నష్టపరిహారం అధికారులు చెల్లించవలసి వస్తుందని హెచ్చరించింది. ఇదే విధంగా మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండేను ద్రోహి అని ప్రముఖ స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా వ్యాఖ్యానించడంతో ఆయన ప్రదర్శన ఇచ్చిన హాబిటాబ్ క్లబ్ నిర్మాణాన్ని బృహన్ ముంబై కార్పొరేషన్ కూల్చివేసింది. దీన్ని బట్టి పాలకవర్గాలను తీవ్రంగా వ్యతిరేకించే వారి ఇళ్లు బుల్డోజర్లతో నేలమట్టం కాకతప్పదు అన్న ఒక హెచ్చరిక ప్రజలకు అందుతోంది. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వం లోని ప్రభుత్వం మొదలు పెట్టిన ఈ బుల్డోజర్ న్యాయం ఉత్తరప్రదేశ్‌ను దాటి మధ్యప్రదేశ్‌లోకి తరువాత మహారాష్ట్ర వంటి కమలనాథుల పాలిత రాష్ట్రాల్లోకి కార్చిచ్చులా వ్యాపిస్తోంది. అక్రమ నిర్మాణాలు కావచ్చు లేదా నిందితులు నేరస్థులు కావచ్చు.. అన్నిటికీ బుల్డోజర్ తీర్పు చెప్పడం మన ప్రజాస్వామ్య దేశం లో ఎంతవరకు న్యాయం? 2022లో సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోకుండా ఢిల్లీ జహంగీర్‌పురిలో ఉత్తర ఢిల్లీ నగరపాలక సంస్థ బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం సంచలనం కలిగించింది. ముస్లింలపై విద్వేషకాండే ఈ కూల్చివేతలకు కారణం. లౌజిహాద్, హిజాబ్ వ్యతిరేకత వంటి కుట్రలు, కుయుక్తుల తర్వాత అల్లర్లలో పాల్గొన్నారన్న సాకు చూపించి ముస్లింల నివాసాలను నేలమట్టం చేసేశారు. మధ్యప్రదేశ్‌లో కూడా ఇలాంటి సంఘటనలు దారుణంగా జరిగాయి. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే దాని వెనుక ఉన్న కారణాలేమిటో, ఎవరి ప్రమేయం ఉందో లోతుగా దర్యాప్తు చేసి నిజాల నిగ్గుతేల్చడం, ఆ తరువాత న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులను శిరసావహించడం పాలకవర్గాల ప్రథమ కర్తవ్యం. కానీ ఎలాంటి విచారణ లేకుండా కేవలం మతోన్మాదంతో ఆటవిక న్యాయం అనుసరించడం నాగరికుల లక్షణం కాదు. దేశంలో మత సామరస్యాన్ని కాపాడాలనీ, విద్వేషాలను రగిలించకూడదనీ, లౌకికవాదం ముఖ్యమని రాజ్యాంగం చెబుతోంది. కానీ కొంతమంది పాలకులకు ఇది తలకెక్కడం లేదు. తమను ఎవరు విమర్శించినా, పాలనలోని లోపాలను ఎత్తిచూపినా తట్టుకోలేకపోతున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు తన లోపాలను ఎత్తిచూపే ఆర్‌కె లక్ష్మణ్ కార్టూన్ ఏదైనా ఒకరోజు రాకపోతే ఫోన్ చేసి అడిగేవారట. ఆ కార్టూన్ ద్వారా తమ పాలనలోని లోపాలను సరిదిద్దుకునే వారట. లోపాలను అంగీకరించడం, హాస్యాన్ని, ఆనందంగా ఆస్వాదించడం, వ్యంగ్య వ్యాఖ్యల్లోని భావాలను అర్థం చేసుకోవడం తదితర ఉదాత్త లక్షణాల నాయకులు ఇప్పుడు కనిపిస్తారా? స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా హాస్య ప్రదర్శనలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను గద్దార్ (ద్రోహి) అని వ్యాఖ్యానించడం ఇప్పుడు పెద్ద రాద్ధాంతంగా తయారైంది. ఆ సెటైర్ అర్థమైంది కానీ దేనికైనా పరిమితి ఉండాలని షిండే వ్యాఖ్యానించారు. ఇది షిండే వ్యాఖ్య వరకు పరిమితం కాలేదు. ఆయన కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు. దీన్ని బట్టి మనకు అర్థమైనదేంటంటే పాలకుల ఒంటిమీద ఈగ కూడా వాలకూడదు. అలా జరిగితే విధ్వంసం తప్పదు. పైగా ఈ విధ్వంసాన్ని సమర్థించే నాయకులే ఎక్కువగా ఉండడం మరీ చోద్యం. బిజెపి ఎంపి, బాలీవుడ్ నటి కంగనా రనౌత్ కునాల్ కామ్రా వేదికను కూల్చడం సరైన చర్యే అని కితాబు ఇచ్చారు. కేవలం రెండు నిమిషాల ఫేమ్ కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయాలా అని విమర్శించారు. గతంలో కంగనా రనౌత్ మూవీ మాఫియా కంటే పోలీస్‌లంటేనే భయంగా ఉందని వ్యాఖ్యానించడం, దానికి ఆమె కార్యాలయంలోని కొంతభాగం కూల్చివేతకు గురికావడం తెలిసిందే. చట్టపరంగా దోషులను శిక్షించాలనే నీతికి నిలువెత్తు సమాధికట్టి బుల్డోజర్ల న్యాయం ఏలుబడి సాగిస్తుంటే ఎవరు ఆపగలరు? దీనికి పరిష్కారం చూపేది ప్రజలే !

## జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదుకు నో

న్యూఢిల్లీ : స్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ వ్యహహారంపై సుప్రీంకోర్టు త్రిసభ్య కమిటీ- విచారణ జరుపుతున్నందున ఈ దశలో ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించలేమని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ వర్మ బదిలీని కేంద్ర నోటిఫై చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తన నివాసంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు కనిపించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో మరీ కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనిపై ఒకవైపు సీజేఐ ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరుపుతుండగానే, అలహాబాద్ హైకోర్టుకు ఆయనను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారంనాడు నోటిఫై చేసింది. భారత రాజ్యాంగంలోని 222వ నిబంధనలోని క్లాజ్ వన్ ద్వారా రాష్ట్రపతి తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపి, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలాహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలనే సిఫారసు ఆమోదించారని ఆ ఉత్తర్వు తెలిపింది. జస్టిస్ వర్మ అలాహాబాద్ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించినట్టు పేర్కొంది. జస్టిస్ వర్మపై ఆరోపణల దుమారం నేపథ్యంలో ఆయనను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల సిఫారసు చేసింది. అయితే ఈ నిర్ణయంతో అలబాహాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ విభేదించింది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుతో సహా దేశంలోని ఏ కోర్టుకు బదిలీ చేయరాదని, ఆయనపై ఉన్న అభియోగాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని, అభిశంసన చేపట్టాలని, ఆయన పాత కేసుల్లో తీర్పులను కూడా తిరగదోడాలని హైకోర్ట్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.

## బ్యాంకాక్ పర్యటనలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్

### భూకంపం నుంచి బయటపడ్డట్లు సమాచారం

హైదరాబాద్ : మయన్మార్‌లో శుక్రవారం మధ్యాహ్నం భారీ భూకంపాలు చోటు- చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ భూకంపాల ప్రభావం కారణంగా బ్యాంకాక్‌లో భారీ భూప్రకంపనలు సంభవించాయి. ఛాతుచక్ జిల్లాలోని ఓ ఎత్తైన భవనం కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు బలయ్యారు. మరో 30 మంది శిథిలాల కింద చిక్కుకు పోయారు. ఈ నేపథ్యంలోనే బ్యాంకాక్ టూరులో ఉన్న రామగుండం ఎమ్మెల్యే కుటుంబం తృటిలో తప్పించుకుంది. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ తన కుటుంబంతో కలిసి ప్రస్తుతం బ్యాంకాక్ టూరులో ఉన్నారు. మక్కన్ సింగ్ ఫ్యామిలీ తిరుగుతున్న ప్రదేశంలోనూ భూప్రకంపనలు సంభవించినట్లు తెలుస్తోంది. అదృష్టం కొద్దీ ప్రాణాలతో బయటపడ్డారు. అంతేకాదు.. భూప్రకంపలు వచ్చిన ప్రదేశాల్లో ఇండియాకు చెందిన వాళ్లు పెద్ద మొత్తంలో ఉన్నట్లు- సమాచారం. కాగా, శుక్రవారం మధ్యాహ్నం సమయంలో మయన్మార్లో వరుసగా రెండు భూకంపాలు వచ్చాయి. రెక్టార్ స్కేల్‌పై ఆ భూకంపాల తీవ్రత 7.7, 6.4గా నమోదైంది. మయన్మార్‌లో వచ్చిన భారీ భూకంపాల ప్రభావం బ్యాంకాక్‌తో పాటు భారత్, బంగ్లాదేశ్, చైనాలపై కూడా పడింది. మూడు దేశాల్లోనే పలు చోట్ల భూప్రకంపనలు సంభవించాయి. ప్రస్తుతం భూకంపాలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. జనం రోడ్ల మీద భయంతో అరుస్తూ పరుగులు పెడుతున్న దృశ్యాలు కలవరపెడుతున్నాయి.

## ఎసిబికి చిక్కిన అవినీతి చేపలు

కాకినాడ : ఎసిబిఇ మరో భారీ అవినీతి చేప చిక్కింది. లక్ష రూపాయల లంచం తీసుకుంటూ కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావు, అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డిలు ఏసీబీ అధికారులకు చిక్కారు. రిజిస్ట్రేషన్ చేసేందుకు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. గ్యాస్ ఏజెన్సీ బదలాయింపు కోసం వెళితే లంచడం అడగడంతో అతను ఎసిబిని ఆశ్రయించారు. దీంతో ఎసిబి అధికారులు వలపన్ని అవనీతి చేపలను పట్టుకున్నారు. పక్కా సమాచారంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు నిర్వహించి.. వీరిద్దరిని వలపన్ని పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. తునికి చెందిన ఆర్. రమేశ్‌బాబు తన భార్య పేరిట ఉన్న సమత గ్యాస్ ఏజెన్సీని కొన్ని కారణాల వల్ల తన పేరు మీదకు మార్చాలని జిల్లా రిజిస్ట్రార్‌ను ఆశ్రయించారు. అందుకు ఆయన రూ.లక్ష డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆనందరావు నుంచి రూ. లక్ష, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి నుంచి రూ.25వేలు, అనధికారికంగా ఉన్న మరో రూ.80వేల నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మధ్యవర్తిగా వ్యవహరించిన డాక్యుమెంట్ రైటర్ వెలుగుల జగదీశ్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును దర్యాప్తు చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

### విష్ణుప్రియకు కోర్టులో చుక్కెదురు

హైదరాబాద్ : బెట్టింగ్ యాప్‌ల కేసులో నటి విష్ణుప్రియకు తెలంగాణ హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. మియాపూర్ పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కొట్టేయాలంటూ ఆమె హైకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను శుక్రవారం తెలంగాణ హైకోర్టు విచారించింది. ఎఫ్ఐఆర్ కొట్టేసేందుకు.. అలాగే ఈ దర్యాప్తుపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. అంతేకాకుండా..ఈ కేసులో పోలీసులకు సహకరించాలని విష్ణు ప్రియను హైకోర్టు ఆదేశించింది. అలాగే చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్‌లపై ప్రచారం చేసిన పలువురు నటులు, ఇన్‌ఫ్లూయన్సర్లపై మియాపూర్‌తోపాటు పంజాగుట్ట పోలీసులు పలు కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా పలువురు హైకోర్టును ఆశ్రయిస్తున్నారు.

# సంపాదకీయం

## నీతిమాలిన రాజకీయాలు పనిచేయవు !

ఎన్నికలంటేనే తిమ్మిని బమ్మిని చేయడం..ఎత్తులు పైఎత్తులు వేయడం....ఎదుటి వారిని బురిడీ కొట్టించడం.. అబద్దాలు చెప్పడం..ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పించడం.. ఓటర్లను ప్రలోభ పెట్టడం...ఇవన్నీ సర్వసాధారణం. మనమెంత నిజాయితీగా ఉన్నా..ఎదుటివారు అనుసరించే ఎత్తులను గమనించి ముందుకు సాగాలి. మనం నిజాయితీగా ఉంటూనే చెడును దునుమాడే ధైర్యం కూడా సొంత చేసుకోవాలి. రాజకీయంగా మనమెంత బలంగా ఉన్నా.. ఎదుటి పక్షం మనపై నిరంతరం బురదజల్లే ప్రయత్నం చేస్తుంది. బట్టకాల్చి మీద వేస్తుంటారు... ఇలాంటి అనుభవాలు మనకు లేకున్నా భరించాల్సిందే. అయితే వీటిని దీటుగా ఎదుర్కోవాలి. గట్టిగా తిప్పికొట్టాలి. ముల్లును ముల్లుతోనే తీయాలన్న సామెతను ఆధారం చేసుకుని ముందుకు సాగాలి. ప్రజల కోసం రాజకీయంలోకి దిగిన పార్టీలు కావచ్చు..నేతలు కావచ్చు...అందుకు దీటుగా ప్రచారాస్త్రాలను సంధించా ల్సిందే.. అందుకు వారి వాదనల ను బలంగా ప్రజలకు చేరవేయాల్సిందే. కొత్తగా నినాదాలు సిద్దం చేసుకోవాల్సిందే.. అయితే ఇదే క్రమంలో మనం చేసిన మంచిని ఒకటికి పదిసార్లు పదేపదే ప్రజల చెంతకు చేర్చాలి. అభివృద్ధి పనులను ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలి. గత ఐదేళ్లలో ఏ పనికి ఎంత మొత్తం కేటాయించామో చర్చ జరిగేలా చేయాలి. ఎన్ని మంచిపనులు చేశామో లెక్కలతో సహా చెప్పగల గాలి. అలాగే అవినీతికి ఎంతగా దూరం ఉన్నామో కూడా ముఖ్యం. అలాగే అభివృద్ది కళ్లకు కనపడుతుందా అన్నది కూడా ముఖ్యమే. అందుకే రాజకీయాల్లో విలువలకు తావులేకుండా పోతోంది. రాజకీయాల్లో విలువలు పతనం అయ్యాయి. అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు భ్రమిస్తున్నాయి. తామే మంచి చేశామని, చేస్తామని చెప్పకుంటూ పబ్బం గడుపుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అధికార పార్టీలోకి పలుఉవరు చేరికలు ఇప్పటికే మొదలయ్యాయి. ఇంకా కొనసాగుతాయి. బిఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్‌లో చేరిన పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు కోసం బిఆర్ఎస్ అలుపెరుగని పోరాటం చేస్తోంది. ఉప ఎన్నికలు వస్తాయని కూడా హెచ్చరికలు చేస్తోంది. ఈ విషయంలో గతంలో ఉన్న చట్టాలే ఇప్పుడూ ఉన్నాయని, ఆనాడు లేని ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని సిఎం రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఇవే వ్యాఖ్యలు చేశారు. అయితే కోర్టు తీర్పులకు, లేదా హెచ్చరికలకు స్పీకర్ లోబడి ఉండాలా అన్న చర్చ సాగుతోంది. స్పీకర్ కూడా చట్టపరమైన అధికారంలో ఉన్నవారే. అసెంబ్లీకి సంబంధించి ఆయన నిర్ణయాలకే ప్రాధాన్యం ఉన్నాయి. మని సుప్రీం తీర్పు ఎలా ఉన్నా, అధికారపక్షం మాత్రం ధీమాగా ఉంది. ఇకపోతే ఎపిలో వైకాపా నుంచి అనేకమంది జారుకున్నారు. అధికార టిడిపిలో చేరారు. అక్కడో వెసలుబాటు ఉంది. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు మూడూ కూటమిగా అధికారంలో ఉండడంతో మూడు పార్టీల్లోనూ చేరుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న పార్టీలో చేరిపోతున్నారు. దీంతో ఏ పార్టీకి వచ్చిన నష్టం లేదు. ఎందుకంటే రాజకీయాలు ఎప్పుడూ అధికారం చుట్టే తిరుగుతాయి. అధికారం ఉన్న పార్టీకే ఆకర్శణ ఎక్కువ. సిద్దాంత నిబద్దతలకు ఇక్కడ తావు లేదు. అందుకే ఏ పార్టీలో గెలిచామన్న దానికి నేతలు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అధికారంలో ఉన్న పార్టీలో ఉన్నామా లేమా అని లెక్కలు వేసుకుంటున్నారు. రాజకీయాల్లో నేర్చుకున్న సిద్దాంతం ఇది. ఈ సిద్దాంతాన్నే ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. ఎపిలో కూటమి నేతలు అనుసరిస్తున్నా గతంలో కాంగ్రెస్, సిపిఐ, టిడిపి ఎమ్మెల్యేలను నిస్సిగ్గుగా టిఆర్ఎస్‌లో చేర్చుకుని తెలంగాణ పునరేకీకరణ అంటూ ప్రచారం చేశారు. ఈ సూత్రాలే ఇప్పుడు పునరావృతం అవుతుంటే బిఆర్ఎస్ భుజాలు తుడుముకుంటోంది. సిగ్గు సిగ్గు అంటూ శివాలు వేస్తోంది. కెటిఆర్ లాంటి వారు రాజకీయ బేహారులు అంటూ విమర్శలు చేస్తున్నారు.కానీ ప్రచారంలోనే అభివృద్దిని చూపి అవినీతికి,అక్రమాలకు, అధికార దుర్విని యోగానికి పాల్పడ్డ విషయాలను బిఆర్ఎస్ నేతలు కనపడకుండా చేశామని అనుకున్నారు. అయితే ప్రజలకు ఇదంతా తెలిసిపోయింది. అందుకే బిఆర్ఎస్, వైకాపా నేతల అవినీతిని, అహంకారాన్ని భరించలేక పోయారు. అధికార మార్పుతో రెండు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. దీనిని జీరి÷–ణించుకుని మంచి సంప్రదాయం పాటించి మళ్లీ ప్రజల్లో పేరు తెచ్చుకుని సాగాల్సి ఉంటుంది. సామాజిక మాధ్యమాలు బలంగా ఉన్న ఈకాలంలో ప్రతి చిన్న అవినీతి, అక్రమం క్షణాల్లో ప్రజలకు చేరిపోతోంది. ప్రజల అభిప్రాయాలను తీసుకుని చేసిన మంచిని ప్రజల ముందుంచడంతో పాటు అవినీతి మట్టి అంటుకోకుండా పాలన చేయాల్సి నేతలు , అధికారం దక్కగానే అవినీతి బురదలో కూరుకుపోతున్నారు. అక్రమాలకు పాల్పడ్డారు. అవినీతిని సొంతం చేసుకున్నారు. అంతకు మించి ప్రజలతో మనకేమి సంబంధం అన్న రీతిలో వారిని దూరం పెట్టారు. ఒక సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని అహంకారం ప్రద్శించారు. అందుకే ప్రజలు తీర్పునిచ్చారు. వారివెంట ఉన్న బలగం అంతా మెల్లగా జారుకోవడం అన్నది కూడా సహజ పరిణామం. ఇది ఏ రాజకీయ పార్టీకైనా వర్తిస్తుంది. సచ్చీలతతో మళ్లీ ప్రజల ముందుకు వెళ్లాలి. తమ సిద్దాంతాలను మార్చుకోవాలి. ప్రజల కోసం పోరాటాలు చేయాలి. కానీ జగన్ అదేపనిగా విమర్శలకే పరిమితం అయ్యారు. ఐదేళ్లలో పోలవరం ముందుకు కదదలేదు. అమరావతిని పక్కన పెట్టాడు. అనేకరకమైన లిక్కర్ బ్రాండ్లతో అవినీతికి తెరలేపారు. ఇవన్నీ ప్రజల ముందున్న సజీవ సాక్ష్యాలు. అందుకే అధికారం పోవడంతో రాజరికాన్ని భరించడం, తట్టుకోవడం సాధ్యం కాదు కనక ఒక్కొక్కరే జారుకుంటున్నారు. పోరాటాలతో మళ్లీ రాటుదేలితేనే ప్రజలు వెంటనడుస్తారు.

# మళ్లీ పెరగనున్న మెట్రో చార్జీలు



### కేంద్రం అనుమతి కోరేందుకు ప్రయత్నాలు

హైదరాబాద్ : మెట్రోకు ఈ మధ్యకాలంలో నష్టాలు వస్తుండటంతో హైదరాబాద్ మెట్రో రైలు టికెట్ రేట్లు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు ఎల్అండ్‌టీ, హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ఎంఆర్) సంస్థ అధికారులు ప్రయత్నిస్తున్నారు. రోజుకు కోటిన్నర రూపాయల నష్టం వస్తోందని, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అంతర్జాతీయ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు ఇప్పటికీ వడ్డీలు చెల్లించలేకపోతున్నామని ఎల్అండ్‌టీ సంస్థ చెబుతోంది. అయితే ప్రయాణికులపై అదనపు భారం వేయొద్దనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ధరల పెంపునకు సుముఖంగా లేదని తెలుస్తోంది. నగరంలో మొదటిదశ ప్రాజెక్టును ఎల్అండ్‌టీ సంస్థ నిర్మించిన విషయం తెలిసిందే. ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యం (పీపీపీ)లో 2012లో రూ.14,132 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించి 2017 నవంబరులో పూర్తిచేశారు. మూడు కారిడార్ల పరిధిలో ప్రయాణించే వారి సంఖ్య రోజూ 5.10 లక్షలకు చేరింది. కరోనాకు ముందు రోజుకు రూ.80 లక్షలకు పైగా ఎల్ అండ్ టీ ఆదాయం సమకూర్చుకుంది. అయితే, 2020లో కరోనా లాక్‌డౌన్‌తో మెట్రో కుదేలైంది. 2022 నుంచి క్రమంగా కోలుకున్నా నష్టాల ఊబి నుంచి బయటపడలేదని చెబుతోంది. మెట్రో నిర్వహణలో రోజుకు సుమారు రూ.కోటిన్నర వరకు నష్టం వస్తున్నట్లు ఎల్ అండ్ టీ అధికారులు తరచూ చెబుతున్నారు. ఆశించినవిధంగా ప్రయాణికుల సంఖ్య రోజుకు 6 లక్షలకు పెరగకపోవడం, నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో నష్టాలు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు. టికెట్ రేట్ల సవరణ విషయంపై హెచ్ఎంఆర్ సంస్థ, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం 2022 సెప్టెంబరులో కమిటీని నియమించింది. ఆ కమిటీ ప్రజాభిప్రాయాన్ని సేకరించి నివేదిక సమర్పించింది. అదే సమయంలో 2023 జనవరి నుంచి రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం రావడంతో టికెట్ చార్జీల విషయం మరుగునపడింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు హెచ్ఎంఆర్, ఎల్అండ్‌టీ అధికారులు ప్రయత్నిస్తున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మెట్రోకు మహిళా ప్రయాణికుల సంఖ్య బాగా తగ్గిందని, కనీసం టికెట్ చార్జీలు పెంచుకునే అవకాశం కల్పిస్తే కొంతైనా నష్టాలను పూడ్చుకుంటామని ఎల్అండ్‌టీ కోరుతోంది. అయితే మెట్రో రెండో దశ నిర్మాణంపై దృష్టి సారించిన సర్కారు ఇప్పుడు కేంద్రానికి ఈ విషయం తెలియజేస్తే... అసలు లక్ష్యం దెబ్బతినే అవకాశం ఉందని భావిస్తోంది. అంతేకాకుండా కాలుష్యరహితంగా నడిచే మెట్రో రైళ్లలో టికెట్ ధరలు అందుబాటులో ఉండాలని, పెంచితే ప్రయాణికుల సంఖ్య పడిపోతుందన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటోంది.

# హన్మకొండలో టాటూగ్యాంగ్ హల్‌చల్

### భారీ దోపిడీకి పక్కా స్కెచ్.. ఓ ఇంట్లో భారీ దోపిడీ

### సీసీ కెమెరాల ఆధారంగా పోలీసుల దర్యాప్తు



వరంగల్ : వరంగల్‌లో “టాటూ గ్యాంగ్”.. భారీ దోపిడీలకు పక్కా ప్లాన్‌తో రంగంలోకి దిగిన ఈ ముఠా టార్గెట్ చేసింది.. విశాలంగా ఉంటే ధనవంతుల ఇళ్లను టార్గెట్ చేసి లూటీలకు బరితెగిస్తోంది.. తాజాగా హనుమకొండ పరిధిలోని ఓ ఇంట్లో భారీదోపిడీకి ప్రయత్నం చేశారు.. అదృష్టవశాత్తు ఆ ఇంట్లో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.. సీసీ కెమెరా ఫుటేజ్ చూసి షేక్ అయిన పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.. హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యారణ్యపురిలో జరిగిన రాబరీ నగరమంతా ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది..సీసీ కెమెరా ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు ఒక్కసారిగా షాక్ అయ్యారు.. ఈ దోపిడికి పాల్పడిన ముఠా మామూలు దొంగలు కాదని కరడుగట్టిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా అని గుర్తించారు.. మొత్తం ఆరుగురు వ్యక్తులు ముసుగులు ధరించి దోపిడీలకు పాల్పడ్డారు.. వాళ్ళ ఒంటిపై ప్రతి ఒక్కరి ఎడమ చేతిపై పచ్చబొట్టు, చేతిలో మారణాయుధాలు కలిగి ఉండడం చూసి ఇదేదో డిఫరెంట్ డేంజర్ గ్యాంగ్‌గా భావిస్తున్నారు. విద్యారణ్యపురిలో దోపిడీకి పాల్పడిన ఈ ముఠా ఆ ఇంటి కిటికీ గ్రిల్స్ ధ్వంసంచేసి ఇంట్లోకి ప్రవేశించారు.. విలువైన వస్తువులు దొంగిలించారు.. సీసీ కెమెరాల్లో వాళ్ల దోపిడి దృశ్యాలు అంతా రికార్డయ్యాయి. అర్ధరాత్రి దోపిడికి పాల్పడిన ముఠా రెండున్నర గంటలపాటు ఆ ఇంట్లోనే గడిపినట్టుగా సీసీ కెమెరా ఫుటేజ్‌లో లభ్యమైన ఆధారాలను బట్టి పోలీసులు గుర్తించారు.. ఈ ముఠా ఇంట్లోకి ప్రవేశించిన సమయంలో ఆ ఇంట్లోని వారు గాఢ నిద్రలో ఉన్నారు. ఎవరు నిద్రలేచి ప్రతిఘటించకపోవడంతో అంతా ప్రాణాలతో బయటపడ్డారు.. లేకపోతే ఊహించిన విధంగా ప్రాణనష్టం జరిగి ఉండేదని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ దోపిడీ ఘటన జరిగి 24 గంటల వ్యవధిలో వాళ్ళు ఇంకా సిటీ దాటి వెళ్ళలేదని పోలీసు నిఘా వర్గాలు, టీమ్స్ గుర్తించాయి.. ఆరు ప్రత్యేక బృందాలతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.. ఈ ముఠా వరంగల్ సిటీ పరిసర ప్రాంతాల్లోనే ఎక్కడో తలదాచుకున్నారని.. కచ్చితంగా ఏదో ఒక దారుణానికి పాల్పడతారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఎలాంటి ఘటనలు జరగకుండా ముందుగా అప్రమత్తమైన పోలీసులు.. నగర పరిసరాలన్నీ జల్లెడ పడుతున్నారు.. టాటూ దొంగల గురించి ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు.. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.. ఈ దొంగల గురించి ఏమైనా సమాచారం ఉంటే.. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.

## ఆందోళనలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ నేత సర్వన్ సింగ్ పాంధర్

పటియాలా,మార్చి28(ఆర్ఎన్ఎ): రైతుల నిరసనల్లో జరిగిన నష్టానికి రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీకి చెందిన రైతు నేత సర్వన్ సింగ్ పాంధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులపట్ల కర్కశంగా వ్యవహరిస్తున్నదని పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. రైతుల డిమాండ్లను పరిష్కరించకపోగా.. నిరసనలు చేస్తున్న రైతుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్న సిఎం భగవంత్‌మాన్, ఆప్ ప్రభుత్వంపైనా ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేడు ఆయన ముక్తసర్ సాహిబ్ జైలు నుండి విడుదలయ్యాడు. రైతుల ఉద్యమాన్ని అణిచివేస్తున్న ఆప్ ప్రభుత్వ చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆయన జైలు నుంచి విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళలను అణచివేస్తోంది. దీనికి వ్యతిరేకమని రైతుల నిరసనలకు మద్దతిస్తామని ఆప్, సిఎం భగవంత్ మాన్ చెబుతున్నారు. వారి న్యాయమైన డిమాండ్ల కోసం నిరసనలు చేస్తున్న రైతులపై పంజాబ్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకుంటు–ంది? ప్రభుత్వ చర్యల వల్ల మా –టె–ంట్లు–, ట్రాక్టర్లు మొదలైన వాటికి నష్టం వాటిల్లింది. వీటికి నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలి. మా డిమాండ్లు నెరవేరే వరకు మా ఉద్యయమం కొనసాగుతుంది' అని ఆయన అన్నారు.

## యువకుడిని నరకిచంపిన యువతి తండ్రి

### ప్రేమ వ్యవహారంతోనే ఘటన

పెద్దపల్లి : పుట్టిన రోజే ఓ యువకుడిని యువతి తండ్రి గొడ్డలిలో అత్యంత దారుణంగా హత్య చేసిన సంఘటన జిల్లాలో కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన పూరేళ్ల సాయికుమార్ గౌడ్ (17) వేరే సామాజిక వర్గానికి చెందిన యువతి ప్రేమిస్తున్నాడు. ఈ క్రమంలో సాయి తన పుట్టినరోజు వేడుకలు చేసుకుంటుండగా అక్కడకు వచ్చిన యువతి తండ్రి సాయిపై గొడ్డలితో వేటు వేశాడు. మొదట సాయి మెడపై అమ్మాయి తండ్రి వేటు వేయగా.. తీవ్రంగా గాయపడిన యువకుడు అక్కడిని నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయినప్పటికీ అతడిని వదలలేదు. సాయి కుమార్‌ను కాపాడటానికి స్నేహితులు కూడా వెనకే పరిగెత్తారు. కానీ బొడ్రాయి దగ్గర మళ్లీ వరుసగా సాయిపై గొడ్డలి పోట్లు పడ్డాయి. దీంతో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. సాయిని నరికిన వెంటనే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## భద్రాచలం ప్రభుత్వా దవాఖాన వద్ద ఉద్రిక్తత


### భవనం కూలిన ఘటనలో న్యాయం చేయాలని ఆందోళన

భద్రాచలం : భవనం కుప్పకూలిన ఘటనలో శిథిలాల కిందపడి చనిపోయిన మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కుల సంఘాలు, వామపక్ష, కుల సంఘా నాయకులు, తాపీమేస్త్రి ఉపేందర్ బంధువులు ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబాలకు రూ.కోటి నష్ట పరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాతే మృతదేహాలకు పోస్టుమార్టం చేయాలని ప్రభుత్వ దవాఖాన మార్చురీ ఎదుట ధర్నాకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు హాస్పిటల్‌కు చేరుకున్నారు. వారికి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. శ్రీపతి సేవా ట్రస్టు పేరిట భద్రాచలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఆరు అంతస్థుల భవనం బుధవారం కూలిన ఘటన విషాదాన్ని మిగిల్చిన సంగతి తెలిసిందే. శిథిలాల కింద చిక్కుకుని తాపీమేస్త్రి ఉపేందర్, కార్మికుడు కామేశ్వర్‌రావు మృతిచెందారు. గురువారం శిథిలాల్లో చిక్కుకుపోయిన తాపీమేస్త్రి కామేశ్వర్‌రావును అధికారులు ప్రాణాలతో బయటకుతీశారు. కానీ అప్పటికే కాలు, చెయ్యి నుజ్జునుజ్జయి, తీవ్ర రక్తస్రావం జరిగిన కామేశ్వర్‌రావు దవాఖానకు తరలించిన వెంటనే ప్రాణాలు వదిలాడు. శు క్రవారం ఉదయం ఉపేందర్ మృతదేహాన్ని శిథిలాల కిందినుంచి రెస్క్యూ సిబ్బంది వెలికి తీసింది. పోస్టుమార్టం అనంతరం ఉపేందర్ డెడ్‌బాడీని ఆయన కుటుంబ సభ్యులకు అందజేయనున్నారు.

## మీనరాశిలోకి శనిదేవుడు..

### ఈ రెండు రాశుల వారికి ఇబ్బందులు తప్పవట..!

ఈ ఏడాది తొలి సంపూర్ణ సూర్యగ్రహణం ఈ నెల 29న ఏర్పడబోతున్నది. ఉగాది పండుగకు ముందు రోజున ఈ గ్రహణం ఆవిష్కృతం కానున్నది. అయితే, గ్రహణం కారణంతో పాటు శనిగ్రహం స్థానచలనం కారణంగా రెండు రాశుల వారికి ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలున్నాయని జ్యోతిష పండితులు పేర్కొంటున్నారు. ఆ రాశులు మేష, కుంభరాశులని తెలిపారు. శనగ్రహ సంచారం కారణంగా మేషరాశి వారికి గ్రహణం కారణంగా వ్యతిరేక ఫలితాలు వచ్చే అవకాశాలున్నాయి. ఈ రాశివానికి శని సాడేసతి కారణంగా జీవితంలో పెనుమార్పులు చోటు చేసుకునేందుకు ఆస్కారం ఉన్నది. ఏ పని చేపట్టినా కార్యరూపం దాల్చకుండా పెండింగ్‌లో పడే ప్రమాదం ఉంటుంది. అంతేకాకుండా ఆర్థికంగా ఇబ్బందులుపడే సూచనలుంటాయని జ్యోతిష పండితులు పేర్కొంటున్నారు. శనైశ్చరుడు దాదాపు ముప్పై సంవత్సరాల తర్వాత మీనరాశిలోకి ప్రవేశించబోతున్నాడు. దాంతో కుంభరాశిపై అశుభ దృష్టి పడుతుందని.. దాంతో పాటు గ్రహణం సైతం ప్రభావం చూపుతుందని పండితులు పేర్కొంటున్నారు. పని ప్రదేశాల్లో ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని.. జాగ్రత్తగా మసులుకోవాలని సూచిస్తున్నారు. శనైశ్చరుడు అశుభ దృష్టితో చూస్తే కెరియర్‌లో గ్రోత్ ఉండదు. ఏ పని చేసినా అందులో విజయం సాధించలేకపోతుంటారు. అప్పుల ఊభిలో చిక్కుకుపోతారు. కార్యాలయాలతో పాటు కుటుంబీకులతోనూ ఇబ్బందులు ఎదుర్కొంటారు. శని ప్రభావం నుంచి తప్పించుకునేందుకు ఆధ్యాత్మికత వైపు దృష్టి పెట్టాలని. శనివారం శని చాలీసా పఠించాలి. ముఖ్యంగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ద్వారా మంచి ఫలితాలుంటాయి. అలాగే, మంగళవారం రోజుల్లో ఆంజనేయస్వామిని దర్శించుకోవడం ఉత్తమం. వీలైతే హనుమాన్ చాలీసా పఠించాలి.



ఆధ్యాత్మికం

## డబల్ బెడ్ రూమ్ పనులు త్వరగా పూర్తిచెయ్యాలి

**- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



**పెద్దపల్లి ప్రతినిధి ((ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి, రాంపల్లి లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ రోడ్లు,తాగునీటివాటర్ ట్యాంకులు, మురికాలువలు ఇతరత్రా పనులు పూర్తి కవస్తున్నాయని ఇంకా ఏమైనా పెండింగ్ ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని గుత్తెదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సతీష్, టౌన్‌ప్లానింగ్‌అధికారివినయ్,వర్క్ఇన్స్పెక్టర్‌రాముడు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రాల శ్రీధర్ జన్మదిన వేడుకలు

**- హనుమాన్ దీక్షాపరులకు అన్నప్రసాద వితరణ**



**పెద్దపల్లి, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మంచిర్యాల జిల్లాకు చెందిన అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా పెద్దపల్లి రైల్వే స్టేషన్ రోడ్డులోని హనుమాన్ దేవాలయంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పోలుదాసరి వెంకటేష్,కీర్తి రాయగట్టు,మబ్బు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో 500 మందికి పైగా హనుమాన్ దీక్ష మాలదారులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రాల సురేష్, హనుమాన్ దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యుడు జీవన్ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గుర్రాల శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రశాంతమైన వాతావరణంలో రాబోయే పండుగలు జరుపుకోవాలి..

**- కుల మతాలకు అతీతంగా అన్నదమ్ముల లాగా మెదలాలి..**

**- జమ్మికుంట సిఐ వరగంటి రవి**



**జమ్మికుంట మార్చి 28 (ది క్రైమ్ న్యూస్):** భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వమని, దేశంలోని విభిన్న కులాలు, మతాలవారు రాబోయే పండుగలు అన్ని కుల మతాలకు అతీతంగా స్నేహపూర్వకమైన వాతావరణంలో జరుపుకోవాలని సిఐ వరగంటి రవి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో జరిగిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే ఉగాది, రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, పండుగలు ప్రజలంతా కలిసిమెలిసి జరుపుకోవాలని అన్నారు. జమ్మికుంట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు పండుగలను కుల మతాలకు అతీతంగా జరుపుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. గతంలో మాదిరిగానే కుల మతాలతో సంబంధం లేకుండా పండుగలు జరుపుకోవాలని అన్నారు. పండుగల సమయంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. పండుగల సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పలు ప్రాంతాలలో పోలీస్ పహారా కూడా ఉంటుందని అన్నారు. ప్రజలకు పోలీసు సహాయ సహకారాలు ఎప్పటికప్పుడు అందిస్తూనే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ వరగంటి రవి, పోలీస్ సిబ్బందితోపాటు హిందూ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎఫ్ ఐ పెద్దపల్లి నూతన జిల్లా కమిటీ

**- జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శనగర రజనీకాంత్, సహాయ కార్యదర్శి దామెర కిరణ్‌లు హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా నాలుగోవ మహాసభలలో చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు శనగరపు రజనీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయంబెర్స్మెంట్ విడుదల చేయకపోవడం ద్వారా పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారు, కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, పేద మధ్యతరగతి విద్యార్థులు వారికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది. దానిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది కావున భోజన పథకాన్ని జూనియర్ కళాశాలలో అందించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేట్ కళాశాలలో ఫీజుల దోపిడీ అధికంగా వసూలు చేస్తూ విద్యా వ్యాపారంగా చేస్తున్న కార్పొరేట్ కళాశాల పైన చర్యలు తీసుకొని ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. పెద్దపల్లి జిల్లాలో హాస్టల్స్ అద్దె భవనాల్లో నడుస్తున్నాయి విద్యార్థులు సౌకర్యవంతం లేని హాస్టల్ గదులలో చదువుని అభ్యసిస్తున్నారు, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించి సొంత భవనాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ ఎఫ్ ఐ నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు ఎస్ ఎఫ్ ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఆర్ల సందీప్,ప్రధాన కార్యదర్శిగా జిల్లాల ప్రశాంత్, ఎంపికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులు బందెల రాజ్ కుమార్, సహాయ కార్యదర్శులు మామిడిపెల్లి అరవింద్, కమిటీ సభ్యులుగా ఆదిత్య,రాజు ,మణిరత్నం, అభిరామ్, శివ లను ఎన్నుకోవడం జరిగింది.

# పదవీ విరమణ ఉద్యోగానికే వ్యక్తిత్వానికి కాదు

**◆ శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి - ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘన సన్మానం**

**◆ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** పోలీసు శాఖలో పదవీ విరమణ ఉద్యోగానికే వ్యక్తిత్వానికి కాదని, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించిన పోలీసు అధికారులు ఎస్ఐ సిహెచ్.చక్రపాణి, ఎఎస్ఐ రవీందర్ రావు, జి.రవీందర్ కుమార్, ఎఆర్ ఎస్ఐలు కె.రాజయ్య, అహ్మద్ అలీ బేగ్, హెడ్ కానిస్టేబుల్ ఎ.రమేష్‌లకు శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి, ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొవడంతోపాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించిన వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ, వ్యాయామాన్ని కొనసాగించడంతోపాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని, శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఓ శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, సూపరింటెండెంట్స్ మనోజ్ కుమార్, సంధ్య, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం తదితరులున్నారు.

## పరువు హత్య కేసులో కీలక పరిణామం.. పోలీసుల అదుపులో నిందితుడు



**సుల్తానాబాద్, మార్చి 28( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల పరిధిలోని ముప్పిరితోట గ్రామంలో తన కూతురిని ప్రేమించాడని.. ఓ యువకుడిని, యువతి తండ్రి వేటాడి.. వెంటాడి గొడ్డలితో అతి కిరాతకంగా హతమార్చాడు. ఈ దాడిలో ఆ యువకుడు స్పాట్లోనే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గ్రామానికి చేరుకున్న డీఎస్పీ, సిబ్బంది అక్కడ పరిస్థితిని సమీక్షించారు. అనంతరం నిందితుడిని ఆచూకీ కనిపెట్టేందుకు రెండు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేశారు. ఈ మేరకు యువతి తండ్రి సదయ్యను పోలీసులు చీమలపేట వద్ద అదుపులోకి తీసుకున్నారు. అయితే, యువకుడిపై అతడు ఒక్కడే దాడికి చేశాడా.. లేక ఇతరుల ప్రమేయం ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు నిందితుడు సదయ్యను విచారిస్తున్నారు. అసలు ఏం జరిగిందంటే.., ముప్పిరితోట గ్రామానికిచెందిన పూరెల్ల సాయికుమార్ (17) అదే గ్రామానికి చెందిన ఓ యువతికి మధ్య స్నేహం కుదిరింది. ఆ స్నేహం కాస్త కొన్నాళ్లకు ప్రేమగా మారింది. అయితే, విషయం కాస్త తండ్రి సదయ్యకు తెలియడంతో.. సాయి కుమార్ మాట్లాడొద్దంటూ తన కూతురికి వార్నింగ్ ఇచ్చాడు. తండ్రి మాటను పట్టించుకోని ఇద్దరు నిత్యం ఫోన్లో, బయట కలుస్తూ మాట్లాడు కుంటున్నారు. దీంతో కోపోద్రిక్తుడైన సదయ్య, సాయికుమార్ను అంతమొందించాలని అనుకున్నాడు. గురువారం రాత్రి గ్రామ శివారులో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద సాయికుమార్ తన జన్మదిన వేడుకలను జరుపుకుంటుండగా.. అక్కడి వెళ్లిన సదయ్య, గొడ్డలితో సాయికుమార్ పై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. దీంతో తీవ్ర గాయలైన అతడిని తోటి స్నేహితులు సుల్తానాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ సాయి కుమార్ ప్రాణాలు విడిచాడు.

# బీటెక్ ఫలితాలలో ట్రినిటీ ప్రభంజనం

**● జెఎన్టియు యూనివర్సిటీ స్థాయిలో మొదటి స్థానం ● కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి డైరెక్టర్ అశోక్ కుమార్**




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని స్థానిక ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో,జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం విడుదల చేసిన బీటెక్ మొదటి సంవత్సరం ఫలితాలలో ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల పెద్దపల్లి ప్రభంజనం సృష్టించింది, విద్యార్థులు రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకులు సాధించి మరోసారి పెద్దపల్లి ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో నిలపడం జరిగింది,మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో పెద్దపెల్లిలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ అండ్ మెషిన్ లెర్నింగ్ మరియు సిఎస్ఎం చెందిన విద్యార్థులు రాథోడ్ సుప్రియ 9.7 , దాడి నికిత 9.6 ,గుండా వరుణ 9.5,నామిని శివాని 9.5 మరియు సిఎస్ఎం చెందిన విద్యార్థి చింత అశ్విత 9.5 , ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కి చెందిన భూమల లత 9.1,సమీరా సోనహార 9.0 , కంప్యూటర్ సైన్స్ చెందిన రోమైసా 9.2 ఎస్ జి పి ఏ, సాధించిన మరెందరో విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో ప్రభంజనం సృష్టించారు అంతేకాకుండా ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఉత్తమ పర్సంటేజ్ 70% సాధించడం గర్వకారణం ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుష్పగుతం అందజేసి వారిని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ యొక్క కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉన్నతమైన విద్యని తమ యొక్క అనుభవం మరియు నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయుల చే బోధించడం ద్వారా విద్యార్థులు ప్రతిరోజు జరుగుతున్న పాఠాలను క్షుణ్ణంగా నేర్చుకోవడంతోపాటు ప్రతిరోజు విద్యార్థులకు డైలీ టెస్ట్ నిర్వహిస్తూ వారు ఉత్తమ ఫలితాలు సాధించడం కొరకు కార్యచరణ చేసి దాని ఆచరించడం ద్వారా ఈరోజు రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్పులు సాధించడం హర్షించదగ్గ విషయమని అంతేకాకుండా తమ యొక్క కళాశాలలో చదువుతున్న మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 70% పైన ఉత్తీర్ణత సాధించడం తమ యొక్క విజయం గా భావిస్తూ ఈ యొక్క ఘనతను మరియు ఉత్తమ ర్యాంకులను పెద్దపల్లి ప్రాంత తల్లిదండ్రులు గమనించవలసిందిగా ఈ సందర్భంగా కోరారు. తమ యొక్క ఇటీవల అటానమస్ స్టాటస్ పొంది ఎంబీఏ మరియు నాక్ అక్రిడేషన్ పొందడం జరిగిందని తమ యొక్క పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలను ఆదరించవలసిందిగా మరియు చేయవలసిందిగా ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేషన్, ఎవో సురేష్, హెచ్ ఓ డి పద్మిని,కొప్పుల శ్రీనివాస్, మహేందర్, కిషన్ , రామ్మూర్తి, వెంకటస్వామి, అనిత, రాజి రెడ్డి, చొప్పరి వంశీ చందు,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లింగారెడ్డిని సన్మానించిన న్యాయవాదులు



**ధర్మపురి, మార్చి 28, (ది క్రైమ్ న్యూస్):** బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లింగారెడ్డిని ధర్మపురి కోర్ట్ న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. నంది మేడారం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది గడ్డం లింగారెడ్డి నూతనంగా గురువారం ఎన్నికై ధర్మపురి కోర్టు కి శు క్రవారం వచ్చిన సంధర్భంగా ధర్మపురి బార్ అసోసియేషన్ న్యాయవాదులు శ్రీ లక్ష్మి నరసింహా స్వామి చిత్ర పటం ప్రసాదం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రౌతు రాజేష్, అలుక వినోద్, బందేల రమేష్, మామిడాల శ్రీకాంత్, గూడ జితేందర్ రెడ్డి, జాజాల రమేష్, బత్తిని ఇంద్రకరణ్, కస్తూరి శరత్, సుంకె రాజు, కలమడుగు కీర్తి, పుల్లూరి సాయి శ్రీ రమ్య, ప్రవలిక అడ్వకేట్ క్లర్క్ రాజారపు నాగేందర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గార్ల మోహన్ పరామర్శ



**కమాన్పూర్ (ది క్రైమ్ న్యూస్):** శుక్రవారం రోజున కుటుంబ సభ్యులు రాజేశ్వరి దశదినకర్మ కార్యక్రమాలు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని వారికి పుష్ప గుచ్చాలతో చిత్రపటానికి వేసిప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మాజీ కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు బొంపల్లి రాజయ్యఎస్సి సెల్ అధ్యక్షుడు కుక్క రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ కుమార్ పాడేపు రాజేశం మల్యాల మల్లేష్ బొంపల్లి మల్లేష్ దాసరి గట్టయ్య రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా పోలోజు శ్రీనివాస్ నియామకం



**ఎండపల్లి, మార్చి 28(ది క్రైమ్ న్యూస్ ):** జాతీయ బి సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య సూచనల మేరకు, రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేశం ఆదేశాల ప్రకారంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన పోలోజు శ్రీనివాస్ ను నియమిస్తూ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ నియామక ఉత్తర్వులు శుక్రవారం అందజేశారు. విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన పోలోజు శ్రీనివాస్ వివిధ సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములైనందున, బీసీలను చైతన్య పరుస్తు, వివిధ బీసీ ఉద్యమాల్లో పాల్గొన్నందుకుగాను పోలోజు శ్రీనివాస్ ను ఎండపల్లి మండల అధ్యక్షునిగా నియమించినట్లు ముసిపట్ల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలోజు శ్రీనివాస్ మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి నా నియమకానికి సహకరించిన ముసిపట్ల లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపుతూ, ఎండపల్లి మండలంలో ని అన్ని బీసీ కులాలను కలుపుకొని సామాజిక వర్గాన్ని చైతన్యవంతులను తెలియటకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## హోరహోరీగా వరసంతా వేలంపాట



**ఎండపల్లి, మార్చి28(ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామ వరసంతా వేలంపాట శుక్రవారం హోరహోరీగా కొనసాగింది. జిల్లా పంచాయతీ అధికారి మధన్ మోహన్,ఎంపీడిఓ శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ ఉప్పరపల్లి నరేష్ కుమార్ సమక్షంలో 2025-26 సంవత్సరానికి గాను వరసంతా వేలంపాట నిర్వహించగా 13మంది రూ.1,50,000/- రూపాయలు డిపాజిట్ కట్టి పాటలో పాల్గొన్నారు. కాగా అత్యధికంగా వేలంపాడి సంగ రాములు రూ. 35,11,000/- పాడి వేలం దక్కించుకున్నట్లు పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగ రమేష్, గాజుల మల్లేశం, సోమిశెట్టి రమేష్, మాచర్ల రమేష్, మాచర్ల మహేష్, గాజుల విజయ్, గాజుల లక్ష్మణ్, గోపనవేని గంగచలం గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి బిజెపి గేరు మార్చిం(ది )దా?

- సిట్టింగ్ ఎమ్మెల్యే పై తీవ్ర ఆరోపణలు
- తలా ఒక అంశంపై ఎదురుదాడి
- జూలు విదిల్చిన జిల్లా నాయకులు
- పోటా పోటీగా ప్రెస్ మీట్‌లు
- క్రమంగా పెరుగుతున్న బిజెపి గ్రాఫ్
- పెద్దపల్లి బిజెపి కార్యకలాపాలపై స్పెషల్ ఫోకస్



**పెద్దపల్లి బ్యూరో.(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి బిజెపిలో కథనోత్సాహం స్పష్టంగా కనబడుతున్నది. సిట్టింగ్ ఎమ్మెల్యే పై వీరు విరుచుకుపడుతున్న తీరే అందుకు నిదర్శనం. పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డి రైతాంగ సమస్యలను లేవనెత్తుతూ ఒకవైపు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టేముక్కుల సురేష్ రెడ్డి అధికార పార్టీ అండదండలతో సాగుతున్న అక్రమ మట్టి దందాలపై మరోవైపు, జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి కార్యకర్తలను సమయత్త పరుస్తూ ఇంకోవైపు దూసుకొస్తూ అధికార కాంగ్రెస్ పార్టీని, సెట్టింగ్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ను చెడుగుడు ఆడుకుంటున్నారు. ఇన్నాళ్లు నిశ్శబ్దంగా ఉన్న క్యాడర్లో జోష్ నింపడానికి ఆ మాత్రం పవర్ ( పాలిటిక్స్) పంచులు అవసరమే. పైగా మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు చోట్ల విజయం సాధించిన బిజెపి అదే ఊపులో కార్యకర్తలను కిందిస్థాయి నాయకులను ఉత్సాహపరచడానికి కచ్చితంగా చేయాల్సిన పనులనే ఇప్పుడు వీళ్లు మొదలు పెట్టుకున్నట్టు కనబడుతున్నది. 1999 నాటి పూర్వవైభవం పార్టీకి రావాలంటే ఇప్పుడు అధికార పార్టీకి జిల్లా నాయకులు ఇస్తున్న డోసు ఏమాత్రం సరిపోదు అన్నది అక్షర సత్యం . అంటే ఇప్పుడు వీళ్లు చూపిస్తున్న స్పీడుకు పదింతలు వేగం పెంచాల్సిన అవసరం ఉన్నది. దాదాపు 20 ఏళ్లు అధికారానికి దూరమైనా కూడా చెక్కు చెదరని కార్యకర్తల బలమే బిజెపికి కలిసి వస్తున్న అంశం. పార్టీని విడిచిపెట్టి పోకుండా ఉన్న అభిమానులకు కాస్త సహకరిస్తూ.. .. ఉత్సాహపరుస్తూ... చేయూత నందిస్తే వాళ్ళు వాళ్ల సత్తాను రానున్న స్థానిక ఎన్నికల్లో చూపడం మాత్రం ఖాయం. జిల్లాకు చెందిన ఈ ముగ్గురు అగ్ర నాయకులు ఆ ఎజెండాతోనే బయలుదేరినట్టు అర్థం అవుతున్నది. **రైతాంగ సమస్యలపై గుజ్జుల** అసెంబ్లీలో రుణమాఫీ పై తొడలు కొట్టిన స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావుకు, మాజీ శాసనసభ్యుడు బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి గట్టి సవాలే విసరాడు. ఎమ్మెల్యే సొంత ఊరిలో రుణమాఫీ ఎంతమందికి అయ్యిందో మీ ఊరిలోనే చర్చకు సిద్ధమా? అంటూ సవాలు విసరడం బిజెపి క్యాడర్లో బూస్ట్ ఇచ్చినట్టు అయింది. అకాల వర్షాలకు నష్టపోయిన రైతుల సమస్యను, ఇంతవరకు రాని రైతు భరోసాను గుజ్జుల లేవనెత్తడం పార్టీ రానున్న రోజుల్లో బలోపేతానికి సూచికలే. రుణమాఫీ ఎక్కడ అయ్యింది.? మీ ఊరిలో చర్చకు సిద్ధమా? అంటూ ప్రెస్ మీట్ నిర్వహించిన గుజ్జుల రామకృష్ణారెడ్డి ) **అక్రమ మట్టి తవ్వకాలపై గొట్టే ముక్కుల** నియోజకవర్గంలో ఇటుక బట్టీల యజమానులు అనుమతులకు మించి 2 కోట్ల విలువైన మట్టిని అక్రమంగా తరలించడాన్ని సాక్షాధారాలతో సహా చూపెడుతూ... ఎమ్మెల్యే అండదండలతో సాగుతున్న ఈ అక్రమ దందాపై రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు గొట్టే ముక్కుల సురేష్ రెడ్డి విరుచుకు పడుతున్నారు. నిరోధించాల్సిన అధికారులు పార్టీ కార్యకర్తల్లాగా అక్రమ దందాకు సహకరిస్తున్నారు అంటూ ఆడియో టేపులను మీడియా ద్వారా ప్రజలకు వినిపిస్తున్నాడు. సరియైన న్యాయం జరగకపోతే న్యాయస్థానాల ద్వారా పోరాటాలకు సిద్ధం అంటూ సంకేతాలు ఇవ్వడం బిజెపి బలోపేతానికి మరో కారణం. ( నియోజకవర్గంలో యదేచ్చగా జరుగుతున్న అక్రమ మట్టి దందాలపై సాక్షాధారాలను ప్రెస్ మీట్ ద్వారా చూపిస్తున్న గొట్టేముక్కుల సురేష్ రెడ్డి ) కార్యకర్తలను సమాయత్త పరుస్తూ జిల్లా అధ్యక్షుడు ఇన్నేళ్లుగా సరైన నాయకత్వం లేక కార్యకర్తలకు అండగా ఉండే నాయకుడు అందుబాటులో లేకపోవడంతో నిరుత్సాహానికి గురైన కార్యకర్తలను అందరినీ కలుస్తూ... అసంతృప్తులను మెల్లమెల్లగా తన దారికి తెచ్చుకుంటూ చాప కింద నీరు లాగా కార్యకర్తల బలాన్ని పెంచుకుంటూ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి అహర్నిశలు పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ బలోపేతానికి కారకుడు అవుతున్నాడు. ఇలా జిల్లా బిజెపికి చెందిన ముగ్గురు అగ్ర నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీ పై ముప్పేట దాడికి



సిద్ధమయ్యారు. సిట్టింగ్ ఎమ్మెల్యేను అష్టదిగ్బంధనం చేస్తూ రానున్న స్థానిక సమరంతో పాటు రాబోయే అసెంబ్లీ ఎన్నికల వరకు బిజెపిని పటిష్టంగా నిలపడానికి సిద్ధమవుతున్నారు. ఏది ఏమైనా ఇన్నాళ్లు నత్తకు నడక నేర్పిన బిజెపి.. టాప్ గేర్‌లో దూసుకు రావడం ఖాయం అంటూ సంబరపడు తున్నారు. పార్టీ అభిమానులు.

## రాబోయే పండుగలు అన్ని స్నేహపూరితమైన వాతావరణంలో జరుపుకోవాలి..

- మనమంతా భిన్నత్వంలో ఏకత్వం చాటాలి
- హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి

**హుజురాబాద్ మార్చి 28 (ది క్రైమ్ న్యూస్):** భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వమని, దేశంలోని విభిన్న కులాలు, మతాలవారు రాబోయే పండుగలు అన్ని కుల మతాలకు అతీతంగా స్నేహపూర్వకమైన వాతావరణంలో జరుపుకోవాలని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో జరిగిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే ఉగాది, రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, పండుగలు ప్రజలంతా కలిసిమెలిసి జరుపుకోవాలని అన్నారు. హుజరాబాద్ డివిజన్ లో ప్రజలు పండుగలను కుల మతాలకు అతీతంగా జరుపుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. గతంలో మాదిరిగానే కుల మతాలతో సంబంధం లేకుండా పండుగలు జరుపుకోవాలని అన్నారు. పండుగల సమయంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసు కుంటామని అన్నారు. పండుగల సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పలు ప్రాంతాలలో పోలీస్ పహారా కూడా ఉంటుందని అన్నారు. ప్రజలకు పోలీసు సహాయ సహకారాలు ఎప్పటికప్పుడు అందిస్తూనే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్, ఎస్సై యూనిస్ అహ్మద్ అలీ, పీస్ కమిటీ సభ్యులతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు అందించాలి

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- లా ఎన్ ఫోర్స్ మెంట్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ







**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ జాబితా సవరణ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు, జే. అరుణ శ్రీ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కంటే నిర్వహించిన ఎన్నికల కంటే మెరుగ్గా రాబోయే రోజుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు, అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాల పట్ల ప్రతి ఒక్క సిబ్బంది అవగాహన కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ పాత్ర పట్ల , విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య, సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా ఘనంగా ఉగాది పండుగ వేడుకలు



**భూపాలపల్లి/కాటారం/మార్చి - 28:(ది క్రైమ్ న్యూస్):** కాటారం రెవెన్యూ సబ్ డివిజనల్ కేంద్రంలోని అయ్యప్ప వాడలో శుక్రవారం మహిళలు అందరూ కలిసి ముందస్తుగా ఉగాది పండుగ వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు. పడకంటి అంజలి ఇంటి వద్ద నుండి శ్రీ హర్షిత డిగ్రీ కాలేజ్ వరకు వెళ్లి కాలేజీలో షడ్రుచులలో కూడిన ఉగాది పచ్చడిని తయారు చేసి మహిళలంతా భక్తి శ్రద్ధలతో పాటలు పాడి, పూజలు నిర్వహించి అనంతరం ఉగాది పచ్చడి మరియు భక్ష్యాలను అందరూ స్వీకరించినారు. మరియు అందరికీ పంచారు. ఒకరికి ఒకరు ఉగాది శుభకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన పడకంటి అంజలికి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పగుడి అమ్మగారు దండూరి పద్మ, రామగిరి శ్రీదేవి, లక్కాకుల మాధవి, కుంభం రాజేశ్వరి, పడకంటి అంజలి, కవ్వాల కళ, మొగిలి స్వప్న, సాంబ్రాతి స్వప్న, కలికోట కల్పన, నడిపెల్లి సంధ్య, అయించ లహరి, భీమారపు పద్మ, దారం జ్యోతి, కముటాల రాధ, అందె సంధ్య, సంతోషం సంధ్య, తాటి విజయ, శనిగరం సుజాత, మద్ది సుజాత, మద్ది నీరజ, బీరెల్లి పావని మొదలగు వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి కార్యక్రమానికి సహకరించిన మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీను గారికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ కార్యక్రమ నిర్వాహకులు పడకంటి అంజలి కృతజ్ఞతలు తెలిపారు.

## కమాన్పూర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మణులుకు సన్మానం



**కమాన్పూర్ (ది క్రైమ్ న్యూస్):** బిట్ బిట్ అకాడమీ వారు ఉగాది పురస్కారాలు 2024 రత్న అవార్డు గుర్రం లక్ష్మీ మల్ల గారికి ఇచ్చి సన్మానించిన సందర్భంగా కమాన్పూర్ మండలం మాజీ పిఎసిఎస్ చైర్మన్ సుతారి రాజేందర్ గుంపుల భాస్కర్ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ అనిల్ గౌడ్, నీలం శ్రీనివాస్, ఎలబోయినరామ్మూర్తి, కోట రాజ్ కుమార్ ఉన్నారు

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ సభ్యులు, పౌరులు పెద్దపల్లి ఫారాన్ మసీద్ వద్ద వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం సమాజపు హక్కులను హననం చేస్తుందని నిరసనకారులు ఆరోపించారు. జాంగాన్ జిల్లా అధ్యక్షుడు ఖాలీద్ సయీద్ ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ చట్ట సవరణ ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సవరణలు వక్ఫ్ సంపత్తుల నిర్వహణలోఅనవసరమైనప్రభుత్వజోక్యానికి దారితీస్తాయన్నారు. ముస్లిం సమాజం కోసం సామాజిక-ఆర్థిక సంక్షేమానికి ఈ వక్ఫ్ సంస్థలు కీలకమైనవని గుర్తు చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు ప్రాథమికంగా ఉన్న మతపరమైన, రాజ్యాంగబద్ధమైన హక్కులపై దాడి చేయడమేనని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ప్రభుత్వం వెనక్కు తీసుకునే వరకు శాంతియుత నిరసనలను కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు తబ్రేజ్ ఖాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులను తన నియంత్రణలోకి తీసుకోవాలనే కుట్రలుపన్నుతోందనిఇదిన్యాయసమ్మతంకాదన్నారు. వక్ఫ్ఆస్తులు ముస్లింసమాజం సంక్షేమం కోసం మాత్రమేఉపయోగించబడాలని, ప్రభుత్వ ప్రయోజనాల కోసం కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ బిల్లుకు వ్యతిరేకంగా అవగాహన పెంచుకుని, నిరసనను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి యూనిట్ అధ్యక్షుడు ఎంఎహెచ్ జావీద్ నేతృత్వంలో జెఐహెచ్ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలకు ఆహ్వానం



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** రెడ్డి బాంధవుల ఐక్యతను ప్రతిబింబించేందుకు గోదావరి ఖని రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 30-3-2025 ఆదివారం రోజున సాయంత్రం 5 గంటలకు శారదా నగర్ లోని మన రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో శ్రీ విశ్వావసు నామ ఉగాది ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని మన రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులందరి నిర్ణయం మేరకు ఉగాది ఉత్సవాలు జరుపుతున్నాం. కావున ఈ వేడుకకు రెడ్డి బాంధవులందరు కుటుంబ సమేతంగా అదిక సంఖ్యలో పాల్గొని మన రెడ్డి భవనంలో నిర్వహించే ఉగాది పంచాంగ శ్రవణం ఆలకించి, సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి అనంతరం విందు భోజనం ఆరగించి ఈ మనందరి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని హృదయ పూర్వకంగా స్వాగతిస్తూ మనసారా కోరుకుంటున్నాము.

## సీతారాముల ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాతో ఉండాలి

- చిరుతల రామాయణం పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొని పాత్రధారులకు సన్మానం చేసిన బిజెపి రాష్ట్ర యువ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మండలంలోని హన్మంతునిపేట గ్రామంలో చిరుతల రామాయణం పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర యువ నాయకులు, ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు ఏగోలపు సదయ్య గౌడ్ పాత్రధారులకు సన్మానం చేసి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సీతారాముల ఆశీస్సులతో సుఖ సంతోషాతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు తాళ్ళపెల్లి రాజేశం గౌడ్,పూదరి శ్రీనివాస్ గౌడ్, బయ్య కొమురయ్య, కారుపాకల కనకయ్య, కందుల శ్రీనివాస్, కుడిక్యాల రమేష్,మ్యాకల తిరుపతి యాదవ్,పడాలశ్రీనివాస్ గౌడ్ మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రీన్ బడ్జెట్ నిదుల ద్వారా పార్కులు

- పట్టణ ప్రకృతి వనాల పునరుద్ధరణ
- జిల్లా అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ

**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** నగరంలోని పార్కులు, పట్టణ ప్రకృతి వనాలలో పచ్చదనం పునరుద్దరించడానికి చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రామగుండం నగరంలోని ఇందిరమ్మ కాలనీ , దుర్గా నగర్ , గౌతమి నగర్ లలోని పార్కులు , పట్టణ ప్రకృతి వనాలు , మియావాకి ఉద్యానవనాన్ని పరిశీలించారు. రామగుండం నగర పాలక సంస్థ గ్రీన్ బడ్జెట్ నిధులను సద్వినియోగం చేసుకొని నగరంలో పచ్చదనం పెంపొందించడానికి , పార్కుల నిర్వహణ పనులు అప్పగించడానికి త్వరితగతిన అంచనాలు రూపొందించి సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే నగరంలో నల్లాల ద్వారా రక్షిత మంచి నీరు ప్రతిరోజూ సరఫరా చేసే ప్రయత్నాల్లో భాగంగా భీముని పట్నం , ఎన్ టీ పి సి ప్రాంతంలో జరుగుతున్న ట్రయల్ రన్ పరిశీలించారు. భీముని పట్నం తో పాటు హెలిపాడ్ ట్యాంక్, న్యూ మారెడుపాక, ఎల్కలపల్లి గేట్ ట్యాంక్ ల పరిధిలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు అదనపు కలెక్టర్ కు తెలిపారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డి ఇ షాభాజ్, ఎ ఇ తేజస్విని తదితరులు ఉన్నారు.



## అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ...





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి28(ది క్రైమ్ న్యూస్):** అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, శుక్రవారం గూడూరు మండలంలోని దామరవంచ గ్రామం లోని తెలంగాణ గిరిజన ట్రైబల్ వెల్ఫ ర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాయ్స్ వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా డైట్ మెనూ పాటించాలని, షెడ్యూల్ ప్రకారం పిల్లలకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, రాత్రి సమయాలలో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత ఎండాకాలం దృశ్య కావాల్సిన సౌకర్యాలు కల్పించాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అన్నారు, వసతి గృహంలో ఏమైనా మైనర్ రిపేర్ ఉంటే వెంటనే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట కాలేజీ ప్రిన్సిపల్ హేమంత్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ విస్తరణ అధికారి సంబంధిత సిబ్బంది ఉన్నారు.

### మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని

## స్వామి వారికి ప్రత్యేక పూజలు



**ధర్మపురి, మార్చి 28, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు అనుబంధ దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానములో మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం రుద్ర నమకం చమకం, మన్య సూక్తం, లక్ష్మీ సూక్తం పురుష సూక్తం తో మహా లింగార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడిందని ఇఓ శ్రీనివాస్ తెలిపారు. తదనంతరం హారతి మంత్రపుష్పం తీర్థం ప్రసాదం వితరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్ ధర్మకర్తలు స్థంభంకాడి గణేష్, ఒజ్జల సౌజన్య, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, స్థానిక వేదపండితులు పణతుల వెంకటరమణ శర్మ, మధు శంకర్ శర్మ, పెండ్యాల చంద్రశేఖర శర్మ, కాసర్ల వంశీ, పెండ్యాల రాజేష్ శర్మ, కొరిడె శంకర్ శర్మ, అర్చకులు విశ్వనాథ శర్మ, బొజ్జ సంపత్ కుమార్, రాజగోపాల్ శర్మ, సాయికుమార్ మరియు సిబ్బంది అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇఫ్తార్ విందు...





**జమ్మికుంట మార్చి 28 (ది క్రైమ్ న్యూస్):** మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ దేశిని కోటి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథి హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు హాజరయ్యారు. ముస్లింలకు పరమ పవిత్రమైన రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కఠిన ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులో భాగంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఇఫ్తార్ విందును స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ మాట్లాడుతూ హిందూ ముస్లిం తేడా లేకుండా మతసామరస్యాన్ని చాటుతూ ఒకరి పండుగలకు ఒకరు హాజరవుతూ మనమంతా ఒక్కటే అన్న భావంతో పండుగలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ముస్లిం పెద్దలు కొత్తపల్లి పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, బొంగుని వీరన్న, సజ్జు, సాయి రవి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

**ధర్మారం,మార్చి, 28 (ది క్రైమ్ న్యూస్ ):** ప్రభుత్వ భూముల పరిరక్షణ లో భాగంగా ధర్మారం మండల కేంద్రము లో 335, 357, 476 సర్వే నెంబర్లలో గల అన్యాక్రాంతం కు గురి అయిన ప్రభుత్వ భూములను గుర్తించి నాలుగు చోట్ల హెచ్చరిక బోర్డ్ లు ఏర్పాటు చేసినట్టు మండల రెవెన్యూ అధికారులు తాసిల్దార్ ఎం.డి వకీల్ తెలిపారు. ఆక్రమణకు గురైన మొత్తం విస్తీర్ణం 2 ఎకరాల 5 గుంటలు రెవెన్యూ అదీనం లోకి తీసుకోవటం జరిగిందని ఇక నుండి ఎవరైనా భూ ఆక్రమణ చేయాలని చూస్తే చట్టపరంగా తగు చర్యలు ఉంటాయని తెలిపారు.



# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

### • మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శుక్రవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం, ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి, ఉపవాస దీక్ష ను దాసరి మనోహర్ రెడ్డి విరమింప చేశారు. అనంతరం సామూహిక ప్రార్థనలు జరిగాయి. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. 30 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఇస్తున్నామన్నారు. ఈనాటి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పెద్ద మజీద్ ఇమామ్ సాబ్ మౌలానా అజీ మొద్దీన్ తో పాటు పలువురు ఇమామ్ లు ఇట్టి ఇఫ్తార్ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్ద మజీద్ ఇమామ్ గారికి దాసరి మనోహర్ రెడ్డి సన్మానం చేశారు. ఈ ఇఫ్తార్ కార్యక్రమానికి ముస్లిం మత పెద్దలు హమీద్, జామా మజీద్ సెక్రటరీ ఆరీఫ్, మాజీ ఏసిపి హబీబ్ ఖాన్, జమేతే ఇస్లాం అధ్యక్షులు జావేద్, దారుల్ కైర్ అధ్యక్షులు సయిాద్, లతీఫ్ అహ్మద్, రాయల్ రహీం, ఖలీల్, మతిన్, బది యొద్దీన్, ఆసిఫ్, రజాక్, మహమూద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు. ఎంబి గార్డెన్ లో ముస్లిం సోదరులకు, పక్కనే ఉన్న డీసెంట్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం సోదరీమణులకు దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తా విందులో పెద్ద ఎత్తున పట్టణంలోని మైనార్టీ సోదరులు, సోదరీమణులు మరియు వివిధ మసీదుల మౌల్ సాబ్ సయ్యద్ మొబినొద్దీన్, జావిద్, ఉప్పు రాజ్ కుమార్, ఖదీర్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్, మహమ్మద్ రఫీయొద్దీన్ (రఫ్) , మొకీం, ఆదిల్ ఖాన్, తౌఫిక్, రిజ్వాన్, జహీర్, జుబేర్, రఫీ ఉల్లా ఖాన్, ముభాషీర్, అథిక్, మునీర్, అఫ్జల్ బాబా, మొకీం, సయ్యద్ యజాజ్, డాక్టర్ అజీజ్, ఫహీం, వెన్నమ్ రవీందర్, ఖాదర్, సల్లు తదితరులు కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బండారి శ్రీనివాస్, లైసెట్టి బిక్షపతి, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, వైద శ్రీనివాస్, పల్లె మధు, బొడ్డుపల్లి రమేష్, ముత్యాల లక్ష్మణ్, గుర్రం అనిల్ కుమార్, గొట్టెముక్కుల శ్రీనివాస్, బొడ్డుపల్లి రామ్మూర్తి, రామగిరి చంద్ర మౌళి లతో పలువురు బిఆర్ఎస్ నాయకులతో పాటు పట్టణంలోని ముస్లిం సోదరులు, సోదరీమణులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

# రైతు సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

### • కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి - సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు

### • రైతు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పంజాబ్ రాష్ట్రంలో రైతు సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం ముందు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు మెమోరెండం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కార్ ఇప్పటికైనా రైతులకు దాకలుపడ్డ హామీలను అమలు చేయాలనీ అన్నారు. పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నిర్భందించిన రైతు సంఘాల నాయకులను, రైతులను భేషరుతుగా విడుదల చేయాలన్నారు. కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే చట్టాలను తక్షణమే రద్దు చేయాలన్నారు. గోడౌన్‌లు, మార్కెట్‌లు ప్రయివేట్ సంస్థలకు అప్పజెప్పడం అంటేనే రైతంగాన్ని మోసం చేయడమేనని అన్నారు. ఎం ఎస్ పి కి చట్టభద్దత కల్పించాలని, వ్యవసాయ రంగం అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని, వ్యవసాయ పరిశోధన శాలలను పెంచాలని అన్నారు. రైతంగాన్ని మోసం చేసే కల్తీ విత్తనాల, పురుగుల మందుల సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, ఏఐయు కేఎస్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి వెంకన్న, రైతు సామస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, ఏ ఐ కె ఎమ్ ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎల్. బీమన్నా, జిల్లా అధ్యక్షులు మెర్గు చంద్రయ్య, రైతు సంఘం జిల్లా కన్వీనర్ తాంద్ర సదానందం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె. విశ్వనాథ్, సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, ఏఐఎఫ్ టి యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రత్నకుమార్, జిల్లా కార్యదర్శి కొల్లూరి మల్లేష్, మాస్ లైన్ జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రన్న, టి. రామన్న, బరపాటి మల్లన్న, కె. రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలను వెంటనే మంజూరు చేయాలి

### • బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్



**ధర్మపురి, మార్చి 28, (ది క్రైమ్ న్యూస్):** కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలను వెంటనే మంజూరు చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ కోరారు. శుక్రవారం ధర్మపురి తాహాసిల్దార్ కార్యాలయంలో కుల ఆదాయ నివాస ఇతర ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని దానిని దృష్టిలో పెట్టుకొని దరఖాస్తులు చేసుకున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధ్రువీకరణ పత్రాలను వెంటనే మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో ఈ రోజు తాహాసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు బాస్కర్ మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయంలో కుల, ఆదాయ నివాస ఇతర ధ్రువీకరణ పత్రాల కోసం అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోగా వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధ్రువీకరణ పత్రాలు ఆమోదం కావడానికి 20 నుంచి నెల రోజులు పడుతున్నట్లు దరఖాస్తుదారులు ఆవేదన చెందుతున్నారని బాస్కర్ తెలిపారు. ఎన్నో రోజులు గడుస్తున్నా ఆమోదం కాకపోవడంతో దరఖాస్తుదారులు మీ సేవల చుట్టూ, తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఎప్పటికప్పుడు ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సింది పోయి దరఖాస్తుదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన వివరించారు. ధ్రువీకరణ పత్రాల కోసం మీ సేవ వ్యవస్థ ఉన్నప్పటికీ దరఖాస్తుదారులు ఆర్ ఐ ల సంతకాల కోసం, మరియు విచారణ పేరుతో ఆమోదం ఆలస్యం కావడంతో వాటి ధ్రువీకరణ కోసం తహసిల్దార్ కార్యాలయంలో పడిగాపులు కాస్తున్నాట్లు, సంవత్సరాల తరబడి వ్యవస్థ ఇలాగే నడుస్తున్నప్పటికీ వ్యవస్థను సరి చేయడంలేదని బాస్కర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తు పత్రాలు, ఆర్ ఐల సంతకాల కోసం వచ్చిన దరఖాస్తులు ఆఫీసులో దొరుకక పోవడంతో సిబ్బంది ఇబ్బంది పెడుతున్నారని ప్రస్తుతం ప్రభుత్వం పెట్టిన రాజీవ్ యువ వికాస పథకం కోసం కుల ధ్రువీకరణ పత్రాల కోసం చాలామంది దరఖాస్తు చేసుకోగా రోజులు గడుస్తున్నా ఆమోదం కాకపోవడం దరఖాస్తు గడువు ఈనెల 5 వరకు ఉండడంతో ఆందోళన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. ధ్రువీకరణ పత్రాల జారీలో ఎటువంటి ఆలస్యం కాకుండా వెంటనే ఆమోదం తెలపాల్సిందిగా, అలాగే రాజీవ్ యువ వికాస పథకం మరో 10 రోజులు గడువు పెంచాలని ప్రభుత్వాన్ని పట్టణ మండల ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు పట్టణాధ్యక్షుడు బాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, బెజ్జారపు లవన్, సంఘీ మాధవ్, అప్పమ్ మల్లేష్, దివిట్టి శ్రీధర్, ఆనందస్ నవీన్, బాకీ అనిల్, సుంకు మధుసూదన్, కాశెట్టి హరీష్, అపం శ్రీనివాస్, బొమ్మ కంటి రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బెస్త, ముదిరాజ్ కులస్తులకు చెరువులే ఆధారం

### - మత్స్య కార్మికులకు మత్స్య బంధు ఇవ్వాలి - మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పెద్దపల్లి జిల్లా చైర్మన్ కొలిపాక నర్సయ్య



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్ లో శుక్రవారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం పెద్దపల్లి జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మత్స్య కార్మికుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పెద్దపల్లి జిల్లా చైర్మన్ కొలిపాక నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇస్తున్నట్టు, మత్స్య కార్మికులకు మత్స్య బంధు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న చేప పిల్లలు సరిపోవడం లేదని, కాంట్రాక్టర్ నామమాత్రంగా శాంపిల్స్ మాత్రమే పంపిస్తున్నారని అన్నారు. బెస్త, ముదిరాజ్ కులస్తులు చెరువులపై ఆధారపడి, చేపలు పట్టుకొని బతుకుతారని తెలిపారు. కొన్ని గ్రామాలలో వేరే కులస్తులు దౌర్జన్యం చేస్తూ చేపలు పట్టుకుంటున్నారని, ఎస్సీ ఎస్టీ కేసులు పెడతామని బెదిరిస్తున్నారని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం తమకు సహకరించాలని కోరారు. నరేష్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు హాజరైనట్టు తెలిపారు. మత్స్య కార్మికులకు మత్స్య బందు ఇవ్వాలని, కొన్ని గ్రామాలలో దౌర్జన్యం చేస్తూ చేపలు పట్టుకుంటున్న ఇతరులపై చర్యలు తీసుకోవాలని, సభ్యత్వాల నమోదు రాష్ట్రస్థాయి నుండి జిల్లా స్థాయికి ఇవ్వాలని కోరుతూ తీర్మానాలు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వానికి నివేదిక సమర్పించి, ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో మత్స్య పరిశ్రామిక సహకార సంఘం జిల్లా వైస్ చైర్మన్ బొజ్జం సారయ్య, పలువురు డైరెక్టర్లు, మత్స్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# 9 కేసులలో పట్టు పడిన గంజాయి దహనం..

- 513 కేజీ 176 గ్రాముల గంజాయి.. - విలువ 1,28,29,400/-
- జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలను నిరోధించేందుకు కఠిన చర్యలు...
- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 (ది క్రైమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా సీజ్ చేయబడిన ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల రూపాయలు (1,28,29,400/-) విలువైన 513 కేజీ 176 గ్రాముల గంజాయిని మహబూబాబాద్ జిల్లా పోలీసులు శు క్రవారం ధ్వంసం చేశారు. కాకతీయ మెడిక్లీన్ ఏజెన్సీ, ఊర్సుగుట్ట, హన్మకొండలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ మరియు మాధకాద్రావ్యాల నిరోధక శాఖ ఆదేశాలమేరకు డ్రగ్ డిస్పోసల్ కమిటీ సభ్యుల సమక్షంలో గంజాయి దహనం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ గంద్రతి మోహన్,టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, గూడూరు సీఐ సూర్య ప్రకాష్, మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్,మరిపెడ సీఐ రాజకుమార్, అధికారులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు గత కొంతకాలంగా చేపట్టిన విస్తృత తనిఖీల్లో పట్టుపడి 9 కేసులలో స్వాధీనం చేసుకున్న గంజాయిని జిల్లా మద్దకద్వావ్యాల నిరోధక చట్టం నిబంధనల ప్రకారం ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని,యువతను డ్రగ్స్ మాయలోకి దూరనీయకుండా అవగాహన కార్యక్రమాలు, కఠినమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం గురించి సమాచారం అందిస్తే ఆ వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# పంజాబ్ రైతులపై పెట్టిన కేసులు అన్నిటిని ఎత్తివేయాలి...

## - రాస్తారోకో ... - ఎస్ కే యం డిమాండ్..



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28(ది క్రైమ్ న్యూస్):** పంజాబ్ రైతులపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పంజాబ్ లోని ఆమ్ ఆద్మీ ప్రభుత్వం పెట్టిన కేసులన్నింటిని ఎత్తివేయాలని మోడీ ప్రభుత్వం పంజాబ్ లోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం రెండు కూడా కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు భారత రైతాంగాన్ని తీవ్ర నష్టానికి గురిచేస్తూ భారతదేశ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభానికి నెట్టి వేయడం ను నిరసిస్తూ లిసంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మహబూబాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ సెంటర్ లో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ కామ్రేడ్ గుజ్జు దేవేందర్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి కోశాధికారి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు ఏ ఐ పి కే యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ చిన్న చంద్రన్న ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సనప పొమ్మయ్య ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మేక వీరన్నలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పంజాబ్ రాష్ట్రంలోని ఆమ్ ఆద్మీ ప్రభుత్వం రెండు కూడా కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్ట బెట్టడానికి మూడు నల్ల చట్టాలను పార్లమెంటులో రద్దు చేస్తామని ప్రకటించిన బిజెపి ప్రభుత్వం రైతాంగాతో చర్చలు జరిపి కనీస మద్దతు ధర ఇస్తామని రైతు రుణ విముక్తి చట్టాన్ని తీసుకొస్తామని కేంద్ర విద్యుత్ సొవర్ణ బిల్లును రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నేటికీ అమలు చేయకుండా రైతాంగాన్ని మరోసారి మోసం చేయడానికి మూడు నల్ల చట్టాలను మరో రూపంలో దొడ్డి దారిన భారత నూతన వ్యవసాయ మార్కెట్ చట్టాన్ని కొత్తగా తీసుకురావడం అంటే కార్పొరేట్ శక్తులకు రైతుల శ్రమను దోచిపెట్టడా నికి అని వారు విమర్శించారు. వారు రూపొందించిన విధి విధానాల్లోనే బహిరంగ కనబడుతుందని కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ్య పడ్డారు. ఇప్పటికైనా యావత్ భారత దేశ రైతాంగం చేస్తున్న పోరాట లను అర్థం చేసుకొని వ్యవసాయ రంగాన్ని కాపాడు వలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు ఉద్యమ సందర్భంగా రైతాంగం పై పెట్టిన కేసులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నిటిని బేసరత్తుగా ఎత్తివేయాలని ధ్వంసం చేసిన ట్రాక్టర్లకు టెంట్లకు నష్టపరిహారం చెల్లించాలని పోలీసులు చేసిన లాఠీచార్జిలో టియార్ గ్యాస్ రబ్బర్ బుల్లెట్లతో తీవ్ర దెబ్బలు తగిలిన రైతులందరికీ నష్ట పరిహారము చెల్లించాలని వారికి మెరుగైన వైద్యం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండారి ఐలయ్య హెచ్ లింగన్న భాస్కర్ రెడ్డి బండపల్లి వెంకటేశ్వర్లు ఎస్కే తాజ్ పాషా ఆలకుంట్ల సాయిలు జాటోత్ బిక్షపతి ఎస్.కె బాబు పాష సమ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షబ్-ఎ-ఖాదర్ వేడుకలు..!



**కమాన్ పూర్, మార్చి 28:(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండలంలో షబ్-ఎ-ఖాదర్ వేడుకలు గురువారం రాత్రి ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. కమాన్ పూర్ తదితర ప్రాంతాల్లో షబ్ ఏ ఖాదర్ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మసీదుల్లో ముస్లిం సోదరులంతా రాత్రంతా జాగారం నిర్వహించారు. ఈ రాత్రిని పవిత్ర రాత్రి అని ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ దిగివచ్చిన రాత్రి. అలాగే ఆ మసీదుల్లో రాత్రంతా నమాజ్ చేసి జాగారాలు నిర్వహించారు. పలువురు యువకులు ఖురాన్ పటించారు. ఆయా మసీదుల్లోని మత గురువులు ఈ రాత్రి విశిష్టత గురించి వివరించారు. అలాగే కఠోర ప్రార్థనలు చేశారు. కురాన్ వచనాలు మొదట ప్రవక్త అవతరించిన రోజును వివరించారు. ఈ రాత్రి 1000 నెలల కంటే ఎక్కువ పవిత్రతను కలిగి ఉండటం జరుగుతుందని తెలిపారు. ఈ వేడుకల్లో రఫీ అహ్మద్ ఖాన్, షౌకత్ ఖాన్, ఇంతియాజ్, మథీ న్ ఖాన్, ఇజాజ్ ఖాన్, షేర్ ఖాన్, జలీల్, అజ్జు, యూసఫ్, అహ్మద్ ఖాన్, ఇమామ్ సెట్, షేక్ అలీ, తదితరులు పాల్గొన్నారు.. అల్విదా శుక్రవారం భారీ ఎత్తున నమాజులు కమాన్ పూర్ మండలంలో అల్విదా శుక్రవారం ముస్లిం సోదరులు భారీ ఎత్తున నమాజ్ చేశారు. రంజాన్ నెల శుక్రవారంను అల్విదా శుక్రవారం అంటారు. కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు గుండారం రొంపి కుంట గ్రామాల్లోని మజీద్ ల లో ముస్లిం సోదరులు వెళ్లి అల్విదా శుక్రవారం గురించి మత గురువులు షోయబ్ ఆలం వివరించారు. ఈ వేడుకల్లో రఫీ అహ్మద్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ కలీం, షౌకత్ ఖాన్, వసీం ఖాన్, 108 హబీబ్, లల్లు, అఫ్సర్, తో పాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# అక్రమార్కులపై 'గొట్టిముక్కుల' దెబ్బ

## - మట్టిదందాపై విజిలెన్స్ విచారణ - కొత్తపల్లిలో మట్టికుప్పల సీజ్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో అక్రమ మట్టిదాందాపై గొట్టేముక్కుల సురేష్ రెడ్డి పంజా పడ్డది. గతంలో అక్రమంగా తరలిస్తున్న సీజ్ చేసిన మట్టిని ప్రభుత్వానికి జరిమానా చెల్లించకుండా తరలిస్తున్నారని ఆధారాలతో సహా బయటపెట్టారు. ఇందులో స్థానిక ఎమ్మెల్యేతో పాటు ఒక గిర్దావర్ హస్తం ఉందని గురువారం మీడియా ముందు గర్జించారు.సురేష్ రెడ్డి చర్యతో సంభందిత అధికారుల్లో వణుకు మొదలైంది. ఆదిలోనే సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేశారు. విజిలెన్స్ అధికారుల బృందం శుక్రవారం కొత్తపల్లికి చేరుకొని మట్టిని సీజ్ చేయడం సంచలనంగా మారింది.గొట్టేముక్కుల చొరవ అక్రమార్కులకు శరాఘాతం కాగా, అధికారులకు తమ అధికారాలను గుర్తు చేసినట్లు అయ్యింది. అంతే కాకుండా అప్పుల్లో ఉన్నా ప్రభుత్వానికి దాదాపు రూ. 40లక్షల ఆదాయం సమకూరనుంది.సురేష్ రెడ్డి తీసుకున్న కార్యాచరణ పట్ల జిల్లాకు చెందిన మేధావులు, రాజకీయ నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

# భీమాతో ధీమా

## - మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి సహకారంతో

## రెండు లక్షలు బాధిత కుటుంబానికి అందజేత



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 28:** కల్వచర్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చంద్రశేఖర్ నరేందర్ కుటుంబానికి రెండు లక్షల రూపాలకు సంబంధించిన బీమా చెక్ ను నరేందర్ భార్య లత కి పెద్దపల్లి పోస్ట్ ఆఫీస్ మేనేజర్ శ్రీనివాస్ చేతుల మీదుగా ఇప్పించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి సహకారంతో ఆరు నెలల క్రితం పోస్ట్ ఆఫీస్ వారి సహకారం ప్రమాద బీమా గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా అందులో చంద్రశేఖర నరేందర్ కుటుంబ పరిస్థితి తెలిసి పోస్ట్ ఆఫీస్ సిబ్బందిని స్వయంగా వారి ఇంటికి తీసుకెళ్లి ఇన్స్యూరెన్స్ కావలసిన డబ్బులను కూడా తనే కట్టడం జరిగింది. దురదృష్టవశాత్తు రెండు నెలల క్రితం చంద్రశేఖర నరేందర్ మృతి చెందగా అట్టి ఇన్స్యూరెన్స్ కట్టినందుకు పోస్ట్ ఆఫీస్ ద్వారా రెండు లక్షల రూపాయలు బీమా పొందడం జరిగింది. ప్రస్తుతం రోజులలో అందరు కూడా అతి తక్కువ ప్రీమియంతో పోస్ట్ ఆఫీస్ లో బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు తర్వాత లత మాట్లాడుతూ మా స్వగ్రామం కల్వచర్ల కాకపోయినప్పటికీ మా యొక్క కుటుంబ పరిస్థితి తెలుసుకొని లయన్స్ క్లబ్,సింగరేణి యువ బలగం, ఓసిపీ-టు రిలే ఏ కార్మికుల మిత్ర బృందం ద్వారా నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం చేపించడం జరిగింది అంతేకాకుండా పోస్ట్ ఆఫీస్ బీమా చేపించి ఈరోజు రెండు లక్షల రూపాయలు ఇప్పించిన గంట వెంకటరమణ రెడ్డి కి పోస్ట్ ఆఫీస్ వారికి జీవితాంతం రుణపడి ఉంటాను అని తెలిపారు. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ పేద వారికి అందుబాటులో అతి తక్కువ ప్రీమియం తో బీమా సౌకర్యాన్ని పోస్ట్ ఆఫీస్ ద్వారా పొందవచ్చు అని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించు కోవాల్సిందిగా కోరుతున్నాను. అడగగానే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి ఈరోజు ఒక కుటుంబానికి ఆసరాగా నిలిచిన పోస్ట్ ఆఫీస్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంట పద్మ,మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, లయన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ ,పోస్ట్ ఆఫీస్ సిబ్బంది సెంటినరీ కాలనీ ఎస్ పి ఓ శివ, కల్వచర్ల పోస్ట్ మాస్టర్ నికిత హెడ్మాస్టర్ శోభన్ రాజ్ విద్యా కమిటీ చైర్మన్ హారిక గౌడ్ బూడిద రాజేందర్, దేవులపల్లి శంకర్ , బుస రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో పరువు హత్య

- పరువు కోసం ప్రాణం తీశారు
- పుట్టినరోజు నాడే యువకుడి ప్రాణాలు బలిగొన్న ప్రేమ




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో గురువారం రాత్రి జరిగిన దారుణ సంఘటనలో పరువు కోసం ఏకంగా యువకుని ప్రాణాలనే తీశారు. జిల్లాలోని ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో గురువారం రాత్రి సాయికుమార్ గౌడ్ అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. 17 ఏళ్ల సాయికుమార్ గౌడ్ తన స్నేహితులతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న సమయంలో,అదే గ్రామానికి చెందిన ఓ యువతి తండ్రి సదయ్య తన పథకం ప్రకారం గొడ్డలితో దాడి చేసి దారుణంగా హత్య చేశాడు. మృతుడు సాయికుమార్, సదయ్య కుమార్తె గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న సదయ్య,వారి ప్రేమను వ్యతిరేకించాడు. గురువారం రాత్రి సాయికుమార్ పుట్టినరోజు కావడంతో,తన స్నేహితులతో కలిసి గ్రామం శివారులో వేడుకలు జరుపుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న సదయ్య,అక్కడికి చేరుకుని సాయికుమార్ పై గొడ్డలితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పెద్దపల్లి ఏసిపి కృష్ణ,సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,నిందితుడిని అరెస్టు చేశారు. ఈ దారుణ హత్యతో ముప్పిరితోట గ్రామంలో విషాద ఛాయలు ఆలుముకున్నాయి. పుట్టినరోజు నాడే సాయికుమార్ హత్యకు గురికావడం,గ్రామస్తులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దారుణ సంఘటన పెద్దపల్లి జిల్లాలో కలకలం రేపుతోంది.

## ప్రభుత్వ విప్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్



**ధర్మపురి, మార్చి 28, (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని నూతన మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం సమర్పించారు. ధర్మపురి మున్సిపల్ కమిషనర్ గా కల్లెడ రాజశేఖర్ ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మున్సిపల్ సిబ్బందితో వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంటి చేతితో బైక్ నడుపుతూ...



**ఎండపల్లి,మార్చి 28(ది క్రైమ్ న్యూస్):** ఒక్కరిపై ఆధారపకుండ ఒంటి చేతుతో బైక్ నడుపుతూ కాలం వెల్లడిస్తున్నాడు.జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన వ్యాల్ల మహాంత్ రెడ్డి అనే యువ రైతు ట్రాక్టర్ బెలర్ నడుపుతుండగా 2022 వ సంవత్సరంలో అందులో చేయి పడటంతో చేతిని కోల్పోయాడు. కొన్ని రోజులు బాధతో ఇంట్లోనే ఉన్న ఆయనకు వ్యవసాయం చేయడం కష్టం అయింది. నాన్నని కోల్పోయిన అతను అమ్మ పడే కష్టాలు చూడలేక అతనికి ఉన్న ద్విచక్ర వాహనంతో ఇతరుల సహాయంతో తల్లిని పొలంలో దింపమనేవాడు. ఇలా విసిగి పోయిన ఆయన ఒక్క ఆలోచనతో ఒకే చేతితో క్లచ్ వాడుతు ఎక్సిలేటర్ కి ఒక్క దారం కట్టుకొని కాలి వేళ్ళ మధ్యలో ఇరికించుకొని కాలి వెళ్లతో ఎక్సిలేటర్ వాడుతు తను సొంతంగా బైక్ నడుపుతున్నాడు. తానే కాకుండా వల్ల అమ్మను కూడా ద్విచక్ర వాహనం పై ఎక్కించుకొని ఒక్కరిపై ఆధారపకుండ వ్యవసాయం చేసుకుంటున్నాడు. ధైర్యంతో తన పనులు తాను చేసుకుంటు వికలాంగులకు స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. ప్రమాదం జరిగి 3సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు పింఛన్ రావడం లేదని అధికారులు పింఛన్ ఇప్పించేలా కృషి చేయాలని కోరుతున్నారు.

## పదవి విరమణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్



**ధర్మపురి, మార్చి 28, (ది క్రైమ్ న్యూస్):** పదవి విరమణ మహోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటి కార్యదర్శి మైలారపు భూమన్న ఈ నెల 31 న ఉద్యోగ విరమణ చేయనున్న సంధర్భంగా మార్కెట్ యార్డు నందు పదవి విరమణ మహోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య ఆథిదులుగా విచ్చేసి కార్యదర్శి ని సన్మానించినట్లు వారు పేర్కొంన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, పాలకవర్గ సభ్యులు, పిఏసీఎస్ చైర్మన్లు, ధర్మపురి రైస్ మిల్లర్లు మరియు ట్రేడర్లు, ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు మరియు జిల్లా మార్కెటింగ్ అధికారి డి.ప్రకాష్, జగిత్యాల జిల్లా ఇతర మార్కెట్ కమిటి కార్యదర్శులు, మార్కెట్ కమిటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతే దేశానికి విలువైన సంపద

**- రక్తదానం మహోన్నత కార్యం...అన్ని దానాల్లో కెల్లా గొప్పదానం రక్తదానం - మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**




**కరీంనగర్ టౌన్, మార్చ్ 28(ది క్రైమ్ న్యూస్):** యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, నేటి యువతే దేశానికి విలువైన సంపదని తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి లో జరుగుతున్న ప్రత్యేక వేసవి జాతీయ సేవా పథకం శిబిరంలో భాగంగా సంవేదన 2 అంతర్జాతీయ రక్తదాన మహోత్సవశిబిర కార్యక్రమం మాజీ కార్పొరేటర్, నిఫా రాష్ట్ర సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మేయర్ యాదగిరిసునిల్ రావు ప్రోగ్రాంలో పాల్గొన్న ఎన్ఎస్ఎ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. యువతలో అనంతశక్తి దాగి ఉందని, దేశ సంపద యువతే, దేశ శక్తి యువతే ,దేశ రక్షణ యువత అనే విషయాన్ని యువత అర్థం చేసుకోగలిగితే, దేన్నైనా సాధించవచ్చన్నారు . ప్రధానంగా యువత సమాజసేవ అలవాటు చేసుకోవాలన్నారు., సమాజ హితువును కోరి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా మారిన ఆనాటి భగత్ సింగ్ ,రాజ్ గురు, సుకుదేవుల అడుగుజాడల్లో నడిచి , వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ముందు సాగాలన్నారు. ప్రత్యేక శిబిరాల కార్యక్రమాలు సమాజానికి ఎంతో దోహదపడతాయని , అలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామాలకు ఎంతో సేవ చేయవచ్చన్నారు . ముఖ్యంగా రక్తదానం మహోన్నత కార్యమని , అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదన్నారు. రాష్ట్ర అధ్యక్షులు యాదవరాజు మాట్లాడుతూ నేటి యువత దేశం కోసం ప్రాణాలర్పించిన ఫ్రీడమ్ ఫైటర్స్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేశం కోసం , దేశ భవిష్యత్తు కోసం ఆలోచన చేసి పోరాటం చేసి అమరులైన ఎంతోమంది మహనీయులు ఉన్నారన్నారు. అనంతరం భగత్ సింగ్, రాజుగురు ,సుఖ దేవ్ యొక్క చిత్రపటాలకు పూలమాల వేసి రక్తదాన శిబిర కార్యక్రమాన్ని సునీల్ రావు ప్రారంభించారు. 150 పైగా మంది యువత రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి కరీంనగర్ స్థానిక సివిల్ హాస్పిటల్ కు అందించారు. ఇట్టి రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని సునీల్ రావు అభినందిస్తూ , ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం మాజీ కార్పొరేటర్, నిఫా సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ ఆహ్వాన అతిథులందరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఎస్సార్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టూ త్రీ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎలిజిబెత్ , పడాల తిరుపతి , శ్రీనివాస్ రెడ్డి లతోపాటు డాక్టర్ ఉషాఖండల్ , నీఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి లు ఇట్టి ప్రోగ్రాంకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

## అనంద చారికి ఆత్మీయ పదవి విరమణ వీడ్కోలు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 28:** ఖానాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఆనందచారి సేవలు అమోఘమైవని మంథని మండల పంచాయతీ కార్యదర్శులు కొనియాడారు. శుక్రవారం మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శశికళ అధ్యక్షతన ఖానాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఆనందచారి పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా పంచాయతీ కార్యదర్శులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందచారి చేసిన సేవలు వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేషయ్య సూరి, ఖానాపూర్ ప్రత్యేక అధికారి ఇరిగేషన్ డిఈ రమేష్ బాబు, మండల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఖానాపూర్ గ్రామ కారోబార్ అమ్మకుంటి శ్రీధర్, మల్టీపర్పస్ వర్కర్ ఆరెల్లి రిషి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మోర్ సూపర్ మార్కెట్ ద్వారా ఉపాధి కల్పిస్తున్నాం

**- రీజనల్ మేనేజర్ కరణ్**




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 28:** తెలంగాణలో మోర్ సూపర్ మార్కెట్ల ద్వారా ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలంగాణ ఏరియా రీజినల్ మేనేజర్ కరణ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం మోర్ 79వ బ్రాంచిని ఎస్ ఎఫ్ టి ప్లీజ్ పెద్ద పెల్లిలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోర్ సూపర్ మార్కెట్ల ద్వారా ఎందరో నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మోర్ సూపర్ మార్కెట్ ద్వారా నాణ్యమైన ప్రతి ఒక్క వస్తువును అందజేయడం జరుగుతుందని మళ్లీ చాలా గృహ ఉపయోగకర వస్తువుల్లో నిత్యావసర వస్తువుల్లో రాయితీ డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ నల్లగొండ సందీప్ మాట్లాడుతూ ప్రజలకు కస్టమర్లకు మరింత చేరువయేందుకే పెద్దపల్లిలో మోర్ సూపర్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మల్యాల రమేష్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## సోదరా భావానికి ప్రతీక ఇఫ్తార్ విందు..



**జమ్మికుంట మార్చి 28 (ది క్రైమ్ న్యూస్):** ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొందిస్తుందని తాసిల్దార్ రమేష్ బాబు, వరగంటి. రవి అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ హుజూరాబాద్ నియోజకవర్గ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, సౌడమల్ల యోహన్, ఏ బూసి సంపత్, ఆధ్వర్యంలో జమ్మికుంట ప్రెస్ క్లబ్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా హాజరైన జమ్మికుంట తాసిల్దార్ జి .రమేష్, జమ్మికుంట పట్టణ సీఐ, వరగంటి రవిలు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని నెల రోజులు కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తారని అన్నారు. ఇఫ్తార్ విందులు ఆత్మీయ సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్న పిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కటోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొంది ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపతి సంతోష్, సహాయ కార్యదర్శి ఖాజా ఖాన్, దొడ్డె రాజేంద్ర ప్రసాద్, వలిపిరెడ్డి శ్రీనివాస్, రచ్చ రవి, రఫిక్,రాజు, సంతోష్, వంశి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల అవసరాలకు అనుగుణంగా సుస్థిరాభివృద్ధే లక్ష్యం

**● ఉగాది తర్వాత "ఏఐ సిటీ"కి భూమి పూజ ● "క్లియర్ టెల్లిజెన్స్" ఇండియా డెలివరీ అండ్ ఆపరేషన్స్ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 28:** ఉగాది తర్వాత మహేశ్వరంలో "ఏఐ సిటీ" నిర్మాణానికి భూమి పూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హైటెక్ సిటీలోని ఐటీసీ కోహినూర్ లో శుక్రవారం "క్లియర్ టెల్లిజెన్స్" ఇండియా డెలివరీ అండ్ ఆపరేషన్స్ సెంటర్ ను మంత్రి శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ భావితరాల అవసరాలకు అనుగుణంగా సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫ్యూచర్ సిటీని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇక్కడే 200 ఎకరాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఏఐ సిటీని నిర్మిస్తామన్నారు. ఈ సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే అనేక టెక్ దిగ్గజ సంస్థలు ఆసక్తి వ్యక్తం చేశాయన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో తెలంగాణ హబ్ గా మారుతుందన్నారు. డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో ఇప్పటికే సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాలను ప్రారంభించామని, త్వరలోనే "క్వాంటం కంప్యూటింగ్"లోనూ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. టెక్నాలజీ అంటేనే ప్రపంచం హైదరాబాద్ వైపు చూసేలా చేయడమే తమ లక్ష్యమన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక మంది పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని, వారికి ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. పారిశ్రామిక వేత్తలు ఎదిగితే... రాష్ట్రం కూడా వృద్ధి చెందుతుందన్నారు. ప్రతిభ గల యువతే తెలంగాణకున్న అతి పెద్ద ఆస్తి అన్నారు. రోజురోజుకీ మారుతున్న టెక్నాలజీ కారణంగా అనేక సవాళ్లు తలెత్తుతున్నాయని, వాటికి పరిష్కారాలను కనుక్కునేందుకు కొత్తగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఏఐ, డేటా ఇంజనీరింగ్, బిజినెస్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ సొల్యూషన్స్ తదితర రంగాల్లో సేవలు అందించే "క్లియర్ టెల్లిజెన్స్" సంస్థ తమ ఇండియా శాఖను హైదరాబాద్ లో ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.







కార్యక్రమంలో "క్లియర్ టెల్లిజెన్స్" సీఈవో ఓవెన్ ఫ్రివోడ్, మేనేజింగ్ పార్ట్ నర్ అనిల్ భరాడ్వా, డైరెక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి-టు ఉపరితల గనిని సందర్శించిన డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్య నారాయణ





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 28:** రామగుండం-త్రీ ఏరియా లోని ఓసిపి-టు ఉపరితల గనిని శుక్రవారం డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్య నారాయణ సందర్శించారు. ముందుగా వారిని రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఇతర అధికారులు సన్మానించి స్వాగతించారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఉపరితల గని యొక్క ఉత్పత్తి, రవాణా, యంత్రాల వినియోగం తదితర వివరాలను తెలుసుకొన్నారు. తదుపరి వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. యంత్రాల వినియోగంతో పాటు నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు రూపొందించిన ప్రణాళికలు, తీసుకొంటున్న భద్రతా చర్యలను రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు డైరెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ రోజు వారీ నిర్దేశిత మట్టి వెలికితీత, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని, యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేయాలని, వేసవి కాలంలో పెరుగనున్న ఉష్ణోగ్రతలకు అణుగుణంగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వారితో పాటు ఎస్వోటుజిఎం, ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.రఘుపతి ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, అధికారులు కోల శ్రీనివాస్, రవీందర్, శ్యామల తదితరులు ఉన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం

**● ప్రతి పండుగను అధికారికంగా జరిపిన కేసీఆర్ - ఒక్క క్షణం ఆలోచన మారిపోతే అనేక అనర్థాలు**

**● ఉపవాస దీక్షలతోనైనా ప్రభుత్వంలో మార్పు రావాలే - ఇఫ్తార్ విందులో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 28:** మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందని, రంజాన్ పండుగ వస్తే వరుసలతో పిలుచుకునే సంస్కృతి ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని మజీద్ ఏ కౌసర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఎండీ జాఫర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఇక్కడ జీవిస్తామని గొప్పగా ఆలోచన చేసిన కేసీఆర్ హిందు, ముస్లిం, క్రిస్టియన్ పండుగలను అధికారికంగా నిర్వహించి గొప్ప సందేశం ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ప్రతి పండుగకు కానుకలు అందజేసి పండుగలను ఘనంగా నిర్వహించారన్నారు. అయితే ఒక్క క్షణం మన ఆలోచన మారిపోవడం వల్ల అనేక అనర్థాలు చూస్తున్నామని, రంజాన్ పండుగ వచ్చిందనే తోఫాలు అందించే సంస్కృతి గురించే మాట్లాడుకుంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం గొప్పగా ఉండాలంటే పండుగలను గొప్పగా జరుపుకోవాలంటే ప్రభుత్వ సహకారం అవసరమని ఈ ప్రభుత్వం గుర్తించాలన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు చేసే కఠోర ఉపవాస దీక్షలతోనైనా ప్రభుత్వంలో మార్పు రావాలని, వచ్చే రంజాన్ మాసంలోనైనా ప్రభుత్వ కానుక అందించాలన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మతకలహాలు వస్తాయని, హైదరబాద్ అల్లకల్లోలం అవుతుందని, నక్సలిజం పెరుగుతుందని తెలంగాణాను అడ్డుకున్నారని, కానీ అడ్డుకునోళ్లే నివ్వేరపోయేలా పదేళ్లపాటు కేసీఆర్ గొప్పగా పాలన అందించారని ఆయన అన్నారు. కేసీఆర్ ఆలోచన, ఆయన పాలన ఏ విధంగా ఉండేదో ప్రతి ఒక్కరికి ఈనాడు అర్థం అయిందన్నారు. రంజాన్ పండుగ





సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందని, ముస్లిం సోదరీసోదరులకు రంజాన్ శుభాకాంక్షలను ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# కరీంనగర్ ప్రజలకు తాగునీటి కష్టాలు ఎందుకు తీసుకు వస్తున్నారు

**- డేడ్ స్టోరేజ్ రాకముందే ఎస్సారెస్పీ నుండి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేయాలి**

**- ప్రజలకు తాగు నీటి కష్టాలు తేవాలని కుట్రలు చేస్తే , బిజెపి చూస్తూ ఊరుకోదు**

**- బిజెపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు వ్యాఖ్యలు**

**కరీంనగర్ టౌన్, మార్చ్ 28(ది క్రైమ్ న్యూస్):** లోయర్ మానేరు డ్యాం నుండి ప్రణాళిక లేకుండా నీటిని కిందికి విడిచి పెడుతూ, కరీంనగర్ పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు తీసుకు వస్తున్నారని, ప్రస్తుతం డే బై డే నీటిని సరఫరా చేస్తే, రాబోయే కాలంలో తాగునీటిని సరఫరా చేస్తారా లేకపోతే ప్రజలను మంచినీళ్ల కోసం గోస పడేలా చేస్తారా అని బిజెపి నాయకులు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రశ్నించారు. కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం లోయర్ మానేరు డ్యామ్ లో ఐదున్నర టీఎంసీల నీరు మాత్రమే ఉందని , అలాంటప్పుడు నీటిని కిందికి వదిలితే కరీంనగర్ ప్రజల తాగునీటి అవసరాలను ఎలా తీరుస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న నీటిలో రెండు టీఎంసీల వరకు సిల్ట్ ఉంటుందని అధికారులే చెబుతున్నారని, ఉన్న మూడు టీఎంసీలను పూర్తిగా కిందికి వదిలితే , డ్యామ్ లో నీళ్లు ఎక్కడుంటాయన్నారు. కనీసం తాగునీళ్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడతారా, ఇదేమి కుట్ర, ప్రజల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత కోపం ఎందుకు, 16 నెలల్లో కరీంనగర్ లో ఒక్క అభివృద్ధి పని చేపట్టలేదు., మీరు అభివృద్ధి చేయకపోయినా పర్వాలేదు, కనీసం ప్రజలకు తాగునీటిని సరఫరా చేయండి , ఇప్పటివరకు కరీంనగర్ ప్రజలు నీళ్ల కోసం ఇబ్బంది పడ్డ పరిస్థితులు లేవు., ప్రజలను, ముఖ్యంగా మహిళలను నీళ్ల కోసం ఇబ్బంది పెట్టే పరిస్థితి తీసుకురావద్దన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టి లో ఉంచుకొని తాగునీటి అవసరాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా ఇన్చార్జి మంత్రి, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్, కమిషనర్లు ఇప్పటి నుంచే తగిన చర్యలు చేపట్టాలని, . వెంటనే



ఎస్సారెస్పీనుండి నాలుగు టీఎంసీల నీటిని లోయర్ మన డ్యామ్ కు విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రజలకు తాగునీటి కష్టాలు తేవాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని బిజెపి ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి సమావేశంలో తాజా మాజీ కార్పొరేటర్లు కొలగని శ్రీనివాస్, దుర్శెట్టి అనుప్, చంద్రమౌళి , వంగల పవన్, బిజెపి నాయకులు కటకం లోకేష్, బొంతల కళ్యాణ్ చంద్ర, నాంపల్లి శ్రీనివాస్ ,పొన్నం మొండయ్య గౌడ్, కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్లిమ్ గా, చర్మం మృదువుగా.. పచ్చి అరటితో మీ అందం ఇనుమడించేనుగా!



ప్రకృతి మనకు ఇచ్చిన ఆహారాలలో పచ్చి అరటికాయ కూడా ఒకటి. పచ్చి అరటికాయతో బోలెడన్ని ప్రయోజనాలు ఉంటాయి. పచ్చి అరటికాయలో ఉండే పోషకాలు మనకు బాగా మేలు చేస్తాయి. చిన్నపిల్లలు అరటి పండ్లు అంటే బాగా ఇష్టపడతారు కానీ పచ్చి అరటికాయలలో మెగ్నీషియం, కాల్షియంతో పాటు మన శరీరానికి కావాల్సిన పోషకాలు ఉంటాయి పిల్లలకు అరటికాయలను తినిపించడం వలన లేత వయస్సులోనే ఎముకలు దృఢంగా మారుతాయి. పచ్చి అరటికాయలతో బోలెడు లాభాలు పచ్చి అరటికాయలో గ్లూకోజ్ పరిమాణం తక్కువగా ఉంటుంది ఈ కారణంగా రక్తంలో చక్కెర పెరిగే ప్రమాదం వుండదు. మీరు డయాబెటికి పేషంటు అయితే పచ్చి అరటికాయను తింటే మంచిది. పండిన అరటి పండు కంటే పచ్చి అరటికాయలను తింటే మీ చర్మం పొడి బారకుండా మృదువుగా నిగనిగలాడుతుంది. అంతే కాదు పచ్చి అరటికాయను నిత్యం మన డైట్ లో చేర్చినట్లయితే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చు. చెడు కొవ్వు తగ్గటమే కాదు ఈ ప్రయోజనాలు కూడా ముఖ్యంగా శరీరంలో చెడు కొవ్వును కరిగించే విధంగా పచ్చి అరటికాయ దోహదపడుతుంది.. మల బద్ధకంతో బాధపడేవారికి మంచి ఉపశమనం కలుగుతుంది ఒంట్లో వేడి ఎక్కువగా ఉండే వారికి నోటిలో పొక్కులు రావడం, దంతాల నుండి రక్తం కారడం లాంటివి చూస్తుంటాము .ఈ సమస్యలు ఉన్నవారికి పచ్చి అరటి కాయ మేలు చేస్తుంది పచ్చి అరటికాయను కూరగానూ, పచ్చడి రూపంలోనూ ఏదో ఒకరకంగా ఆహారంలో భాగం చేసుకుంటే మంచిది. కీళ్ళ వాపులకు, అలెర్జీలకు పచ్చి అరటికాయ కొద్దిగా ఏజ్ మీద పడిన వాళ్ళు , మధ్య వయసు ఉన్నవారు కీళ్ల నొప్పుల సమస్యలతో అనేక బాధపడుతున్న వారు రోజు పచ్చి అరటికాయ ఆహారంలో భాగంగా తింటే ఎలాంటి మందులు వాడకపోయినా కీళ్ల నొప్పుల సమస్యలకు చెక్ పెట్టవచ్చు.. డస్ట్ అలర్జీ ఉన్నవారికి, స్మెల్ అలర్జీ ఉన్నవారికి, యూరిన్ కంట్రోల్ చేసుకోలేక ఇబ్బంది పడుతున్న వారికి కూడా పచ్చి అరటికాయ మేలు చేస్తుంది. పచ్చి అరటికాయతో యవ్వనంగా పచ్చి అరటికాయ మన జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. కడుపులో యాసిడిటీ, కడుపునొప్పి, అజీర్తి, పుల్లటి తెన్పులు వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. పచ్చి అరటికాయ బరువు తగ్గటానికి బాగా ఉపయోగపడుతుంది. మన చర్మాన్ని యవ్వనంగా ఉంచటానికి కూడా ఉపయోగపడుతుంది.



## నిద్ర లేవగానే ఈ పనులు చేస్తే ఇక మీ ఆరోగ్యం అంతే!

ప్రతి ఒక్కరికి ఉరుకుల పరుగుల జీవితంలో తొలి ప్రాధాన్యత ఆరోగ్యానికి ఇవ్వాలి. అలాంటివారు మీరు నిద్ర లేవగానే చేసే పనుల విషయంలో జాగ్రత్త వహించాలి. నిద్రలేవగానే చేసే కొన్ని పనులు, అలవాట్లు మీ ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడతాయి. అందుకే ఉదయం నిద్ర లేవగానే చెయ్యకూడని పనులను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి. ఉదయం నిద్ర లేవకుండా ఉంటే జరిగేదిదే చాలామంది ఉదయం నిద్ర లేవరు. చాలా పొద్దుపోయే దాకా బెడ్ దిగరు. అలాంటి వారు అనారోగ్యం బారిన పడటం ఖాయం. ఉదయం నిద్రలేచి సూర్యరశ్మిలో తిరిగిన వారికి వారి శరీరానికి కావాల్సిన విటమిన్ డీ లభిస్తుంది. ఒకవేళ ఉదయం ప్రతీరోజూ నిద్ర లేవకుంటే మంచాన పడే ప్రమాదం ఉంటుంది. స్మార్ట్ ఫోన్ చూడవద్దు.. నిద్ర లేవగానే మొదటగా మన చేతిలోకి వచ్చేది స్మార్ట్ ఫోన్. నిద్రలేవగానే స్మార్ట్ ఫోన్ చూసేవారు చాలా మంది ఉంటారు. వారు త,అ ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది అన్న విషయాన్ని గమనించకుండా ఫోన్ కు అడిక్ట్ అయ్యి చూస్తూ ఉంటారు. నిద్ర లేవగానే మొదటి పనిగా మొబైల్ చూడటమే పెట్టుకుంటారు. అలాంటి వారి ఆరోగ్యం ప్రమాదంలో పడటం ఖాయం. ఉదయం లేవగానే స్మార్ట్ ఫోన్ చూస్తే కళ్లపై ప్రభావం.. స్మార్ట్ ఫోన్లను ఎక్కువగా వినియోగించడం వలన కాంతి నేరుగా మన కంటిపై పడి మెదడుకు తీవ్రమైన ఒత్తిడి పడుతుంది. కంటి చూపు మందగించడం, తలనొప్పి రావడం జరుగుతుంది. కనుక ఉదయం లేచిన వెంటనే మొబైల్ ఫోన్స్ చూడొద్దు. బ్రేక్ ఫాస్ట్ చేయకుండా ఉండట.. కొంతమంది బ్రేక్ ఫాస్ట్ చేయకుండానే రోజువారి పనుల నిమిత్తం బయటికి వెళ్తూ ఉంటారు. ఆఫీస్ కు వెళ్లేవారు బ్రేక్ఫాస్ట్ చేయకుండా ఎప్పుడో మధ్యాహ్నానికి కూడా సరిగ్గా తినకపోవడం చేత వారి ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది. మరి మార్నింగ్ బ్రేక్ఫాస్ట్ చేయకపోవడం ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది. శారీరక వ్యాయామం నిర్లక్ష్యం.. ఇక చాలామంది ప్రతీరోజూ శారీరక వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వటం లేదు. శారీరక వ్యాయామం చేయటం ప్రతీ ఒక్కరికి అవసరం. కానీ శారీరక వ్యాయామం చేయకుండా ఉంటే శరీరం బరువు పెరుగుతుంది. ఫలితంగా అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. కనుక ఆరోగ్యంగా, ఫిట్ గా, ఉత్సాహంగా ఉండాలంటే వ్యాయామం చెయ్యాలి.

# సమ్మర్‌లో తాగాల్సిన జ్యూస్ ఇదే..దీని ప్రయోజనాలు తెలిస్తే అర నిమిషం ఆగరు!



సమ్మర్‌లో ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు చాలామంది రకరకాల కూల్ డ్రింక్స్, జ్యూస్ లు తాగుతుంటారు. అయితే మనదేశంలో చాలామంది జ్యూస్ లు అయినా లేదా కూల్ డ్రింక్ లు అయినా తాగేటప్పుడు చల్లగా ఉందా లేదా అని చూసుకుంటారు తప్ప అది ఆరోగ్యానికి మేలు చేస్తుందా హాని చేస్తుందా అని చూసేటోళ్లు తక్కువమంది ఉంటారు. సమ్మర్ లో అసలు తాగాల్సిన జ్యూస్ ఏదైనా ఉందంటే అది వెలగపండు జ్యూస్ మాత్రమే. దీనిని బేల్ జ్యూస్ అని కూడా పిలుస్తారు. అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే సంప్రదాయ సమ్మర్ సూపర్ ఫుడ్ వెలగపండు. దీంతో చేసిన డ్రింక్ తీసుకోవడం వేసవిలో చర్మానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. బేల్ పండును శివుడికి ఇష్టమైనదిగా భావిస్తారు. దీనిని వుడ్ ఆపిల్ అని కూడా అంటారు. ప్రాచీన ఆయుర్వేదంలో దీనికి ఒక ముఖ్యమైన స్థానం ఉంది. ఎండాకాలంలో దాహాన్ని తీర్చడానికి,ఫ్రెష్ గా, ఆరోగ్యకరమైన పానీయం కోసం చూస్తున్నట్లయితే బేల్ జ్యూస్ ఒక అద్భుతమైన ఎంపిక. ఇది కేవలం తాజాదనాన్ని ఇవ్వడమే కాకుండా, ఆరోగ్యాన్ని అనేక విధాలుగా మెరుగుపరుస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి,బీటా-కెరోటిన్, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మెరుగుపరచడంలో, హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడతాయి. ఈ డ్రింక్ జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుస్తుంది, ఇది మలినాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారడమే కాకుండా శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. బేల్ జ్యూస్ ఉపయోగాలు ఇవే బేల్ జ్యూస్ వేసవిలో శరీరాన్ని చల్లగా, తాజాగా ఉంచడంలో సహాయపడుతుంది. వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది. ఇది మలబద్ధకం, విరేచనాలు, అసిడిటీ వంటి కడుపు సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. విటమిన్ సి సమృద్ధిగా ఉండటం వల్ల రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అధిక ఫైబర్ కలిగి ఉండటం వల్ల ఎక్కువసేపు కడుపు నిండినట్లు అనిపిస్తుంది, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది కంటి ఆరోగ్యంగా ఉంచుతుంది. తయారీ విధానం వెలగపండు జ్యూస్ తయారు చేయడానికి ముందుగా దానిని బాగా కడిగి, దాని పై తొక్కను తీసివేసి లోపలి గుజ్జును తీయాలి. తర్వాత గుజ్జును నీటిలో వేసి బాగా కలిపి వడకట్టాలి. రుచికి తగినంత చక్కెర, తేనె లేదా బెల్లం కలిపి చల్లగా తీసుకోవాలి. మీరు కావాలనుకుంటే కొద్దిగా నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించవచ్చు, ఇది జ్యూస్‌కు మరింత తాజాదనాన్ని ఇస్తుంది. వెలగపండు వేడిగా ఉంటుందా లేదా చల్లగా ఉంటుందా? వెలగపండు స్వభావరీత్యా వేడిగా ఉంటుంది కానీ దాని రసం శరీరాన్ని చల్లబరచడంలో సహాయపడుతుంది. అందుకే బేల్ జ్యూస్ వేసవిలో శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. బేల్ జ్యూస్ తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. వడదెబ్బ తగిలే అవకాశం కూడా తగ్గుతుంది. వేసవి కాలంలో శరీరం అధిక వేడికి గురవుతుంది, దీనివల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. బేల్ జ్యూస్ తాగడం వల్ల శరీరం లోపలి నుండి చల్లబడుతుంది,వేడి వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. రోజూ వెలగపండు జ్యూస్ తాగవచ్చా వేసవిలో రోజూ బేల్ జ్యూస్ తాగాలనుకుంటే అది మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది, కానీ దానిని ఎక్కువగా తాగకూడదని గుర్తుంచుకోండి. రోజూ ఒక గ్లాసు బేల్ జ్యూస్ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది, వెలగపండు జ్యూస్ రక్తాన్ని శుద్ధి చేసే గుణాలను కూడా కలిగి ఉంది కాబట్టి చర్మానికి సంబంధించిన సమస్యలు దీంతో దూరమవుతాయి. ఇది చర్మంపై మొటిమలు, మచ్చలు, ఇతర ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడుతుంది. వెలగపండు జ్యూస్‌లో ఉండే యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. వెలగపండు జ్యూస్ రోజూ తాగడం వల్ల శరీరంలో నీటి కొరత ఉండదు. శరీరం ఎల్లప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉంటుంది, దీని వల్ల వేసవిలో డీహైడ్రేషన్ సమస్య ఉండదు. వేసవిలో చెమట ఎక్కువగా పట్టడం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గిపోతుంది. బేల్ జ్యూస్ తాగడం వల్ల శరీరానికి అవసరమైన నీరు అందుతుంది, డీహైడ్రేషన్ వల్ల వచ్చే అలసట, ఇతర సమస్యలను నివారించవచ్చు. వెలగపండు విటమిన్ సి తో నిండి ఉంది, ఇది మన రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మనం వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుండి రక్షించబడవచ్చు. బలమైన రోగనిరోధక వ్యవస్థ శరీరాన్ని వివిధ రకాల వైరస్‌లు, బ్యాక్టీరియాల నుండి కాపాడుతుంది. వెలగపండు జ్యూస్ లేదా పండు రెండూ అధిక ఫైబర్ కలిగి ఉంటాయి, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే వేసవిలో దీనిని తీసుకోవడం వల్ల ఎక్కువసేపు ఆకలి అనిపించదు, తీపి తినాలనే కోరిక కూడా తగ్గుతుంది. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, కడుపు నిండినట్లుగా ఉంచుతుంది, తద్వారా అధికంగా తినడాన్ని నివారించవచ్చు. ఆరోగ్యంతో పాటు అందం కూడా వెలగపండుకి,శివుడికి మధ్య కనెక్షన్ ఇదే వెలగ చెట్టును శివుడి స్వరూపంగా భావిస్తారు. దీనిని శ్రీ వృక్షం అని కూడా అంటారు, ఇది చాలా పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. ఈ చెట్టు ఉన్న ప్రదేశం పవిత్రమైనదిగా భావిస్తారు. వెలగ చెట్టు యొక్క ఆకులు..ముఖ్యంగా మూడు ఆకులు ఒకే కాండానికి అతుక్కొని ఉండే బిల్వ పత్రాలు శివుడి పూజలో చాలా ముఖ్యమైనవి. శివుడికి బిల్వ పత్రాలను సమర్పించడం చాలా శుభప్రదంగా భావిస్తారు, ఇది ఆయనకు అత్యంత ప్రీతికరమైన ఆకులలో ఒకటని చెబుతారు పండితులు. శి వలింగానికి బిల్వ పత్రాలను సమర్పించడం పాపాలను తొలగిస్తుందని, కోరికలు నెరవేరుస్తాయని భక్తులు నమ్ముతారు. వెలగపండు కూడా శివుడికి సమర్పించబడుతుంది. దీనిని ప్రసాదంగా భావిస్తారు. వెలగ పండు చల్లని స్వభావం శివుడికి శాంతిని చేకూరుస్తుందని నమ్ముతారు. ముఖ్యంగా శివుడిని ఉగ్ర రూపంలో ఉన్నప్పుడు శాంతింపజేయడానికి ఇది ఉపయోగపడుతుంది

# మార్కెట్

## అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వేర్‌హౌస్‌లపై బీఐఎస్ దాడులు..

### రూ.లక్షల విలువైన ప్రొడక్ట్స్ సీజ్..!





అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వేర్‌హౌస్‌లపై బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ గురువారం భారీ దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా సరైన నాణ్యతా ధ్రువీకరణపత్రాలు లేని ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నది. మార్చి 19న మోహన్ కోఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఏరియాలోని అమెజాన్ సెల్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్ గిడ్డంగిలో ఈ దాడి 15 గంటల పాటు తనిఖీలు నిర్వహించింది. గీజర్లు, ఫుడ్ మిక్సర్లు సహా 3500పైగా ఎలక్ట్రిక్ ఉత్పత్తులను బీఐఎస్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ దాదాపు రూ.70లక్షలు. ఫ్లిప్‌కార్ట్ అనుబంధ సంస్థ ఇన్‌స్టాకార్ట్ సర్వీసెస్‌పై నిర్వహించిన దాడుల్లో అవసరమైన తయారీ గుర్తులు లేని 590 జతల స్పోర్ట్స్ ఫుట్‌వేర్‌ను స్వాధీనం చేసుకున్నామని.. వాటి విలువ రూ.6లక్షలుగా ఉంటుందని అధికారిక ప్రకటనలో బీఎస్ఐ పేర్కొంది. నాణ్యత ప్రమాణాలు పాటించేలా దేశవ్యాప్తంగా చేపడుతున్న డ్రైవ్‌లో భాగంగా ఈ-కామర్స్ వేర్‌హౌస్‌లలో తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. గత నెలలో ఢిల్లీ, గుర్గావ్, ఫరీదాబాద్, లక్నో, పెరంబుదూర్ సహా అనేక ప్రాంతాల్లో ఇదే తరహాలో దాడులు జరిగాయని పేర్కొంది. వినియోగదారుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఉత్పత్తి, నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించేందుకు ఈ దాడులు కీలకమైన ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం 769 ఉత్పత్తి కేటగిరీలకు బీఐఎస్ నుంచి తప్పనిసరిగా ధ్రువీకరణ అవసరం. సరైన లైసెన్స్ లేకుండా ఈ వస్తువులను అమ్మడం, పంపిణీ చేస్తే చట్టపరంగా జరిమానా విధించనున్నది. 2016 బీఐఎస్ చట్టం ప్రకారం జైలు శిక్షతో పాటు జరిమానాలు విధించే అవకాశం ఉంది. అయితే, ఈ దాడులపై అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ఇప్పటి వరకు స్పందించలేదు.

# ట్రంప్ దెబ్బకు ఆటో విలవిల..

### దిగుమతయ్యే వాహనాలపై 25 శాతం సుంకం

### వచ్చే వారం నుంచి అమల్లోకి కొత్త పన్ను




వాషింగ్టన్/న్యూఢిల్లీ : అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనిచేశారు. విదేశాల్లో తయారై అమెరికాకు దిగుమతయ్యే కార్లపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు తాజాగా ప్రకటించారు. కానీ, అమెరికాలో తయారైన కార్లపై ఎలాంటి సుంకం ఉండదని స్పష్టంచేయడం విశేషం. ఈ సుంకం పెంపు వచ్చే వారం నుంచి అమలులోకి రానున్నట్లు ప్రకటించారు. ఇది శాశ్వతమైన చర్యగా పేర్కొన్న ఆయన.. దీంతో అమెరికా ఆర్థిక వ్యవస్థకు ప్రతియేటా 100 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరనున్నదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం విదేశీ ఆటోమొబైల్ సంస్థలకు షాకిచ్చినట్లు అయింది. దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ట్రంప్ సుంకాల పెంపును తెరపైకి తీసుకొస్తున్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతయ్యే ఏ వస్తువుపైన 25 శాతం సుంకం విధించనున్నట్లు గతంలోనే పేర్కొన్నారు. ప్రాణసంకటంగా ఆటోమొబైల్.. ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో విదేశీ ఆటోమొబైల్ సంస్థల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. యూఎస్‌కు ఎగుమతి చేయాలంటే అధికంగా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఒకవేళ ధరలు పెంచితే వాహన అమ్మకాలు పడిపోయే ప్రమాదం ఉన్నదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం అమెరికా మార్కెట్లో సరాసరి కారు ధర 49 వేల డాలర్లు ఉండగా, త్వరలో భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతయ్యే కారుపై విధిస్తున్న సుంకం 12,500 డాలర్లకు ఎగబాకనున్నది. ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో దేశీయ ఎగుమతులపై నీలినీడలు కమ్ముకోనున్నది. ప్రతియేటా భారత్ నుంచి 7 బిలియన్ డాలర్ల విలువైన కార్లు అమెరికాకు ఎగుమతి అవుతుండగా..తాజా నిర్ణయంతో ఆయా సంస్థలు వెనక్కితగ్గే అవకాశాలున్నాయి. ప్రధానంగా యూఎస్ మార్కెట్లో పాగావేసిన టాటా మోటర్స్ అనుబంధ సంస్థ జేఎల్ఆర్‌పై ఈ ప్రభావం అధికంగా పడనున్నది. బ్రిటన్ ప్లాంట్లో తయారైన జేఎల్ఆర్ వాహనాలను ప్రతియేటా లక్షల వాహనాలను అమెరికాకు ఎగుమతి చేస్తుండటమే ఇందుకు కారణం. సుంకాల పెంపు ప్రతిపాదనపై వాహన సంస్థలతోపాటు వాహన విడిభాగాల తయారీ సంస్థలు కూడా ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఈ టారిఫ్ బాదుడుతో తమ ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం చూపనున్నాయని వారు వాపోతున్నారు. 2024లో భారత్ నుంచి 2.2 బిలియన్ డాలర్ల విడిభాగాలు అమెరికాకు ఎగుమతి అయ్యాయి. కుప్పకూలిన ఆటో షేర్లు.. ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో దేశీయ ఆటోమొబైల్ రంగ షేర్లు కుప్పకూలాయి. టాటా మోటర్స్ షేరు అత్యధికంగా 5.50 శాతం నష్టపోయింది. దీంతోపాటు అశోక్ లేలాండ్ 2.77 శాతం తగ్గగా, ఐచర్ మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, అపోలో టైర్స్ షేర్లు పతనం చెందాయి. మొత్తంగా ఆటో ఇండెక్స్ ఒక్క శాతం తగ్గి 48,220.85కి పడిపోయింది. వీటితోపాటు వాహన విడిభాగాల తయారీ సంస్థల షేర్లు కూడా ఒత్తిడికి గురయ్యాయి. సోనా బీఎల్‌డబ్ల్యూ షేరు 5.89 శాతం నష్టపోగా, సంవర్ధన్ మదర్‌సన్ ఇంటర్నేషనల్ 2.22 శాతం, భారత్ ఫోర్జ్ 2.30 శాతం, ఏఎస్‌కే ఆటోమోటివ్ లిమిటెడ్ 1.83 శాతం, రామ్‌కృష్ణ ఫార్జింగ్స్ షేర్లు పతనం చెందాయి. సుంకాలను తగ్గిస్తాం: భారత్.. కొన్ని అమెరికా ఉత్పత్తులపై సుంకాలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తంచేసింది. అయితే అగ్రరాజ్యం అమెరికా ఒత్తిడికి తలొగ్గి ఈ నిర్ణయం తీసుకోలేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టంచేశాయి. 23 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు ప్రతియేటా భారత్ దిగుమతి చేసుకుంటున్నది. ఇరు దేశాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా దిగుమతి చేసుకునే వస్తువులపై టారిఫ్‌ను 55 శాతం వరకు తగ్గించడానికి భారత్ అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి.

# భవిష్యత్తు అంతా భారతీయులదే

## ఐఐటీ మద్రాస్‌లో ఆలిండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు

అమరావతి : భవిష్యత్ అంతా భారతీయులదే అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఐఐటీ మద్రాస్‌లో ఆలిండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్‌లో సీఎం మాట్లాడుతూ.. ఐఐటీ మద్రాస్ అనేక అంశాల్లో దేశంలోనే నెంబర్‌వన్ అని అన్నారు. ఐఐటీ మద్రాస్ ఆన్‌లైన్ కోర్సులు అందిస్తోందని.. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికల్ మంచి విజయాలు అందుకుందని చెప్పారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతం అవుతున్నాయన్నారు. ఐఐటీ మద్రాస్‌లో దాదాపు 40 శాతం మంది తెలుగు విద్యార్థులే ఉన్నారని అన్నారు. ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప అడుగు అని చెప్పుకొచ్చారు. ఆర్థిక సంస్కరణలు దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేశాయన్నారు. 1991 ఆర్థిక సంస్కరణలు ఎంపిక కాదు.. తప్పనిసరి అని అన్నారు. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయిందన్నారు. అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిందని తెలిపారు. ఆర్థిక సంస్కరణల తర్వాత చైనా ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని వెల్లడించారు. భారత్ కూడా



ఆర్థిక సంస్కరణల తర్వాత అభివృద్ధి బాట పట్టిందని తెలిపారు. బ్రిటిష్ వారు దేశం నుంచి అంతా తీసుకెళ్లారని.. ఒక్క ఇంగ్లీష్ భాషను మనకు వదిలేశారన్నారు. 1990లలో కమ్యూనికేషన్ రంగం బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ గుత్తాధిపత్యంగా ఉండేదన్నారు. సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థలు వచ్చాయన్నారు. కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేట్ సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్ అని సీఎం తెలిపారు. బిల్‌గేట్స్‌ను మొదట నేను కలుస్తానని అడిగినప్పుడు రాజకీయ నేతలతో నాకు సంబంధం లేదని ఆయన అన్నారు. నేను ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నా. బిల్‌గేట్స్‌తో నేను 45 నిమిషాలు మాట్లాడా. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్‌ను నెలకొల్పాలని కోరా. ఇప్పుడు అదే మైక్రో సాఫ్ట్ సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారు' అని తెలిపారు. కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉంటోందన్నారు. 2014లో భారత్ పదో ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. ఇప్పుడు ఐదో స్థానానికి చేరిందన్నారు. మనమంతా కృషిచేస్తే త్వరలోనే ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని వెల్లడించారు. భారత్‌కు ఉన్న వరం జనాభా అని.. డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని అన్నారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్య ఎదుర్కొంటున్నాయన్నారు. భారత్‌కు మరో 40 ఏళ్ల వరకూ జనాభా సమస్యే లేదన్నారు. అమెరికాలో అత్యధిక తలసరి ఆదాయం అమెరికన్ ఇండియన్లదే అని చెప్పారు. అమెరికాలో ఖరీదైన ప్రాంతాల్లోకి వెళ్లి తెలుగు, తమిళంలో పిలిస్తే చాలా మంది పోగవుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మయన్మార్‌ను వణికించిన భూకంపాలు

50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు- యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. పలు భవనాల్లో అలారమ్ మోగడంతో ప్రజలు బయటకు పరుగులు తీశారు. ప్రకంపనల ధాటికి అనేక భవనాలు ఊగిపోయాయి. అనేక భవంతులు నేలమట్టమయ్యాయి. ఓ భారీ భవంతి పైఅంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లోని నీరు కిందకు పడిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం పేకమేడలా కూలిన దృశ్యాలు బయటికొచ్చాయి. ప్రమాదం సమయంలో ఆ భవనంలో ఎవరైనా కార్మికులు ఉన్నారా? శిథిలాల కింద చిక్కుకుపోయారా? అన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. అయితే, 43 మంది కార్మికులు చిక్కుకున్నట్లు పలు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో థాయ్‌లాండ్‌లో ప్రధాని షినవత్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మరోవైపు, మయన్మార్‌లోనూ అనేక భవనాలు ధ్వంసమైనట్లు- తెలిసింది. పలు రహదారులపై చీలికలు ఏర్పడ్డాయి. అయితే.. భూకంపం కారణంగా ఆస్తి, ప్రాణనష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ భూకంప ప్రభావం ఆగ్నేయాసియా దేశాలపైనా కన్పించింది. భారత్‌లోని కోల్‌కతా, ఇంఫాల్, మేఘాలయలో స్వల్పంగా ప్రకంపనలు సంభవించాయి. దీంతో ప్రజలు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. మేఘాలయ ఈస్ట్‌గారో హిల్స్‌లో 4 తీవ్రతతో ప్రకంపనలు చోటు- చేసుకున్నాయి. బంగ్లాదేశ్‌లోనూ 7.3 తీవ్రతతో భూమి కంపించినట్లు తెలుస్తోంది.

## మయన్మార్ రాజధాని నేపిడా అతలాకుతలం

### భూకంప తీవ్రతకు పలుభవనాలు నేలమట్టం

### శిథిలాలను పరిశీలించిన సైనిక ప్రతినిధి

న్యూఢిల్లీ : తాజా భూకంపం తీవ్రతకు మయన్మార్ రాజధాని నేపిడా అతలాకుతల మయ్యింది. అనేక భవనాలు కుప్పకూలాయి. మయన్మార్ దేశవ్యాప్తంగా చాలా చోట్ల భవనాలు, పాత వంతెనలు కుప్పకూలినట్లు వార్తలొస్తున్నాయి. ఇందులో ఓ వేయి పడకల ఆస్పత్రి కూడా ఉందన్న వార్త ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనలో ఎవరైనా మరణించిందీ, ఎంతమంది గాయపడ్డదీ తెలియాల్సి ఉంది. శిథిలాల కింద ఎందరున్నారన్న దానిపై ఆరా తీస్తున్నారు. సహాయక చర్యలు సాగుతున్నాయి. క్షతగాత్రుల సంఖ్య అధికంగానే ఇక్కడే ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఆందోళనకర పరిస్థితి నెలకొంది. ఇక్కడ అత్యధిక మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఓ ఆంగ్లవార్తా సంస్థ కూడా పేర్కొంది. చాలా మంది తమ ఆత్మీయుల కోసం శిథిలాల్లో గాలింపు కొనసాగిస్తున్నారు. నేపిడాలో క్షతగాత్రులకు చికిత్స చేస్తున్న ఆసుపత్రిని మిలటరీ చీఫ్ మిన్ ఆంగ్ లయాంగ్ సందర్శించారు. శుక్రవారం ఉదయం మయన్మార్, థాయ్‌ల్యాండ్ సహా చైనా, భారత్, వియత్నాం తూర్పు ఆసియా దేశాల్లో 7.7, 6.4 తీవ్రతతో రెండు భూకంపాలొచ్చాయి. ఫలితంగా థాయ్‌ల్యాండ్, మయన్మార్‌లో భారీగా ఆస్తినష్టం సంభవించిది. మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మాండలే అనే ప్రదేశంలో మసీదు కూలి దాదాపు 20 మంది చనిపోగా.. టవుంగూలో పునరావాస కేంద్రం ధ్వంసమై మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఆ దేశ స్టాక్ ఎక్స్ఛేంజి కార్యకలాపాలను సస్పెండ్ చేశారు. దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. ఇక తొలిసారి ప్రకంపనలు రాగానే బ్యాంకాక్‌లో మెట్రో సేవలను నిలిపివేశారు. దీంతో భారీ ప్రమాదం తప్పింది. రెండోసారి ప్రకంపనలకు ఏకాంగా మెట్రో రైళ్లు కూడా ఊగిపోయాయి. చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో కూడా తీవ్ర స్థాయిలోనే భూకంపం వచ్చింది. మేఘాలయ ఈస్ట్‌గారో హిల్స్‌లో 4 తీవ్రతతో ప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. బంగ్లాదేశ్‌లోనూ 7.3 తీవ్రతతో భూమి కంపించినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ సమాజం సాయం అందించాలని మయన్మార్‌లోని సైనిక పాలకులు కోరారు. దేశ వ్యాప్తంగా అత్యవసర పరిస్థితి ప్రకటించింది. భూకంపం కారణంగా బ్యాంకాక్‌లో ఇద్దరు చనిపోయారు. నగరంలో కుప్పకూలిన 30 అంతస్తుల భారీ భవనం కింద 43 మంది చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల కోసం దీనిని నిర్మిస్తున్నారు.

## ఇక టూవీలర్‌దారులకు రెండు హెల్మెట్లు

### బండి కొనేప్పుడే అంటగట్టే ఆలోచన

న్యూఢిల్లీ : దేశంలో నిరంతరం రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు, వాహనదారుల ప్రాణాలను కాపాడేందుకు భారత ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంది. ఈ క్రమంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కొన్ని మార్పులను కూడా తీసుకొస్తోంది. కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కర్ కొత్త ఆలోచనతో ముందుకొచ్చారు. దీని ప్రకారం ఇకపై దేశంలో టూవీలర్లను ఖచ్చితంగా ఐఎస్ఐ సర్టిఫికేషన్ కలిగిన రెండు హెల్మెంట్లతో కలిపి విక్రయించాలని పేర్కొన్నారు. ఇదే అమలులోకి వస్తే ద్విచక్రవాహం కొనే వ్యక్తులకు బండి డెలివరీతో పాటు- రెండు హెల్మెట్లు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందిజ కేంద్ర మంత్రి గడ్కరీ ఈ విషయాన్ని దిల్లీలో జరిగిన ఆటో సమ్మిట్ కార్యక్రమంలో మాట్లాడుతూ వెల్లడించారు. ఈ ప్రతిపాదనను దేశంలోని టూవీరల్స్ హెల్మెట్ తయారీదారుల అసోసియేషన్ స్వాగతించింది. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి గడ్కరీ ఆదేశం కీలకమైనదిగా తెలుస్తోంది. దేశంలో చాలా కాలంగా ఎదుర్కొంటు-న్న రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించటానికి ఇది దోహదపడే చర్యగా ఆటో రంగంలోని నిపుణులు చెబుతున్నారు. ఇదే క్రమంలో ఐఎస్ఐ నాణ్యతా ప్రమాణాలు కలిగిన హెల్మెంట్లను వాహనదారులు ఉపయోగించేలా ఇది ప్రేరేపిస్తుందని హెల్మెట్ తయారీదారుల సంఘం అభిప్రాయపడింది.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మరో మృతదేహం గుర్తింపు

నాగర్ కర్నూల్ : ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు టన్నెల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు సొరంగంలో కూలిన మట్టిలో చిక్కుకుపోయి నేటికీ ఐదు వారాలు గడిచిపోయింది. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్, క్యాడవార్ డాగ్స్ వంటి రెస్క్యూ టీంలు దాదాపు 600 మంది.. మూడు స్విఫ్ట్‌ల్లో నిరంతరాయంగా సహాయక చర్యలు చేపడుతున్నా ఫలితం లేకుండా పోతుంది. సొరంగంలో కార్మికులపై కూలిన మట్టిని తొలగించేందుకు రెస్క్యూ టీంలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఉబికి వస్తున్న ఊట నీటితో సొరంగమంతా బురదమయంగా మారడంతో పనులు ముందుకు సాగడం లేదని తెలుస్తుంది. కార్మికుల మృతదేహాలను గుర్తించేందుకు అడ్డుగా ఉన్న బోరింగ్ మిషన్‌ను కటింగ్ చేస్తూ ఎప్పటికప్పుడు లోకో ట్రైన్ ద్వారా శకలాలను బయటకు పంపిస్తున్నారు. ఇటీవల లభ్యమైన మనోజ్ కుమార్ మృతదేహానికి సమీపంలో మరో డెడ్ బాడీ ఉన్నట్లు గుర్తించిన రెస్క్యూ బృందాలు బయటకు తీసేందుకు శ్రమిస్తున్నాయి. కార్మికులకుపై పడిన బురద మట్టి, సున్నం మట్టి బిగుసుకుపోవడంతో మట్టిని తొలగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కేడవార్ డాగ్స్‌ను తెప్పించి మరోసారి సొరంగంలో పరిశీలించినా దుర్వాసన వల్ల మృతదేహాలను గుర్తించకపోయినట్టు తెలుస్తుంది. శుక్రవారం ఏడున్నర గంటల ప్రాంతంలో రెస్క్యూ బృందాలు మరోమారు టన్నెల్లోకి సహాయక చర్యలు చేపట్టేందుకు బయలుదేరాయి. రెస్క్యూ బృందాలు మధ్యాహ్నం తర్వాత బయటకు వచ్చే అవకాశం ఉండడంతో మనోజ్ కుమార్ మృతదేహానికి సమీపంలో ఉన్న మరో వ్యక్తి డెడ్ బాడీ వివరాలు తెలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సహాయక చర్యల పర్యవేక్షణ కోసం ప్రభుత్వం శివశంకర్ అనే ఓ ప్రత్యేక అధికారిని నియమించింది. గత మూడు రోజులుగా ఆయన సమక్షంలోనే రెస్క్యూ బృందాలు సొరంగంలో సహాయక చర్యలు చేపడుతున్నాయి.

## ట్రూఅప్ ఛార్జీల పేరుతో భారం మోపొద్దు

### గూడెంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన

తాడేపల్లిగూడెం : ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపొద్దని, పెంచిన విద్యుత్ భారాలను రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు టిడిపి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర సిపిఎం పార్టీ ఇచ్చిన పిలుపు లో భాగంగా తాడేపల్లిగూడెం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జయలక్ష్మి థియేటర్ దగ్గర ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం ఏఈ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు పేరుతో మరోసారి రాష్ట్ర ప్రజలమీద భారాలు మోపడాన్ని ఆయన ఖండించారు. గత ప్రభుత్వం హయాంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించి మేము అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ భారాలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని ప్రగల్భాలు పలికి తీరా అధికారంలోకి వచ్చిన కుటమి ప్రభుత్వం గత ప్రభుత్వం కంటే ఎక్కువ విద్యుత్ భారాలు మోపుతున్నారని, స్మార్ట్ మీటర్లు సరవేగంగా బిగిస్తున్నారని టిడిపి కూటమి ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో ట్రూఆఫ్ చార్జీలు, సర్దుబాటు- చార్జీలు పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు తగు బుద్ధి చెప్పారని ఆయన గుర్తు చేశారు. ట్రూఆఫ్ చార్జీలు పేరుతో ప్రజలపై 8114 కోట్ల రూపాయలు భారాలు వేయడం వల్ల గృహ వినియోగదారులపై అదనపు భారం పడుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ నాయకులు కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విద్యుత్ చట్టంలో భాగంగా స్మార్ట్ మీటర్ల ను బిగిస్తున్నారని ఆయన అన్నారు. ఎపిఇపిడిసిఎల్ పరిధి విజయనగరం జిల్లా నుండి పశ్చిమ గోదావరి జిల్లా వరకు ఐదు జిల్లాల్లో వాణిజ్య సముదాయాలకు, ప్రభుత్వ కార్యాలయాల్లో మొదట అమర్చిన తరువాత ఇళ్ళకు అమర్చాలని ప్రభుత్వ ఆలోచన అని, దీన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. ఎన్నికల ముందు టిడిపి, జనసేన, బిజెపి విద్యుత్ చార్జీల పై చేసిన విమర్శలు అధికారం చేపట్టాక మరిచి పోయిందని ఆయన అన్నారు. టిడిపి కూటమి ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని టిడిపి కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## పోలవరాన్ని 72శాతం పూర్తి చేసిన బాబు

### మిగతా 28శాతం పూర్తి చేయలేక పోయిన జగన్

### మండిపడ్డ మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు : 2014-19 నందు పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించి 72 శాతం చంద్రబాబు పూర్తి చేశారని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఐదేళ్లపాటు ఏలిన జగన్ మిగా 28శాతం పూర్తి చేయకుండా నిధులు ఖర్చు చేశారని మండిపడ్డారు. శుక్రవారం మంత్రి పాలకొల్లులోని టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నాడు మధుకాన్ కాంట్రాక్టర్ను రద్దుచేసి రాజశేఖర్ రెడ్డి మొదటి విధ్వంసం చేస్తే.. 2019 నందు రివర్స్ టెండరింగ్ పేరు చెప్పి 17 నెలలు ఏజెన్సీ లేకుండా జగన్ రెండో విధ్వంసం చేశారని మంత్రి చెప్పారు. జగన్ పోలవరం గురించి మాట్లాడుతుంటే రావణాసురుడు రాముడు గురించి, రాక్షసులు యజ్ఞాలు యాగాలు గురించి మాట్లాడుతున్నట్టు- ఉందని మంత్రి చెప్పారు. భాక్రానంగల్, నాగార్జునసాగర్, శ్రీశైలం ఇలా అన్ని ప్రాజెక్టులకు డయాఫ్రమ్ వాల్ ఉంటు-ందని అంటే ఏ ప్రాజెక్టుకు డయాఫ్రమ్ వాల్ ఉంటు-ందో తెలియని వ్యక్తి పోలవరం గురించి మాట్లాడడమా అని ఎద్దేవా చేశారు. పోలవరం నాకు అర్థం కాలేదు, అందుచేత ఎవరికీ అర్థం కాదు పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేము అన్న ఇరిగేషన్ శాఖ మాజీ మంత్రికి పోలవరం గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా ..అని ప్రశ్నించారు. 2020 ఆగస్టు వరదలకు డయాఫ్రమ్ వాల్ పోతే, 2021 జూన్, డిసెంబర్, 2022 జూన్ అంటూ అంటే డయాఫ్రం వాల్ ఉందో లేదో తెలియకుండా నాటి సిఎం జగన్ అసెంబ్లీలో మాట్లాడాడని చెప్పారు. పోలవరం చరిత్రలో ఫేజ్-1, ఫేజ్-2 అంటూ 41.15 మరియు 45.72 మీటర్లకు తీసుకువచ్చింది జగన్ అన్నారు. పోలవరం కుడి, ఎడమ కాలువల నీటి సామర్థం 17,500 క్యూసెక్కుల నుండి 9 వేలుకు, 6 అడుగుల వేలుకు తగ్గించి ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్ అన్నారు. 9 నెలలు కూటమిపాలన లో పోలవరం కు రూ. 5052 కోట్లు- అడ్వాన్స్ గా చంద్రబాబు సాధించారు అన్నారు. 829 కోట్లు- నిర్వాసితులు ఖాతాలో చంద్రబాబు జమ చేశారు అన్నారు. రూ.990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి అన్నారు. ఎగువ కాపర్ డ్యాం బలోపేతానికి బట్రస్ డ్యాం పనులు జరుగుతున్నాయి అన్నారు. జగన్ విధ్వంస ముఠా సైంధవుల్లా పోలవరం పురోగతికి అడ్డుపడుతూ అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు అని మంత్రి నిమ్మల హెచ్చరించారు. ఏ ప్రాజెక్టుకు డయాఫ్రమ్ వాల్ ఉంటుందో తెలియని వ్యక్తి కూడా పోలవరం గురించి మాట్లాడటమా? పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేమన్న మాజీ మంత్రికి ఆ ప్రాజెక్టు గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా అన్నారు. 2020 ఆగస్టు వరదలకు డయాఫ్రమ్ వాల్ పోతే.. అసలు డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో తెలియకుండా నాటి ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారు. పోలవరం కుడి, ఎడమ కాలువల నీటి సామర్థం తగ్గించి ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్. 9 నెలల కూటమి పాలనలో పోలవరానికి చంద్రబాబు రూ.5,052 కోట్లు- అడ్వాన్స్‌గా సాధించారు. రూ.829 కోట్లు నిర్వాసితుల ఖాతాల్లో జమ చేశారు. రూ.990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఎగువ కాఫర్ డ్యామ్ బలోపేతానికి బట్రస్ డ్యామ్ పనులు జరుగుతున్నాయి. జగన్ ముఠా సైంధవుల్లా పోలవరం పురోగతికి అడ్డుపడుతూ అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని నిమ్మల మండిపడ్డారు.

## ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల జాతర మొదలైంది. 47 మార్కెట్ కమిటీలకు సంబంధించి తెలుగు దేశం పార్టీ శుక్రవారం ఛైర్మన్లను ప్రకటించింది. 47 మార్కెట్ కమిటీలకు గానూ.. సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేయనుంది. ఇక, అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ సైతం చేయనుంది. ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మెన్ల పదవుల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. టీడీపీ త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మెన్లను ప్రకటించనుంది. టీడీపీ గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. మహానాడు కంతా అన్ని పదవులు భర్తీ చేయాలని తెలుగు దేశం పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఈ క్రమంలో టీడీపీ నుంచి పెద్ద సంఖ్యలో ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఏకంగా 60 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తొలి జాబితాలో 20 కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు మొత్తం 99 మందికి అవకాశం కల్పించారు. రెండో జాబితాలో మొత్తం 59 మందికి అవకాశం కల్పించారు.

## వేసవి ఎండలతో తాగునీటి సరఫరాపై దృష్టి

### అధికారులతో సమీక్షించిన మంత్రి నారాయణ

అమరావతి : ఎండలు దంచికొడుతున్నాయి.. రికార్డుస్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.. దీంతో, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై ఫోకస్ పెట్టింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. మరోవైపు.. మున్సిపాలిటీల్లో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై మంత్రి నారాయణ దృష్టిసారించారు.. తాగు నీటి ఎద్దడి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు..వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి నారాయణ సూచించారు.. తాగు నీరు సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు.. మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ మరియన్న తదితరులు పాల్గొన్నారు.. వారంలో మూడు సార్లు డ్రింకింగ్ వాటర్ సరఫరాపై సమీక్ష చేస్తానని వెల్లడించారు మంత్రి నారాయణ.. శివారు ప్రాంతాలకు కూడా అవసరమైన మేర డ్రింకింగ్ వాటర్ స్లపై చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.. పారిశుధ్యం పైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.. చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు మంత్రి నారాయణ..

## 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నామినేటెడ్ పోస్టుల భర్తీపై కూడా ఫోకస్ పెట్టింది.. ఇప్పటికే మెజార్టీ పదవుల్లో కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలను కూర్చోబెట్టిన ప్రభుత్వం.. మరో 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించింది.. 47 మార్కెట్ కమిటీలకు గాను మొత్తంగా సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేసింది. అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి.. ఆ తర్వాత వారి పేర్లను ప్రకటించింది.. తాజాగా ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మెన్ల పదవుల్లో 37 టీడీపీ నేతలకు, 8 జనసేన పార్టీ నేతలకు, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మెన్లను ప్రకటించనుంది తెలుగుదేశం పార్టీ.. ఇక, కూటమి ప్రభుత్వం ప్రకటించిన 47 మార్కెట్ కమిటీ-లకు సంబంధించిన.. కమిటీలతో పాటు-.. కమిటీ- ఛైర్మన్‌గా ఎంపికైన నేతల పేర్లు.. వారు ఏ పార్టీకి చెందినవారు అనే విషయాన్ని జాబితాగా విడుదల చేశారు.

### వల్లభనేని వంశీకి భారీషాక్

అమరావతి : వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరోసారి భారీ షాక్ తగిలింది. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీకి చుక్కెదురైంది. ఈ కేసులో వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఎస్సీ ఎస్టీ కోర్టు డిస్మిస్ చేసింది. ఈ సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ప్రాసిక్యూషన్ తరపు వాదనలను తాము పరిగణనలోకి తీసుకోలేదని తెలిపింది. అలాగే సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో ఐఓకు, ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ న్యాయస్థానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బెయిల్ పిటిషన్ వాదనల సందర్భంగా కోర్టును ధిక్కరించేలా వ్యవహరించారని ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం వెల్లడించింది.

## ఆకాశాన్ని తాకేలా ఎగిసినపడిన నీరు

### దేవాదుల పైపులైన్ లీకేజీ

హైదరాబాద్ : జిల్లా ధర్మసాగరం మండలం సాయిపేటలో దేవాదుల పైప్‌లైన్ లీకైంది. దీంతో ఆకాశాన్ని తాకేలా నీరు పైకి ఎగసిపడ్డాయి. అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో నీరు వృధాగా పోతున్నది. ధర్మసాగర్ పంపు హౌస్ నుంచి గండిరామారం రిజర్వాయర్‌లోకి గోదావరి జలాలు పైప్‌లైన్ గుండా వెళ్తున్నాయి. అయితే విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పవర్ ఫెయిల్యూర్ కారణంగా మోటార్ ట్రిప్ అయింది. దీంతో పైప్‌లైన్ పగలిపోవడంతో ఫౌంటేన్‌ను తలపించేలా భారీగా నీరు పైకి ఎగసింది. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరు వృధాగా పోతున్నదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కొత్త లుక్స్‌తో హల్‌చల్ చేస్తున్న అనన్యపాండే

బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే టాలీవుడ్ ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. ఈ ముద్దుగుమ్మ 1998 అక్టోబర్ 30న ముంబైలో జన్మించింది. ఆమె తండ్రి చంకీ పాండే కూడా బాలీవుడ్‌లో ప్రముఖ నటుడు, తల్లి భావనా పాండే ఒక కాస్ట్యూమ్ డిజైనర్. అనన్య 2019లో "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2" చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు ఫర్ బెస్ట్ ఫీమేల్ డెబ్యూ కూడా లభించింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. అనన్య తన కెరీర్‌లో పతి పత్నీ ఔర్ వో, లైగర్, డ్రీమ్ గర్ల్ 2 వంటి చిత్రాల్లో నటించింది. లైగర్ ఈ బ్యూటీ తొలి తెలుగు చిత్రం. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన ఆమె నటించింది, కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆ తర్వాత ఈ భామ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై దృష్టి సారించింది. గెహరాయియా, ఖో గయే హమ్ కహా, కంట్రోల్, కాల్ మీ బే వంటి ప్రాజెక్ట్‌లలో ఆమె నటన ప్రశంసలు అందుకుంది. ఆమె సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో అనన్య భారీ ఫాలోయింగ్ ఉంది. వ్యక్తిగత జీవితంలో ఆమె పలుమార్లు ప్రేమ వ్యవహారాల గురించి వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా నటుడు ఆదిత్య రాయ్ కపూర్‌తో ఆమె రిలేషన్‌షిప్ గురించి చర్చలు జరిగాయి, అయితే వారు విడిపోయినట్లు వార్తలు వచ్చాయి. అనన్య తన నటనతో పాటు ఫ్యాషన్ సెన్స్‌తో కూడా యువతలో పాపులర్ అయ్యింది.






## ఇప్పట్లో ప్రభాస్ పెళ్లి లేనట్టే

సోషల్ మీడియాలోనూ ప్రభాస్ పెళ్లి గురించి రకరకాల పోస్టులు దర్శనమిచ్చాయి. వీటిని చూసిన చాలామంది ప్రభాస్ పెళ్లి వార్తలు నిజమేననుకున్నారు. అయితే వాటిలో ఎలాంటి నిజం లేదని తేలిపోయింది. ప్రభాస్ పెళ్లి వార్తలపై ఆయన టీమ్ స్వయంగా స్పందించింది. ఇలాంటి అసత్య ప్రచారాన్ని నమ్మొద్దని అభిమానులకు విజ్ఞప్తి చేసింది. దీంతో ప్రభాస్ పెళ్లి వదంతులకు చెక్ పడినట్టైంది.





## రేసు నుంచి సల్మాన్‌ఖాన్ అవుట్

### అట్లీతో అల్లుఅర్జున్ సినిమా

అట్లీతో ఇప్పట్లో మూవీ చేయడం లేదని స్పష్టం చేశారు. అది భారీ బడ్జెట్ సినిమా అని అందుకే ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నామని చెప్పారు. కానీ భవిష్యత్తులో కచ్చితంగా అట్లీతో సినిమా ఉంటుందని అన్నారు. సల్మాన్ ఖాన్ ప్రకటనతో బన్నీ అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది. సల్మాన్ ఖాన్ తో ప్రస్తుతం సినిమా లేనందున అట్లీ అల్లు అర్జున్ కాంబోలో సినిమా సెట్స్ పైకి వెళ్తుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. నిజానికి బన్నీ పుష్ప తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా చేయాల్సి ఉంది. అయితే అది భారీ బడ్జెట్ మైథలాజికల్ మూవీ కావడంతో మూవీ పట్టాలెక్కేందుకు ఇంకా టైం పట్టే ఛాన్సుంది. ఈ గ్యాప్‌లో అట్లీతో మూవీ చేయాలని అల్లు అర్జున్ భావిస్తున్నట్లు సమాచారం. అట్లీ, అల్లు అర్జున్ కాంబోలో తెరకెక్కనున్న సినిమాకు ఇప్పటికే కథ ఓకే అయిందని, త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఉండే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఉగాది రోజున దీనికి సంబంధించి క్లారిటీ వచ్చే ఛాన్సుంది. ఒకవేళ వీరిద్దరి కాంబోలో సినిమా వస్తే పాన్ ఇండియా రేంజ్ లో మరో హిట్ పక్కా అని బన్నీ ఫ్యాన్స్ అంటున్నారు.

## రూ.700 కోట్ల బడ్జెట్‌తో హృతిక్‌రోషన్ సినిమా

బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ మెగాఫోన్ పడుతున్నాడు. ఈ విషయాన్ని అతడి తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ హీరో చిత్రం క్రిష్ ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటివరకు హాలీవుడ్ సూపర్ హీరోలు మాత్రమే తెలిసిన ప్రేక్షకులకు ఇండియన్ సూపర్ హీరోగా హృతిక్ రోషన్ అలరించాడు. కోయి మిల్ గయా, క్రిష్, క్రిష్ 3 సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి క్రిష్ 4 రాబోతుంది. మొదటి మూడు పార్టులకు హృతిక్ రోషన్ తండ్రి రాకేష్ రోషన్ దర్శకత్వం వహించగా.. తాజాగా వచ్చే క్రిష్ 4తో హృతిక్ మెగాఫోన్ పట్టబోతున్నాడు. ఈ విషయాన్ని తెలుపుతూ.. హృతిక్ తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దుగ్గూ (హృతిక్ రోషన్) 25 సంవత్సరాల క్రితం నిన్ను నటుడిగా పరిచయం చేశాను. ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత ఆదిత్య చోప్రా నేను కలిసి దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్నాం. దర్శకుడిగా నీ ప్రయాణంలో నువ్వు అనేక విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మా ప్రతిష్టాత్మక చిత్రం 'క్రిష్ 4'కి నీవు దర్శకత్వం వహిస్తుండటం సంతోషంగా ఉందంటూ రాకేష్ రోషన్ రాసుకొచ్చాడు. ఈ విషయం తెలిసిన బాలీవుడ్ ప్రముఖులు హృతిక్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్ రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్లు సమాచారం.





## విజయదేవరకొండతో కీర్తిసురేష్ సినిమా

'మహానటి'తో జాతీయ ఉత్తమ నటి అవార్డు అందుకున్న కీర్తి సురేష్ ఈ మధ్య తెలుగులో కనిపించడం లేదు. గతేడాది వివాహం బంధంలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ 'బేబీ జాన్'తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. గతంలో హోమ్లీగా కనిపించే ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్‌లోకి వెళ్లగానే తనలోని మరో కోణాన్ని బయటపెట్టింది. బేబీ జాన్‌తో ఆమె గ్లామర్‌కి నార్త్ జనాలు ఫిదా అయిపోయారు. దీంతో సినిమా డిజాస్టర్ అయినా కీర్తి మాత్రం మంచి మార్కులే కొట్టేసింది. పెళ్లి తర్వాత దూకుడి పెంచిన కీర్తి మళ్లీ టాలీవుడ్‌పై ఫోకస్ పెట్టింది. దీంతో ఆమెకు వరుస ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. నితిన్, వేణు యెల్దండి కాంబినేషన్లో దిల్ రాజు నిర్మిస్తోన్న 'ఎల్లమ్మ'లో కీర్తి సురేష్ నటిస్తోందంటూ వార్తలొస్తున్నాయి. ఈ క్యారెక్టర్ కోసం ముందుగా సాయిపల్లవిని అడిగితే డేట్స్ అడ్జస్ట్ లేక నో చెప్పేసిందట. దీంతో ఆమె ఆఫర్ కీర్తి వద్దకు చేరినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై యూనిట్ నుంచి ఎలాంటి సమాచారం లేదు. తాజాగా ఈ భామ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ పక్కన ఛాన్స్ కొట్టేసింది. ప్రస్తుతం విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' అనే సినిమాలో నటిస్తున్నాడు. దీని తర్వాత 'రాజావారు రాణిగారు' ఫేమ్ రవికిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్ధన్' మూవీ చేయనున్నాడు. దీనికి దిల్ రాజు నిర్మాత. ఈ ప్రాజెక్టులో కీర్తి సురేష్‌ని తీసుకుంటే కాంబినేషన్ అదిరిపోతుందని మేకర్స్ భావిస్తున్నారట. బాలీవుడ్‌కి వెళ్లిన తర్వాత తత్వం బోధపడి ఇలాంటి నిర్ణయం తీసుకుని ఉండొచ్చని ఫాన్స్ అనుకుంటున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులను లైన్లో పెడుతోన్న కీర్తికి ఒకట్రెండు హిట్లు పడ్డాయంటే ఇప్పట్లో ఆమె కెరీర్‌కు ఢోకా ఉండదు. ఇక బాలీవుడ్‌లో 'బేబీ జాన్' తర్వాత రాకింగ్ స్టార్ రణబీర్ కపూర్ పక్కన కీర్తి ఛాన్స్ కొట్టేసినట్లు ప్రచారం జరుగుతోంది. రొమాంటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కే ఈ మూవీలో కీర్తి సురేష్ గ్లామర్ షోకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందట. అయితే ప్రస్తుతం రామాయణ, లవ్ అండ్ వార్‌బీ యానిమల్ పార్క్ వంటి చిత్రాలతో రణబీర్ బిజీగా ఉండటంతో ఈ ప్రాజెక్టు ఎప్పుడు పట్టాలెక్కుతుందో క్లారిటీ లేదు.

## పూరీ జగన్నాథ్‌ను రిజెక్ట్ చేసిన హీరోయిన్

### ఆ తర్వాత సినిమాల కోసం ఎదురుచూపులు

టాలీవుడ్ ఇండస్ట్రీలో డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ అంటే ఠక్కున గుర్తొచ్చే పేరు పూరి జగన్నాథ్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన బద్రి సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టారు. 2006లో మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాతో బాక్సాఫఈస్ వద్ద సంచలనం సృష్టించారు. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను రూపొందించి.. హీరోయిజం అంటే సరికొత్త అర్థం చెప్పారు. పూరి సినిమాలకు యూత్ లో మంచి క్రేజ్ ఉంటుంది. పూరి జగన్నాథ్ సినిమాల కోసం అభిమానులు, యూత్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. అలాంటి టాప్ డైరెక్టర్ సినిమాలో అవకాశం వస్తే నటించాలని ఎంతో మంది ఆర్టిస్టుల కల. కానీ ఓ హీరోయిన్ మాత్రం పూరి జగన్నాథ్ సినిమా నుంచి ఆఫర్ రిజెక్ట్ చేసిందట. మోడలింగ్ రోజుల్లో ఇండస్ట్రీ గురించి ఏమి తెలియదని.. అప్పుడే పూరి జగన్నాథ్ సినిమాలో ఛాన్స్ వచ్చిందని కానీ ఆ ప్రాజెక్ట్ చేయడానికి ఒప్పుకోలేదని చెప్పుకొచ్చింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తనే హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగు చిత్రపరిశ్రమలో ఒకప్పుడు టాప్ హీరోయిన్ ఆమె. స్టార్ హీరోల సరసన ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. పెళ్లి తర్వాత సైతం కెరీర్ లో రాణిస్తుంది రకుల్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్.. కెరీర్ ఆరంభం, పెళ్లి గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. కాలేజీలో చదువుకుంటున్న రోజుల్లోనే మోడలింగ్ చేశానని.. ఆ సమయంలో తన ఫోటోస్ చూసి కన్నడ సినిమా నుంచి ఆఫర్ వచ్చిందని.. అప్పట్లో తనకు సౌత్ ఇండస్ట్రీ గురించి అంతగా తెలియదని చెప్పుకొచ్చింది. ఆ సినిమా వాళ్లు తన తండ్రికి ఫోన్ చేసి మాట్లాడటంతో గిల్లి సినిమాలో నటించానని.. సినిమా షూటింగ్ వల్ల చదువులో సమస్యలు వచ్చాయని.. ఫస్ట్ మూవీతోనే నటనకు మంచి గుర్తింపు వచ్చిందని చెప్పుకొచ్చింది. ఆ తర్వాత తనకు పూరి జగన్నాథ్ నుంచి కాల్ వచ్చిందని.. దాదాపు 70 రోజులు డేట్స్ అడిగారని.. అందుకు తాను అంగీకరించలేదని తెలిపింది. కాలేజీ ఉందని.. కావాలంటే నాలుగు రోజులు ఇస్తానని చెప్పిందట. సినిమాల్లో ఎన్ని రోజులు వర్క్ ఉంటుందనేది తనకు అప్పట్లో తెలియదని.. ఆయన తన ఇబ్బందిని అర్థం చేసుకున్నారని తెలిపింది. ఆ సమయంలో ఎన్నో ఆఫర్స్ వదులుకున్నట్లు చెప్పుకొచ్చింది.






Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com